అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి.
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటిన్‌క్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:05 సంచిక :251 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 12, వెల. 6రూ/ గురువారం- 19 - మార్చి - 2026

## దేశ నలుమూలలా శ్రీవారి వైభవం



ముంబయి ఆలయానికి రూ.5.12 కోట్లతో స్వర్ణ కవచాలు

దేశవ్యాప్తంగా ప్రముఖ నగరాల్లో వేంకటేశ్వరస్వామి గుడుల నిర్మాణానికి టీటీడీ ముమ్మర సన్నాహాలు

ఇప్పటికే పలు రాష్ట్రాల్లో స్థలాల కేటాయింపు- నవీ ముంబయిలో జూన్ నాటికి ఆలయం ప్రారంభం

అమరావతి : కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరస్వామి వైభవం దేశ నలుమూలలా విస్తరిస్తోంది. దేశవ్యాప్తంగా ఉన్న ప్రధాన నగరాలు, రాష్ట్రాల రాజధానుల్లో శ్రీవారి ఆలయాలు నిర్మించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. మిగతా..2లో

## మూసీ ప్రాజెక్టు రూ.1.5 లక్షల కోట్ల స్కామ్: కేటీఆర్



తెలంగాణ ప్రభుత్వం ఏకంగా రూ.1.5 లక్షల కోట్ల భారీ ఆర్థిక కుంభకోణానికి తెరలేపిందని

ప్రభుత్వ వైఖరిలో పారదర్శకత లేదని నిరసిస్తూ కేటీఆర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సభ నుంచి వాకౌట్ చేశారు.

హైదరాబాద్: మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు పేరుతో తెలంగాణ ప్రభుత్వం ఏకంగా రూ.1.5 లక్షల కోట్ల భారీ ఆర్థిక కుంభకోణానికి తెరలేపిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. ఈ అంశంపై శాసనసభలో అధికార, విపక్షాల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. మిగతా..2లో

## ఇకపై ఆ ఇంక్రిమెంట్ రద్దు.. టీజీఎస్ఆర్టీసీ కీలక నిర్ణయం




- ఆర్టీసీ ఉద్యోగులు, అధికారులకు సంబంధించి యాజమాన్యం షాకింగ్ నిర్ణయం తీసుకుంది.
- ఫ్యామిలీ ప్లానింగ్ స్కీం కింద ఇచ్చే స్పెషల్ ఇంక్రిమెంట్‌ను రద్దు చేస్తూ సర్క్యులర్ జారీ అయ్యింది.

హైదరాబాద్, మార్చి 18: ఆర్టీసీ ఉద్యోగులు, అధికారులకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బిగ్ షాక్ ఇచ్చింది. ఫ్యామిలీ ప్లానింగ్ స్కీం కింద ఇచ్చే స్పెషల్ ఇంక్రిమెంట్‌ను రద్దు చేస్తూ యాజమాన్యం నిర్ణయం తీసుకుంది.

## మొయినాబాద్ ఫామ్ హౌస్ డ్రగ్స్ కేసుపై స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి

- మొయినాబాద్ డ్రగ్స్ కేసుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు.
- ఏపీ ఎంపీ పుట్టా మహేశ్‌కు నిబంధనల మేరకు స్టేషన్ బెయిల్ వచ్చిందని తెలిపారు.
- చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లు ముందుగానే వస్తే సంతోషిస్తామని అన్నారు.



హైదరాబాద్: మొయినాబాద్ డ్రగ్స్ కేసుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన మీడియాతో పిచ్చాపాటిగా మాట్లాడారు. ఈ కేసులో అరెస్టైన వారిలో ఎనిమిది మందికి నిబంధనల మేరకే స్టేషన్ బెయిల్ వచ్చిందని తెలిపారు. ఇందులో ముఖ్యమంత్రిగా తన ప్రమేయం ఏమీ లేదని స్పష్టం చేశారు. ఈ కేసును దర్యాప్తు చేయడానికి ఇప్పటికే ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)ను ఏర్పాటు చేశామని అన్నారు. ఏపీ ఎంపీ పుట్టా మహేశ్‌కు నిబంధనల మేరకు స్టేషన్ బెయిల్ వచ్చిందని తెలిపారు. 2028లో తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు రాబోవని జోస్యం చెప్పారు. 2029లో జమిలి ఎన్నికలు జరుగుతాయని అన్నారు. చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లు ముందుగానే వస్తే సంతోషిస్తామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంతకుముందు కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను కలిశారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఇతర నాయకులతో కలిసి ఆయన అధిష్ఠానం పెద్దలతో సమావేశమయ్యారు. ఇటీవల రాజ్యసభకు ఎన్నికైన వేం నరేందర్ రెడ్డిని రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలకు పరిచయం చేశారు.

## గిరిజనుల అస్థిత్వాన్ని దెబ్బతీస్తున్నారు
### మంత్రి సీతక్క మండిపాటు

ఆదివాసీ ప్రాంతాల సహజ వనరులపై బీజేపీ కేంద్ర ప్రభుత్వం చూపుతున్న ఆసక్తి, ఆ ప్రాంతాల ప్రజల అభివృద్ధిపై మాత్రం కనిపించడం లేదని రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క పేర్కొన్నారు..



హైదరాబాద్: ఆదివాసీ ప్రాంతాల సహజ వనరులపై బీజేపీ కేంద్ర ప్రభుత్వం చూపుతున్న ఆసక్తి, ఆ ప్రాంతాల ప్రజల అభివృద్ధిపై మాత్రం కనిపించడం లేదని రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క పేర్కొన్నారు. ఖనిజ సంపద, అటవీ వనరుల పై ఉన్న శ్రద్ధ అక్కడి ఆదివాసీలపై లేదని మండిపడ్డారు. గ్రామ స్వయం పాలనకు కీలకమైన గ్రామ సభలను, పెసా చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం యథేచ్ఛగా ఉల్లంఘిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ సభల అనుమతి లేకుండా అనేక ప్రాజెక్టులను అమలు చేయడం ద్వారా మిగతా..2లో

## 40 సెకన్లలో 64 పుషప్స్- రెండు బొటనవేళ్లపై ఈ ఫీట్ సాధించిన 'విక్కీ'
### వరల్డ్ రికార్డ్ సొంతం




- పుషప్స్ తీయడంలో రికార్డు సృష్టించిన పంజాబ్ చెందిన యువకుడు
- 40 సెకన్ల వ్యవధిలో 64 పుషప్స్- వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు

ఢిల్లి : జీవితంలో ఏదైనా సాధించాలంటే కఠోరమైన శ్రమ, ఫ్యాషన్, అంకితభావం ఉండాలి. అలాంటప్పుడే అసాధ్యాన్ని కూడా సుసాధ్యం చేయొచ్చు. అచ్చం ఇదే విషయాన్ని నిజం చేసి చూపించారు పంజాబ్‌లోని సుల్తాన్‌పుర్

## ఈడీ సోదాలను సీఎం అడ్డుకోవడం సరికాదు
## సీఎం మమతపై సుప్రీంకోర్టు అసహనం

- ఈడీ సోదాలు మమత అడ్డుకోవడాన్ని తప్పుపట్టిన సుప్రీంకోర్టు
- అది హర్షించదగిన పరిణామం కాదని వ్యాఖ్య



ఢిల్లి : బంగాల్ సీఎం మమతా బెనర్జీపై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. జనవరి 8న కోల్‌కతాలోని ఐప్యాక్ కార్యాలయంలో కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) సోదాలను సీఎం మమత అడ్డుకొని, అంతరాయం కలిగించడాన్ని దేశ సర్వోన్నత న్యాయస్థానం తప్పుపట్టింది. అది హర్షించదగిన పరిణామం కాదని న్యాయమూర్తులు జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ ఎన్‌వీ అంజారియాలతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఈ అంశంపై ఈడీ దాఖలు చేసిన పిటిషన్‌పై వాదనలు వింటూ భారత సర్వోన్నత న్యాయస్థానం ఈ కామెంట్స్ చేసింది. ఈ విధమైన అసాధారణ పరిస్థితుల్లో ఈడీ సోదాలకు, విధి నిర్వహణకు ఆటంకం కలిగితే, దానికి ఒక రాజ్యాంగపరమైన పరిష్కారం అనేది లేని పరిస్థితి ఉండకూడదని బెంచ్ పేర్కొంది. ఒకవేళ భవిష్యత్తులో ఈడీ సోదాలకు వేరొక ముఖ్యమంత్రి అడ్డుతగిలితే పరిస్థితేంటి? ఈడీ ఎలాంటి రాజ్యాంగపరమైన పరిష్కారానికి నోచుకోకుండానే ఉండిపోవాలా? అని ధర్మాసనం ప్రశ్నించింది.

**సీఎం మమత, అధికారులపై కేసులు నమోదుచేయాలి: ఈడీ**

ఎన్నికల సలహాలను అందించే ఐప్యాక్ సంస్థ చీఫ్ ప్రతీక్ జైన్ కోల్‌కతా నివాసంలో మిగతా..2లో

## రాజకీయాల్లో విరమణ అంటూ ఉండదు' రాజ్యసభలో ప్రధాని మోదీ

- పదవీవిరమణ చేసిన ఎంపీలు సమాజ శ్రేయస్సు కోసం పాటుపడాలని పిలుపు
- దేవెగౌడ, పవార్ నుంచి కొత్తగా ఎన్నికైన ఎంపీలు పాఠాలు నేర్చుకోవాలని ప్రధాని మోదీ సూచన




ఢిల్లి : రాజకీయాల్లో విరమణ అంటూ ఏమి ఉండదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. రాజ్యసభలో పదవీకాలం ముగిసిన సభ్యులకు ఏర్పాటు చేసిన వీడ్కోలు కార్యక్రమంలో ప్రసంగించిన మోదీ, పదవీవిరమణ చేసిన సభ్యులు సమాజ శ్రేయస్సు కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. సభ నుంచి వెళ్లేవారు కొత్తగా వచ్చేవారికి స్ఫూర్తిగా నిలుస్తారని పేర్కొన్నారు. సభలో చర్చలు జరిగేటప్పుడు ఎన్నో రకాలు వాదనలు జరుగుతాయన్న మోదీ, ప్రజా ప్రయోజనాల పరిరక్షణే వాటి అంతిమ లక్ష్యమన్నారు. "సభలో వివిధ అంశాలపై చర్చలు జరుగుతాయి. వాటిలో ప్రతి సభ్యుడు ఒక ప్రత్యేక పాత్ర పోషిస్తారు. కొన్ని మంచితో పాటు చెడు అనుభవాలు ఎదురవుతుంటాయి. ఇలాంటి సందర్భాల్లోనే పార్టీలకతీతంగా అందరిలో పరస్పర గౌరవ భావం ఏర్పడుతుంది. తమ పదవీ కాలం ముగిసి సభను వీడుతున్న సభ్యులకు నేను ఒక్కటి చెప్పాలనుకుంటున్నా. రాజకీయాల్లో ఎప్పుడు ముగింపు ఉండదు. మీ అనుభవాలు, మీ సేవలను దేశం ఎప్పటికీ గుర్తుంచుకుంటుంది.'

## విశాఖ రైల్వేజోన్ కార్యకలాపాలు త్వరలో ప్రారంభం




- విశాఖపట్నం రైల్వేజోన్ కార్యకలాపాలు త్వరలో ప్రారంభమవుతాయని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ స్పష్టం చేశారు.
- వైజాగ్‌లోని ముడసర్లోవ వద్ద 52.2 ఎకరాల భూమిని ఆగస్టు 2024లో రాష్ట్ర ప్రభుత్వం రైల్వే శాఖకు అప్పగించిందని ప్రస్తావించారు.

## పోలవరం నిర్వాసితులతో సీఎం చంద్రబాబు సమావేశం
## రూ.226 కోట్ల చెక్కు అందజేత

- పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులతో సీఎం చంద్రబాబు సమావేశం
- రూ.226 కోట్ల చెక్కు అందజేత అందించిన సీఎం
- పునరావాస పరిహార ప్యాకేజీ మూడో విడతలో భాగంగా నిధులు



అమరావతి : వచ్చే ఉగాది తర్వాత 2 నెలల్లోనే పోలవరం ప్రాజెక్టు పూర్తై మన అందరి కల సాకారం అవుతుందని సీఎం చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టు అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో నిబద్ధతో ఈ నిర్మాణాన్ని పూర్తి చేస్తోందని వివరించారు. గత పాలనలో జరిగిన తప్పులు సరిదిద్దుతూ లబ్దిదారులకు న్యాయం చేయాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామని చెప్పిన సీఎం పునరావాస పరిహార ప్యాకేజీ మూడో విడతలో భాగంగా నిర్వాసితులకు రూ.226 కోట్ల చెక్కును అందజేశారు. ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో పోలవరం ప్రాజెక్టులోని వివిధ ముంపు గ్రామాల నిర్వాసితులతో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, సీఎస్ సాయిప్రసాద్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. మిగతా..2లో

## దివ్యాంగులతో కలిసి భోజనం చేసిన మంత్రి నారా లోకేశ్




- మంగళగిరిలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో కలిసి ఆర్టీసీ బస్సుల్లో దివ్యాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించే 'దివ్యాంగ శక్తి' పథకాన్ని ప్రారంభించారు.
- "కూటమి ప్రభుత్వంలో ఇప్పటికే డీఎస్సీ ద్వారా 16వేల ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేశాం.

మొదటి పేజి తరువాయి

## విశాఖ రైల్వేజోన్ కార్యకలాపాలు త్వరలో ప్రారంభం

ఢిల్లీ, మార్చి 18 : విశాఖపట్నం రైల్వేజోన్ కార్యకలాపాలు త్వరలో ప్రారంభమవుతాయని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ స్పష్టం చేశారు. ఈరోజు(బుధవారం) లోక్‌సభలో ఆయన మాట్లాడారు. వైజాగ్‌లోని ముడసర్లోవ వద్ద 52.2 ఎకరాల భూమిని ఆగస్టు 2024లో ఏపీ ప్రభుత్వం రైల్వేశాఖకు అప్పగించిందని ప్రస్తావించారు. సౌత్ కోస్ట్ రైల్వేజోన్ ప్రధాన కార్యాలయ భవన నిర్మాణానికి రూ.106.89 కోట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. 2025 జనవరిలో ఈ జోన్‌కు శంకుస్థాపన జరిగిందని.. ప్రస్తుతం ప్రధాన కార్యాలయ భవన పునాది పనులు పూర్తి అయ్యాయని తెలిపారు. జోన్ కార్యకలాపాలు ప్రారంభించేందుకు ఎవీ=ణూ భవనం 'ది డెక్' సిద్ధమైందని అన్నారు. త్వరలోనే అక్కడి నుంచే పాలన జరుగుతుందని చెప్పుకొచ్చారు.

### ఉన్నతాధికారుల నియామకం..

రైల్వేజోన్ కోసం జనరల్ మేనేజర్, ఇతర ఉన్నతాధికారుల నియామకం పూర్తి చేస్తామని కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు. 2009-2014 మధ్య సగటున రూ. 886 కోట్లు ఉంటే, 2025- 26లో ఆంధ్రప్రదేశ్‌కు రికార్డు స్థాయిలో రూ.9,417 కోట్ల కేటాయింపులు జరిగాయని స్పష్టం చేశారు. గతంతో పోలిస్తే రైల్వేట్రాక్ నిర్మాణ వేగం రెట్టింపు అయిందని వివరించారు. ప్రతి ఏటా సగటున 143 కిలోమీటర్ల మేర కొత్త ట్రాక్ పనులు జరుగుతున్నాయని వెల్లడించారు. ఎర్రుపాలెం - అమరావతి - నంబూరు కొత్త రైల్వేలైన్ (57 కిలోమీటర్ల) కోసం రూ. 2047 కోట్లు మంజూరు చేశామని తెలిపారు. ప్రస్తుతం భూసేకరణ ప్రక్రియ ప్రారంభమైందన్నారు. ఏపీలో ప్రస్తుతం రూ. 70,232 కోట్ల విలువైన 39 రైల్వే ప్రాజెక్టులు (కొత్త లైన్లు, డబ్లింగ్) పనులు కొనసాగుతున్నాయని చెప్పుకొచ్చారు. విజయవాడ - గూడూరు మూడవ రైల్వేలైన్, గుంతకల్ - గుంటూరు డబ్లింగ్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ వివరించారు.

## ఇకపై ఆ ఇంక్రిమెంట్ రద్దు.. టీజీఎస్‌ఆర్టీసీ కీలక నిర్ణయం

ఆర్టీసీ బోర్డు తీర్మానం ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు సంస్థ వెల్లడించింది. ఇకపై ఉద్యోగులు, వారి జీవిత భాగస్వామి.. ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్ చేయించుకున్నా ఈ ప్రత్యేక ఇంక్రిమెంట్ ఇవ్వబోమని యాజమాన్యం స్పష్టం చేసింది. ఈ మేరకు టీజీఎస్‌ఆర్టీసీ సర్క్యులర్ జారీ చేసింది. ఫ్యామిలీ ప్లానింగ్ స్కీం కింద స్పెషల్ క్యాజువల్ లీవ్ మాత్రమే కొనసాగుతుందని తెలిపింది. ఆర్టీసీ యాజమాన్యం తీసుకున్న ఈ నిర్ణయాన్ని కార్మిక సంఘాలు తీవ్రంగా ఖండించాయి.

## గిరిజనుల అస్థిత్వాన్ని దెబ్బతీస్తున్నారు

ఆదివాసీల హక్కులను హరిస్తోందని ఆమె ఆరోపించారు. ఆదివాసీల హక్కులు, అభివృద్ధి, స్వాభిమానాన్ని కాపాడటం కోసం ఆందోళనకు కాంగ్రెస్ సిద్ధమని స్పష్టం చేశారు. న్యూఢిల్లీలోని ఇందిరా భవన్‌లో లోక్ సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ, ఆదివాసి కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు విక్రాంత్ భూరియా అధ్వర్యంలో బుధవారం ఏఐసీసీ ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్ సమావేశంలో మంత్రి సీతక్క పాల్గొని ప్రసంగించారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ, ఆదివాసీలు ఈ దేశానికి మూలవాసులని, వారి జీవన విధానం, సంస్కృతి, సంప్రదాయాలు దేశ సంపదలో అంతర్భాగమని పేర్కొన్నారు. అందుకే తొలి ప్రధాని నెహ్రూ హయం నుంచి మన్మోహన్ సింగ్ వరకు ఆదివాసీ గిరిజనుల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వాలు పాటు పడ్డాయని గుర్తు చేశారు. కాని బీజేపీ పాలనలో అడవి బిడ్డల భూములు, అటవీ వనరులు, జీవనాధారాన్ని కోల్పోయే పరిస్థితులు రావడం అత్యంత ఆందోళనకరమన్నారు. ప్రస్తుతం మైనింగ్ కార్యకాలపాల కోసం అడవులను పర్యవరణాన్ని ధ్వంసం చేస్తున్నారని ఆరోపించారు. ఆదివాసీ గిరిజన ప్రాంతాలను వనరుల నిల్వలుగా మాత్రమే చూస్తూ, కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆమె ఆరోపించారు.

### అస్థిత్వాన్ని దెబ్బతీసే ప్రయత్నాలు

అదేవిధంగా, గిరిజనుల సంప్రదాయాలు, సంస్కృతి, వేష భాషలను, ప్రత్యేక గుర్తింపును దెబ్బతీసే విధంగా విధానాలు అమలు చేస్తున్నారని మంత్రి సీతక్క అన్నారు. గిరిజనులను వనవాసులుగా పేర్కొంటూ వారి అస్థిత్వాన్ని దెబ్బతీసే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆమె విమర్శించారు. గ్రామ సభల ఆమోదం లేకుండా ఎలాంటి భూసేకరణలు, ప్రాజెక్టులు చేపట్టకూడదని మంత్రి స్పష్టం చేశారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పని చేస్తూ గిరిజనుల సంక్షేమాన్ని ప్రాధాన్యతగా తీసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎంపీ బలరాం నాయక్, ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్, అన్ని రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొని ఆదివాసీ గిరిజన సమస్యలు, అభివృద్ధి అవకాశాలపై చర్చించారు. ఆయా వర్గాల హక్కుల పరిరక్షణ కోసం చేపట్టాల్సిన కార్యచరణ రూపొందించారు.

## దేశ నలుమూలలా శ్రీవారి వైభవం - ముంబయి ఆలయానికి రూ.5.12 కోట్లతో స్వర్ణ కవచాలు

ఈ మేరకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) పాలకమండలి రంగంలోకి దిగింది. ముంబయిలో ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న శ్రీవారికి రూ.5.12 కోట్లతో స్వర్ణ కవచాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఇతర రాష్ట్రాల్లో సైతం స్థలాల సేకరణ పూర్తి చేసి, ఆలయ నిర్మాణాలకు వేగంగా అడుగులు వేస్తోంది. ఈ బృహత్తర ప్రాజెక్టులకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. ముంబయి శ్రీవారికి స్వర్ణ కవచాలు : మహారాష్ట్రలోని నవీ ముంబయి (ఉల్వే ప్రాంతం)లో పది ఎకరాల్లో శ్రీవారి ఆలయాన్ని నిర్మిస్తున్నారు. రేమండ్ గ్రూప్ చైర్మన్ గౌతమ్ సింఘానియా రూ.100 కోట్ల భారీ విరాళంతో దీన్ని కట్టిస్తున్నారు. ఇప్పటికే రూ.75 కోట్లతో 80 శాతానికి పైగా పనులు పూర్తయ్యాయి. ఈ ఏడాది జూన్ నెలలో ఈ ఆలయాన్ని ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ గుడిలోని మూలవిరాట్టుతో పాటు, ఉప ఆలయాల్లోని దేవతామూర్తులకు స్వర్ణ కవచాలు వేయాలని టీటీడీ నిర్ణయించింది. దీనికోసం మొత్తం రూ.5.12 కోట్లను మంజూరు చేసింది. మెటీరియల్ కోసం రూ.4.90 కోట్లు, తయారీ కూలీ కింద రూ.22 లక్షలు ఖర్చు చేయనున్నారు. టీటీడీ ఖజానా నుంచి 3 కిలోల 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం, 125 కిలోల రాగి రేకులను ఈ కవచాల తయారీకి వినియోగించనున్నారు. దేశవ్యాప్తంగా కొత్త ఆలయాలు ఇవే : వివిధ రాష్ట్రాల్లో కొత్త ఆలయాల నిర్మాణానికి టీటీడీ ప్రతిపాదనలు ఆమోదించింది. టీటీడీ చైర్మన్ లేఖ రాయడంతో బీహార్ ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. పట్నా జిల్లా మోకమాలో 10.11 ఎకరాల భూమిని 99 ఏళ్ల పాటు, ఏడాదికి కేవలం రూపాయి నామమాత్రపు లీజుతో ఇచ్చేందుకు అంగీకరించింది. తమిళనాడు రాష్ట్రం కోయంబత్తూరులో ఓ ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ 19.62 ఎకరాల స్థలాన్ని విరాళంగా ఇచ్చింది. త్వరలో దీన్ని టీటీడీ తన పేరిట రిజిస్ట్రేషన్ చేసుకోనుంది. కర్ణాటక రాష్ట్రం బెలగావి జిల్లా కోలికొప్ప గ్రామంలో స్థానిక రెడ్డి సంఘం 7 ఎకరాల భూమిని ఇచ్చేందుకు ముందుకొచ్చింది. శ్రీవాణి ట్రస్ట్ నిధులతో ఇక్కడ టీటీడీ ఆలయం నిర్మిస్తుంది. అసోం రాష్ట్రం కామరూప్ జిల్లాలోని అమెరిగోగ్ గ్రామంలో 10.32 ఎకరాల స్థలాన్ని అక్కడి ప్రభుత్వం రూ.28 లక్షలకు టీటీడీకి విక్రయించింది. ఇక్కడ దాతల విరాళాలతో గుడి కట్టనున్నారు. తిరుమలలో పర్యావరణం కోసం : మరోవైపు తిరుమలలో పర్యావరణాన్ని కాపాడేందుకు బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. కొండపై టెట్రా ప్యాక్‌లు, మెటల్ క్యాన్ల చెత్తను అరికట్టేందుకు హైదరాబాద్‌కు చెందిన 'రీసైకిల్' అనే సంస్థతో ఒప్పందం చేసుకుంది. 'డిపాజిట్ రిఫండ్ స్కీమ్' కింద తిరుమలలోని 28 ప్రాంతాల్లో మొత్తం 50 చోట్ల 'రివర్స్ వెండింగ్ మెషీన్ల'ను ఆ సంస్థ ఉచితంగా ఏర్పాటు చేయనుంది. భక్తులు వాడిన ఖాళీ క్యాన్లు, అట్టపెట్టెలను ఈ మెషీన్లలో వేస్తే, వారికి కొంత డబ్బు (రిఫండ్) తిరిగి వస్తుంది. దీనివల్ల తిరుమల వీధుల్లో చెత్తాచెదారం వేయడం తగ్గుతుందని అధికారులు భావిస్తున్నారు. "అన్ని రాష్ట్రాల రాజధానుల్లో వెంకటేశ్వర స్వామి ఆలయాల నిర్మాణానికి ఉచితంగా స్థలం కేటాయించాలని కోరుతూ ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు లేఖలు రాశాం. మా విజ్ఞప్తికి ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులు చాలా సానుకూలంగా స్పందించి భూములు ఇచ్చేందుకు ముందుకొచ్చారు. ఈ పురోగతితో ఇటీవల జరిగిన టీటీడీ బోర్డు సమావేశంలో వాటికి సంబంధించిన ప్రతిపాదనలను అధికారికంగా ఆమోదించాం

## మూసీ ప్రాజెక్టు రూ.1.5 లక్షల కోట్ల స్కామ్: కేటీఆర్



ప్రభుత్వ వైఖరిలో పారదర్శకత లేదని నిరసిస్తూ కేటీఆర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సభ నుంచి వాకౌట్ చేశారు. ప్రశ్నోత్తరాల సమయంలో కేటీఆర్ మాట్లాడుతూ.. మూసీ నది పునరుజ్జీవనానికి తమ పార్టీ వ్యతిరేకం కాదని, కానీ ప్రాజెక్టు పేరుతో జరుగుతున్న భారీ దోపిడీని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశారు. ప్రాజెక్టుకు సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) సిద్ధమైతే, దానిని ప్రభుత్వం వెంటనే బయటపెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. డీపీఆర్ లేకుండానే వేల ఇళ్ల కూల్చివేతకు, భూసేకరణకు ఎలా సిద్ధమవుతారని ప్రభుత్వాన్ని నిలదీశారు. కేటీఆర్ ఆరోపణలను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, శాసనసభా వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు తీవ్రంగా ఖండించారు. ప్రాజెక్టుపై ఎలాంటి దాపరికం లేదని, కేటీఆర్ ఆరోపణలు నిరాధారమని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. ప్రాజెక్టు మొదటి దశకు సంబంధించిన డీపీఆర్ పూర్తయిందని, దాని అంచనా వ్యయం రూ.6,500 కోట్ల నుంచి రూ.7,000 కోట్ల వరకు ఉంటుందని వెల్లడించారు. ఈ ప్రాజెక్టు వల్ల 1,435 నిర్మాణాలు ప్రభావితం అవుతాయని, తుది గణన జరుగుతోందని తెలిపారు. బఫర్ జోన్‌లో ఉన్న వారికి బదిలీ చేయగల అభివృద్ధి హక్కులు (టీడీఆర్) ఇస్తామని, భూసేకరణ, పునరావాసం 2013 చట్టం ప్రకారమే జరుగుతుందని హామీ ఇచ్చారు. అయితే, ప్రభుత్వ వాదనను కేటీఆర్ తోసిపుచ్చారు. ముఖ్యమంత్రి బహిరంగ సభల్లో రూ.1.5 లక్షల కోట్ల ప్రాజెక్టు అంటుంటే, సభలో మంత్రులు కేవలం రూ.7,000 కోట్లు అని చెప్పడంలోనే వైరుధ్యం కనిపిస్తోందని విమర్శించారు. ప్రభుత్వ గెజిట్ ప్రకారం 10,000 ఇళ్లు కూల్చివేస్తారని, 3,260 ఎకరాల భూమిని సేకరించనున్నారని పేర్కొన్నారు. సింగపూర్, పాకిస్థాన్ వంటి దేశాల్లో నిషేధానికి గురైన 'మెయిన్ హార్ట్' అనే కంపెనీకి డీపీఆర్ బాధ్యతలు ఎలా అప్పగించారని ఆయన ప్రశ్నించారు. 18 నెలలు పట్టే డీపీఆర్‌ను రెండు నెలల్లోనే ఎలా పూర్తి చేశారని అనుమానం వ్యక్తం చేశారు. ప్రభుత్వం వద్ద నిధులు లేవని, స్పష్టమైన ప్రణాళిక కూడా లేదని, ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ నుంచి ఎలాంటి రుణం మంజూరు కాలేదని కేటీఆర్ ఆరోపించారు. ప్రభుత్వ సమాధానంతో సంతృప్తి చెందని ఆయన, పారదర్శకత పాటించడం లేదని ఆరోపిస్తూ సభ నుంచి వాకౌట్ చేశారు.

## పోలవరం నిర్వాసితులతో సీఎం చంద్రబాబు సమావేశం రూ.226 కోట్ల చెక్కు అందజేత

మొదటి పేజి తరువాయి



పోలవరం ప్రాజెక్టు రాష్ట్రానికి జీవనాడి అని నదులు అనుసంధానం జరిగితే రాష్ట్రవ్యాప్తంగా ప్రయోజనం కలుగుతుందని సీఎం చంద్రబాబు తెలిపారు. రంపచోడవరం నియోజకవర్గం కేంద్రంగా పోలవరం జిల్లా ఏర్పాటు చేశామన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా డయాఫ్రం వాల్ దెబ్బతిందని నిపుణులతో అధ్యయనం చేయించి ఇప్పుడు మళ్లీ కొత్త డయాఫ్రాం వాల్ నిర్మాణం చేపడుతున్నట్లు వెల్లడించారు. వారం రోజుల్లో డయాఫ్రం వాల్ నిర్మాణం పూర్తి అవుతుందని గత 21 నెలల్లో ప్రాజెక్టు పనులు వేగవంతం చేశామన్నారు. 2025 జనవరిలో సంక్రాంతి పండుగలో మొదటి విడతగా నిర్వాసితులకు రూ.800 కోట్లు ఇచ్చామని, దీపావళికి రెండో విడతగా రూ.916 కోట్లను నిర్వాసితుల ఖాతాల్లో జమ చేశామని గుర్తు చేశారు. పుష్కరాలకు పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం: ఈ 21 నెలల్లో 26,149 మంది నిర్వాసితులకు మొత్తం రూ.1943.53 కోట్లను చెల్లించామని తెలిపారు. ప్రాజెక్టు తొలిదశలో 38,068 మంది నిర్వాసితులు ఉన్నారని మొత్తం 75 నిర్వాసిత కాలనీల్లో ఇప్పటికే 26 పూర్తి అయ్యాయన్నారు. ఇంకా 49 కాలనీలు నిర్మాణంలో ఉన్నాయని 2026 డిసెంబరు నాటికి వీటి నిర్మాణం పూర్తి అవుతుందని చెప్పారు. ఇంకా రూ.3,500 కోట్ల మేర ఖర్చు చేయాల్సి ఉందని ప్రతీ నిర్వాసితుడికి రూ.3.5 లక్షల మేర ఇంటి నిర్మాణం కోసం ఇస్తున్నట్లు వివరించారు. పారదర్శకంగా నిర్వాసితులకు చెల్లింపులు చేస్తున్నామన్న చంద్రబాబు నిర్వాసితులు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. మూడోసారి గోదావరి పుష్కరాలు నిర్వహించే గౌరవం తనకు దక్కిందని ఈ పుష్కరాల నిర్వహణ కంటే ముందే పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని ప్రకటించారు. ప్రారంభానికంటే ముందే నిర్వాసితులందరికీ న్యాయం చేస్తామని హామీ సీఎం ఇచ్చారు. ప్రాజెక్టు పూర్తికి మరో రూ.5 వేల కోట్లు ఖర్చు చేయాల్సి ఉందన్నారు. పోలవరం ప్రాజెక్టు కోసం త్యాగం చేసిన నిర్వాసితులంతా ప్రజల హృదయాల్లో నిలిచి పోతారని స్పష్టం చేశారు. గత పాలకుల నిర్లక్ష్యంతో రూ.440 కోట్ల వ్యయం చేసి కట్టిన డయాఫ్రం వాల్ కొట్టుకుపోయిందని వివరించారు. ఇప్పుడు మళ్లీ రూ.1000 కోట్లతో నిర్మాణం చేపట్టామని కాంట్రాక్టర్లను, ఇంజనీర్లను మార్చకుండా ఉంటే ప్రాజెక్టు పూర్తి అయిపోయేదన్నారు. దాదాపు 6-7 ఏళ్ల పాటు ప్రాజెక్టు ఆలస్యం అయిపోయిందని నిర్వాసితులు కూడా పూర్తిగా సెటిల్ అయ్యేవారని తెలిపారు. పోలవరం నిర్వాసితుల పట్ల తమ ప్రభుత్వానికి కమిట్‌మెంట్ ఉందని నిర్వాసిత యువతకు స్కిల్ డెవలప్ మెంట్ కూడా చేస్తామని స్పష్టం చేశారు. 2027లో పోలవరం పూర్తి: వైఎస్సార్సీపీ హయాంలో పోలవరం నిర్వాసితులు పండగలు అనేది మర్చిపోయారని మంత్రి నిమ్మల ధ్వజమెత్తారు. జగన్ 2 ఏళ్లలో ఎందుకు ఒక రూపాయి ఇవ్వలేదనేది సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. పోలవరం గురించి నిర్వాసితుల గురించి మాట్లాడే అర్హత జగన్ కి లేదన్నారు. పోలవరం కోసం వచ్చిన నిధులను జగన్ దారి మళ్లించారని ఆరోపించారు. పోలవరం తమకు ఎంత ముఖ్యమో పోలవరం నిర్వాసితులు అంతే ముఖ్యమని స్పష్టం చేశారు. 2027లో పోలవరం పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. చంద్రబాబు పోలవరం అనుకున్న సమయానికి పూర్తి చేస్తారని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష తెలిపారు. నేరుగా నిర్వాసితులకు డబ్బులు ఇచ్చే విధంగా ఏర్పాట్లు చేస్తామన్నారు. గోదావరికి 2022లో వరదలు వస్తే తమకు జగన్ పిడికెడు బియ్యం ఇవ్వలేదని పోలవరం నిర్వాసితులు మండిపడ్డారు. నేడు చంద్రబాబు నిర్వాసితులకు కనకవర్షం కురిపిస్తున్నారని కొనియాడారు. చంద్రబాబు మమ్మల్ని ఏనాడూ నిర్వాసితులుగా చూడలేదని త్యాగమూర్తులుగానే పిలుస్తున్నారని చెప్పారు. చంద్రబాబు మా జీవితాల్లో వెలుగులు నింపారని ఆనందం వ్యక్తం చేశారు. నిర్వాసితులను గుర్తించి, గౌరవించింది కూటమి ప్రభుత్వమే అని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వంలోనే తమకు మౌళిక వసతులు కల్పించారని వెల్లడించారు. నాడు, నేడు తమకు అండగా నిలబడింది చంద్రబాబే అని చెప్పారు. ప్రతి కుటుంబానికి న్యాయం జరిగిందంటే అది చంద్రబాబు వల్లే అని తేల్చిచెప్పారు.

## రాజకీయాల్లో విరమణ అంటూ ఉండదు'- రాజ్యసభలో ప్రధానిమోదీ

మొదటి పేజి తరువాయి

నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి

కొత్తగా ఎన్నికైన ఎంపీలు పాఠాలు నేర్చుకోవాలని ప్రధాని మోదీ సూచన

హెచ్‌డీ దేవెగౌడ, మల్లిఖార్జున ఖర్గే, శరద్ పవార్ వంటి సీనియర్ నాయకుల నుంచి కొత్తగా ఎన్నికైన ఎంపీలు పాఠాలు నేర్చుకోవాలని ప్రధాని మోదీ సూచించారు. వీరంతా తమ జీవితంలో సగానికి పైగా పార్లమెంటరీ సేవలోనే గడిపారని గుర్తు చేశారు. ఈ క్రమంలోనే రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ కు వీడ్కోలు తెలిపారు. సౌమ్యుడు, మృదుభాషి అయినా కఠిన నిర్ణయాలు తీసుకునే వ్యక్తిగా ఆయనను ప్రశంసించారు. విరామ సమయాల్లో కూడా హరివంశ్ దేశవ్యాప్తంగా పర్యటిస్తూ, జాతీయ ప్రాముఖ్యం గల అంశాలపై యువతతో మమేకమయ్యారని గుర్తు చేశారు. " హెచ్‌డీ దేవెగౌడ, మల్లిఖార్జున ఖర్గే, శరద్ పవార్ తమ జీవితంలో సగానికి పైగా పార్లమెంటరీ సేవలో గడిపిన సీనియర్ నాయకులు. కొత్తగా ఎన్నికైన ఎంపీలు వారి నుంచి పాఠాలు నేర్చుకోవాలి. సభలో హాస్యం, వ్యంగ్యానికి చాలా అవకాశం ఉందని మనం అప్పుడప్పుడు వింటూనే ఉంటాం. ఈ రోజుల్లో బహుశా అది క్రమంగా తగ్గుతోంది. కానీ మన అఠవాలే మాత్రం ఆ విషయంలో ఎప్పటికీ ఎవర్ గ్రీన్ గా నిలుస్తారు. ఆయన వ్యంగ్యం, హాస్యాన్ని అందిస్తూనే ఉంటారని నాకు పూర్తి నమ్మకం ఉంది."

నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి

'పాత, కొత్త పార్లమెంట్ భవనాల్లో పనిచేసిన అరుదైన ఘనత సొంతం'

పదవీ విరమణ చేస్తున్న కొందరు సభ్యులు పాత, కొత్త పార్లమెంట్ భవనాలు రెండింటిలోనూ పనిచేసిన అరుదైన ఘనతను సాధించారని మోదీ అన్నారు. జీవితాన్ని తీర్చిదిద్దుకోవడానికి ఆరేళ్ల రాజ్యసభ పదవీకాలం అమూల్యమైన అవకాశమని చెప్పారు.

ప్రేమ మాతో పెళ్లి మోదీతో : ఖర్గే

మరోవైపు రాజ్యసభలో ఏర్పాటు చేసిన వీడ్కోలు కార్యక్రమంలో ప్రసంగించిన కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లిఖార్జున ఖర్గే ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాజకీయాలు, ప్రజా జీవితంలో ఉన్నవారు దేశానికి సేవ చేయాలనే తపనతో అలసిపోకుండా, పదవీ విరమణ చేయకుండా ఉంటారన్నారు. ఈ క్రమంలోనే మాజీ ప్రధాని హెచ్‌డీ దేవెగౌడతో తనకు 54 ఏళ్లకు పైగా ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "రాజకీయాల్లో, ప్రజా జీవితంలో ఉన్నవారు దేశానికి సేవ చేయాలనే తపనతో అలసిపోరు, విరమించుకోరు. నాకు దేవెగౌడ 54 ఏళ్ల ముందు నుంచి తెలుసు. నేను ఆయనతో చాలా కాలం పనిచేశాను. ఆ తర్వాత ఏమైందో నాకు తెలియదు. ఆయన మమ్మల్ని ప్రేమించి, మోదీని పెళ్లి చేసుకున్నారు." అంటూ చమత్కరించారు.

26 స్థానాలు ఏకగ్రీవం

కాగా, ఇటీవలె 10 రాష్ట్రాల్లోని 37 రాజ్యసభ స్థానాల భర్తీకి ఎన్నికల సంఘం నోటిఫికెషన్ ఇచ్చింది.

## దివ్యాంగులతో కలిసి భోజనం చేసిన మంత్రి నారా లోకేశ్

మొదటి పేజి తరువాయి

అమరావతి :దివ్యాంగుల గౌరవం పెంచేలా ప్రజా ప్రభుత్వం కృషిచేస్తుందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. మంగళగిరిలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో కలిసి ఆర్టీసీ బస్సుల్లో దివ్యాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించే 'దివ్యాంగ శక్తి' పథకాన్ని ప్రారంభించారు. మంగళగిరి బస్ స్టేషన్ నుంచి పెనుమాక వరకు దివ్యాంగులతో కలిసి ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, మంత్రి లోకేశ్ ప్రయాణించారు. అనంతరం ఉండవల్లి నివాసంలో 'దివ్యాంగ శక్తి పథకం' లబ్ధిదారులతో జరిగిన ఆత్మీయ విందు సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగులను ఆత్మీయంగా పలకరించిన మంత్రి లోకేశ్, తన పక్కన కూర్చొన్న శివనాగరాజు, సౌభాగ్య, ఖాశీంబి, అన్నపూర్ణమ్మలతో మమేకమై మాటామంతీ కలిపారు. వారితో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, దివ్యాంగుల గౌరవం పెంచాలని, వారిలో పట్టుదల ఎక్కువ అని అన్నారు. అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు సృష్టిస్తారని తెలిపారు. వారి నుంచి ఎంతో నేర్చుకోవచ్చని అన్నారు. వికలాంగుల ఆత్మగౌరవం ముఖ్యమని లోకేశ్ పేర్కొన్నారు. సమాజంలో కూడా మహిళలను కించపరిచే పదాలను అందరూ విడనాడాలని, ఇందుకోసం తాను పోరాడుతున్నానని అన్నారు.



### ప్రతి ఉగాదికి జాబ్ కేలండర్ విడుదల

"కూటమి ప్రభుత్వంలో ఇప్పటికే డీఎస్సీ ద్వారా 16వేల ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేశాం. ఉగాదికి జాబ్ కేలండర్ విడుదల చేస్తున్నాం. ఇకపై ప్రతి ఉగాదికి జాబ్ కేలండర్ విడుదల చేసేలా చర్యలు తీసుకుంటాం. ప్రైవేటు రంగంలో పెద్దఎత్తున పెట్టుబడులు రావడం ద్వారా ఎక్కువ సంఖ్యలో ఉద్యోగ, ఉపాధి కల్పన జరగుతుంది. అందుకే అనేక కంపెనీలను రాష్ట్రానికి తీసుకువస్తున్నాం. మంగళగిరిలో ప్రభుత్వ భూమి లభ్యత చాలా తక్కువగా ఉంది. అందుకే కాజా వద్ద 75 ఎకరాల భూమి కొనుగోలు చేస్తున్నాం. మంగళగిరికి 4,5 ఐటీ కంపెనీలను తీసుకువస్తాం. సంక్షేమం, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం సమ ప్రాధాన్యత ఇస్తుంది" అని లోకేశ్ తెలిపారు.

### అమెరికా వెళ్లడం నా జీవితంలో అత్యుత్తమ నిర్ణయం

స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలకు ఎంతో లబ్ధి చేకూరుతోందని లోకేశ్ అన్నారు. స్త్రీలు ఎవరిపై ఆధారపడకూడదని అభిప్రాయపడ్డారు. ఇంటర్ తర్వాత అమెరికా వెళ్లడం తన జీవితంలో అత్యుత్తమ నిర్ణయమని తెలిపారు. అందుకే నా సొంత కాళ్లపై నిలబడగలిగానని, దాదాపు 8 ఏళ్లు నేను అమెరికాలో ఉన్నానని వెల్లడించారు. చదువుతో పాటు ఉద్యోగం చేశానని, దీంతో తనకు ఎంతో అవగాహన వచ్చిందని అన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగుల యోగక్షేమాలను, ప్రభుత్వం నుంచి అందుతున్న లబ్ధిని ఈ సందర్భంగా మంత్రి అడిగి తెలుసుకున్నారు. పెన్షన్ అందుకున్న తర్వాత ఐవీఆర్ఎస్ కాల్స్, సీఎం సందేశం వస్తున్నాయా అని వాకబు చేశారు. తమ పిల్లలకు ఉద్యోగ అవకాశం కల్పించడంతో పాటు ఇళ్లు నిర్మించి ఇవ్వాలని ఈ సందర్భంగా మంత్రిని విజ్ఞప్తి చేశారు. ప్రజా ప్రభుత్వంలో అన్నివిధాల అండగా ఉంటామని మంత్రి లోకేశ్ వారికి హామీ ఇచ్చారు. వారితో కలిసి ఫోటోలు దిగారు.

## ఈడీ సోదాలను సీఎం అడ్డుకోవడం సరికాదు- సీఎం మమతపై సుప్రీంకోర్టు అసహనం

మొదటి పేజి తరువాయి

జనవరి 8న తాము చేసిన సోదాలను సీఎం మమతా బెనర్జీ అడ్డుకున్నారంటూ సుప్రీంకోర్టును ఈడీ ఆశ్రయించింది. తమ సోదాలు జరుగుతుండగానే ప్రతీక్ జైన్ నివాసంలోకి సీఎం ప్రవేశించి, ల్యాప్‌టాప్, ఫోన్, పలు డాక్యుమెంట్లను తీసుకెళ్లారని ఆరోపించింది. సీఎం హోదాలో ఉన్న మమతా బెనర్జీ ఇలా చేయడం తీవ్రమైన అధికార దుర్వినియోగమేనని సుప్రీంకోర్టుకు ఈడీ తెలిపింది. ఈవిధంగా వ్యవహరించినందుకు ముఖ్యమంత్రి మమతపై, ఆమెతో కలిసి ఈడీ దర్యాప్తుకు అంతరాయం కలిగించిన రాష్ట్ర అధికారులపై పోలీసు కేసులు నమోదు చేయాలని దేశ సర్వోన్నత న్యాయస్థానాన్ని కోరింది.

### ఈడీకి పిటిషన్ వేసే అవకాశమివ్వడం సమాఖ్య వ్యవస్థకు ముప్పు: బంగాల్ ప్రభుత్వం

ఈ వ్యవహారంలో బంగాల్ రాష్ట్ర ప్రభుత్వం తరఫున సీనియర్ అడ్వకేట్ శ్యామ్ దివాన్ వాదనలు వినిపించారు. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పిటిషన్‌ను దాఖలు చేసే అవకాశాన్ని ఒక కేంద్ర ప్రభుత్వ విభాగానికి కల్పించడం అనేది దేశ సమాఖ్య వ్యవస్థకు ముప్పు లాంటిదని శ్యామ్ దివాన్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలపై పిటిషన్లు వేసే హక్కు సీబీఐ, ఈడీ, నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో, డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్, సీరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ ఆఫీస్ వంటి దర్యాప్తు సంస్థలకు లేదన్నారు. రాష్ట్రస్థాయి దర్యాప్తు సంస్థలైన సీఐడీ, విజిలెన్స్ కమిషన్, యాంటీ కరప్షన్ బ్యూరోలకు కూడా ఇలాంటి హక్కు లేదని ఆయన సుప్రీంకోర్టులో వాదన వినిపించారు.

### ముఖ్యమంత్రే సోదాలను అడ్డుకుంటే ఏం చేయాలి

ఈక్రమంలో న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా జోక్యం చేసుకొని కీలక ప్రశ్నలు అడిగారు. నేరుగా రాష్ట్ర ముఖ్యమంత్రే కేంద్ర దర్యాప్తు సంస్థ సోదాలను అడ్డుకునే అసాధారణ పరిస్థితులు తలెత్తితే ఏం చేయాలని ఆయన ప్రశ్నించారు. ఈ కేసులో తమ సోదాలను స్వయంగా సీఎం మమతా బెనర్జీయే అడ్డుకున్నారని కేంద్ర దర్యాప్తు సంస్థ ఈడీ ఆరోపిస్తోందని న్యాయమూర్తి గుర్తుచేశారు. "ఒకవేళ ఆర్టికల్ 226ను అమలు చేయలేకపోతే, ఆర్టికల్ 32ను కూడా అమలు చేయలేరు. అలాంటప్పుడు ఎవరు నిర్ణయిస్తారు భవిష్యత్తులో వేరొక ముఖ్యమంత్రి, వేరొక దర్యాప్తు సంస్థ సోదాలకు అడ్డుతగలొచ్చు. ఇలాంటి పరిస్థితుల్లో రాజ్యాంగపరమైన పరిష్కారమేంటి అనే విషయంలో శూన్యత ఉండకూడదు" అని న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా తెలిపారు.

### నేరుగా కేంద్ర ప్రభుత్వమే చర్యలను చేపట్టాలి: బంగాల్ ప్రభుత్వ అడ్వకేట్

తదుపరిగా బంగాల్ ప్రభుత్వం తరఫు న్యాయవాది శ్యామ్ దివాన్ వాదనను కొనసాగిస్తూ, ఇలాంటి అంశాలకు రాజ్యాంగం ఒక పరిష్కారాన్ని అందిస్తుందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కేంద్ర దర్యాప్తు సంస్థ సొంతంగా కాకుండా, నేరుగా కేంద్ర ప్రభుత్వమే తగిన చర్యలను చేపట్టాలని ఆయన పేర్కొన్నారు. ఈ సమస్యపై నెలకొన్న శూన్యత కారణంగా, విస్తృత ధర్మాసనం ద్వారా అధికారిక నిర్ణయం అవసరమన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈవిధంగా దర్యాప్తు సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వాలపై పిటిషన్లు వేసే అవకాశాన్ని కల్పిస్తే, ఇందులో కోర్టులు జోక్యం చేసుకోవాల్సిన పరిస్థితి వస్తుందని న్యాయవాది శ్యామ్ దివాన్ చెప్పారు. దీనివల్ల దేశ సమాఖ్య వ్యవస్థ ప్రమాదంలో పడుతుందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య పరిష్కారానికి నోచుకోని న్యాయవివాదాలకు దారితీస్తుందన్నారు. ఇక ఈ కేసుపై తదుపరి వాదనలను మార్చి 24న వింటామని సుప్రీంకోర్టు బెంచ్ తెలిపింది.

## 40 సెకన్లలో 64 పుషప్స్- రెండు బొటనవేళ్లపై ఈ ఫీట్ సాధించిన 'విక్కీ'

మొదటి పేజి తరువాయి

లోధికి చెందిన హర్‌ప్రీత్ సింగ్ అలియాస్ విక్కీ డియోల్. కేవలం 40 సెకన్లలో చేతి బొటనవేళ్లపై 64 పుషప్స్ తీశారు. ఈ క్రమంలో వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకున్నారు.

తన పాత రికార్డును బద్దలు కొట్టిన విక్కీ

విక్కీ డియోల్ 2021లో 40 సెకన్లలో 40 పుషప్స్ తీశారు. తాజాగా ఇప్పుడు తన రికార్డు తానే బద్దలు కొట్టారు. 40 సెకన్లలో చేతి బొటనవేలుపై 64 పుషప్స్ తీశారు. 3 అడుగుల ఎత్తులో ఉంచిన మూడు ఇనుప కడ్డీలపై బ్యాలెన్స్ చేస్తూ ఈ ఫీట్‌ను సాధించారు. అంతేకాకుండా పుషప్స్ తీసే సమయంలో ఒక కాలిని గాలిలో ఉంచారు. చండీగఢ్‌లోని పంజాబ్ విశ్వవిద్యాలయంలో జరిగిన 'ఫిట్ ఇండియా కార్నివాల్'లో ఈ ప్రదర్శన చేసి అందరినీ ఆశ్చర్యపరిచారు. తన కుమారుడు సాధించిన విజయం పట్ల విక్కీ డియోల్ తల్లి సంతోషం వ్యక్తం చేశారు. కుటుంబంలో అందరూ ఆరోగ్యం ఉంటే, ఆ ఫ్యామిలీ చాలా హ్యాపీగా ఉంటుందన్నారు.

తల్లి ప్రోత్సాహంతో ఉన్నత శిఖరాలకు

తాను ఫిట్‌నెస్ రంగంలోకి అడుగుపెట్టడానికి స్ఫూర్తి తన తల్లేనని విక్కీ డియోల్ తెలిపారు. "నా తల్లి ఒక ప్రైమరీ స్కూల్‌లో టీచర్‌గా పనిచేసేవారు. నన్ను చిన్నప్పటి నుంచి క్రీడలు, ఫిట్‌నెస్ పట్ల ప్రోత్సహించింది. ఆ స్ఫూర్తే నన్ను నిరంతరం ముందుకు నడిపించింది. ఇప్పుడు ఒక్క రోజు కూడా విరామం లేకుండా నేను సాధనను కొనసాగిస్తున్నాను. నేను ఈ స్థాయికి అంత ఈజీగా రాలేదు. కేవలం 40 సెకన్లలో 64 పుషప్స్ చేయడం వెనుక కొన్ని సంవత్సరాల కఠోన శ్రమ దాడి ఉంది. నేను ప్రతిరోజూ 7-8 గంటలపాటు వ్యాయామం చేస్తాను." అని విక్కీ డియోల్ వెల్లడించారు.

'ఈ స్థాయికి చేరుకోవడానికి ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నాను'

రెండు బొటన వేళ్లపై పుషప్స్ చేయడం చాలా కష్టమని విక్కీ డియోల్ తెలిపారు. ఈ సాధన చేయడానికి తనకు సుమారు 10- 15 ఏళ్ల సమయం పట్టిందని గుర్తు చేశారు. మొదట్లో తాను అరచేతులపై పుషప్స్ చేసేవాడినని వెల్లడించారు. ఆ తర్వాత వేళ్లపై, ఆపై రెండు బొటన వేళ్లపై పుషప్స్ తీయడం సాధన చేసి విజయం సాధించానని చెప్పారు. ఈ గమ్యాన్ని చేరుకోవడానికి తాను ఎన్నో కష్టాలను ఎదుర్కోవాల్సి వచ్చిందని స్పష్టం చేశారు. ప్రతిరోజూ తెల్లవారుజామున 3 గంటలకు నిద్రలేచి, సుమారు ఆరు-ఏడు గంటల పాటు సాధన చేస్తానని చెప్పారు. డైట్‌లో భాగంగా ఇంట్లోని పాలు, లస్సీ, పంజాబ్ గ్రామీణ ఆహారాన్ని మాత్రమే తింటానని వివరించారు. '3 అడుగుల ఎత్తులో ఉన్న ఇనుప రాడ్లపై బ్యాలెన్స్ పాటిస్తూ ఈ ప్రదర్శన ఇవ్వడం చాలా సవాల్‌తో కూడుకున్న విషయం. ఇంట్లో సాధన చేసేటప్పుడు ఒత్తిడి తక్కువగా ఉంటుంది. కానీ వందలాది మంది ప్రేక్షకుల సమక్షంలో ప్రదర్శన ఇవ్వాల్సి వచ్చినప్పుడు కాస్త ఒత్తిడి ఉంటుంది. గందరగోళానికి గురవుతాం. ఈసారి నేను నా పాత రికార్డు అయిన 40 పుషప్స్‌ను అధిగమించి కొత్త రికార్డు సృష్టించడానికి సిద్ధమైనప్పుడు నా మనసులో అనేక ఆలోచనలు వచ్చాయి. ఎందుకంటే ఈ స్థాయికి చేరుకోవడానికి నాకు ఎన్నో ఏళ్లు పట్టింది. పైగా నా పాత రికార్డును ఇప్పటి వరకు ఎవరూ అధిగమించలేదు. నేను మూడో తరగతి నుంచే క్రీడలలో పాల్గొంటున్నాను. ఆరోగ్యంగా ఉండటం, ఇతరులను కూడా అలాగే ఉండేలా ప్రేరేపించడం నా దైనందిన ప్రయత్నం. నాలాంటి ఇతర ఫిట్‌నెస్ ప్రియులతో కలిసి పంజాబ్‌లోని పలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఫిట్‌నెస్ పట్ల అవగాహన కల్పించడానికి కృషి చేస్తున్నాను" ఈ ప్రయాణంలో తనకు కుటుంబం, స్నేహితులు అండగా నిలిచారని విక్కీ డియోల్ తెలిపారు. వారి ప్రోత్సాహం, ప్రేరణ వల్లే తాను ప్రస్తుతం ఈ స్థాయికి చేరుకోగలిగానని చెప్పారు. నేటి యువత ఫిట్‌నెస్ పట్ల తక్కువ శ్రద్ధ చూపుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. కానీ ఆరోగ్యంపై యువత దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. ఆరోగ్యకరమైన శరీరం అనేది ఆరోగ్యకరమైన జీవితానికి పునాదని

# కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలి: బిజెపి డిమాండ్

**విజేత : రఘునాథ్ పల్లి :** రఘునాథపల్లి, జనగామ జిల్లా: ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను తక్షణమే పూర్తి స్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు రఘునాథపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బిజెపి జనగామ జిల్లా అధ్యక్షులు సౌద రమేష్ మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి ప్రభుత్వం మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిందని, హామీల అమలులో పూర్తిగా వైఫల్యం చెందిందని విమర్శించారు.



**ప్రధాన డిమాండ్లు:**

నిరుద్యోగ భృతి: గత రెండున్నర ఏళ్లుగా యువతకు ఇస్తామన్న నిరుద్యోగ భృతిని వెంటనే చెల్లించాలి.

ఉద్యోగ నియామకాలు: ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తూ వెంటనే నోటిఫికేషన్లు విడుదల చేయాలి.

రైతు భరోసా: రైతులకు రావాల్సిన రైతు భరోసా నిధులను తక్షణమే విడుదల చేయాలి.

కొత్త పెన్షన్లు: వృద్ధులు, వితంతువులు మరియు వికలాంగులకు పెండింగ్‌లో ఉన్న కొత్త పెన్షన్లను మంజూరు చేయాలి.

ఇందిరమ్మ ఇళ్లు: అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని వర్తింపజేయాలి. ఈ కార్యక్రమంలో రఘునాథపల్లి మండల అధ్యక్షులు పుప్పాల వేణుకుమార్, జిల్లా ఉపాధ్యక్షులు కావటి ముత్యాలు, వెంకట్ రెడ్డి, శశిధర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఉడుత రంజిత్ యాదవ్ పాల్గొన్నారు. ఇంకా సీనియర్ నాయకులు తిరుమల్ ప్రసాద్, ఆకుల రామచందర్, దైతల రంజిత్, మేడిపల్లి వెంకటేష్, చెవ్వ రాజు, దొరగొల్ల రవి, వల్లాల శ్రీను, మంద రాములు, గుర్రం జంపి, కావటి ప్రవీణ్, విష్ణు తదితర కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి నీటి సమస్య పరిష్కరించిన ముత్యాల మహేందర్

### డయాలసిస్ రోగులకు తీరిన నీటి సమస్య.



**విజేత, ఇబ్రహీంపట్నం, మార్చి 18 :-** గత కొన్ని రోజులుగా ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే మంచినీటి పైప్ లైన్ పగిలిపోవడంతో తీవ్ర నీటి కొరత ఏర్పడిందని బిజెపి మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల మహేందర్ కు తెలపడంతో వెంటనే స్పందించిన మహేందర్ మున్సిపల్ కమిషనర్ తో మాట్లాడి సమస్యను పరిష్కరించారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం గవర్నమెంట్ హాస్పిటల్ లో డయాలసిస్ పేషెంట్స్ నీటి సమస్య ఉందని ఇబ్రహీంపట్నం మున్సిపల్ బిజెపి అధ్యక్షులు ముత్యాల మహేందర్ దృష్టికి డాక్టర్ లు తెలుపగా వెంటనే ఇబ్రహీంపట్నం మున్సిపల్ కమిషనర్ తో మాట్లాడి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లే మంచినీటి పైపులైను రోడ్డు వెడల్పు పనులలో భాగంగా పగిలిపోవడంతో గత కొన్ని రోజులుగా ఆసుపత్రికి నీరు రావడంలేదని మున్సిపల్ కమిషనర్ కు తెలపగా మున్సిపల్ సిబ్బంది బుధవారం మరమ్మత్తులు చేసి సమస్యను పరిష్కరించారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై మున్సిపల్ కమిషనర్‌కు బిజెపి వినతి

### ఇచ్చిన వాగ్దానాలన్నింటినీ నెరవేర్చాలని డిమాండ్.



**విజేత,ఇబ్రహీంపట్నం :-** కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై ఇబ్రహీంపట్నం మున్సిపల్ కమిషనర్‌కు బిజెపి వినతి పత్రం అందజేశారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు, బుధవారం ఇబ్రహీంపట్నం మున్సిపల్ శాఖ అధ్యక్షులు ముత్యాల మహేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మున్సిపల్ కమిషనర్ సుదర్శన్ కి వినతి పత్రం సమర్పించారు. ?ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ.... ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. అమలు కాని హామీలతో ప్రజలను మోసం చేస్తున్న విధానాలను ఎండగడుతూ, తక్షణమే ఇచ్చిన వాగ్దానాలన్నింటినీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ప్రజల పక్షాన బిజెపి నిరంతరం పోరాడుతుందని, హామీలు నెరవేర్చే వరకు ప్రభుత్వాన్ని నిలదీస్తామని ఈ సందర్భంగా నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయిని సత్యనారాయణ, కౌన్సిలర్ సిద్ధం భానుప్రియ శివ, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి జెనిగా శ్రీనివాస్ యాదవ్, బీజేవైఎం జిల్లా నాయకులు రూపక్ సాగర్, ?లింగం శ్రీకాంత్, కిసాన్ మోర్చా మున్సిపల్ అధ్యక్షులు బసువపురం గోవర్ధన్, బీజేవైఎం మున్సిపల్ అధ్యక్షులు శేషిధర్ రెడ్డి, మహిళా మోర్చా మున్సిపల్ అధ్యక్షురాలు రజిత, ?చెరుకు సురేష్, మైలారం శివ, ?నౌస్ దాసు, ?కొప్పు సతీష్, జోర్రిగాల అశోక్, సాయిలు, పుట్ట జగదీష్, బిజెపి కార్యకర్తలు, ఇతర అనుబంధ సంఘాల నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## నవోదయ పరీక్ష ఫలితాల్లో సత్తా చాటిన ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు





**విజేత,,పినపాక :** నవోదయ విద్యాలయాల్లో ప్రవేశం పొందడం అనేది చాలా మంది గ్రామీణ మరియు మధ్యతరగతి కుటుంబాల విద్యార్థుల కల. కానీ ఈ పరీక్షలకు సిద్ధమయ్యే సమయంలో వారు ఎదుర్కొనే కష్టాలు కూడా చాలా ఉంటాయి. కానీ ఎటువంటి ఆటంకాలు ఎదురైనా క్రమశిక్షణ, చదువుపై పట్టుదలతో ఆ ఇద్దరు విద్యార్థులు నవోదయ ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి ఆ తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా అడుగులు వేసి నవోదయ పాఠశాలలో సీటు సాధించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండల కేంద్రానికి చెందిన గనగాని ప్రవీణ్- స్రవంతి దంపతుల కుమారుడు గనగాని జస్వంత్ గౌడ్ ,ఏడూళ్ల బయ్యారం గ్రామానికి చెందిన బుయ్యవరపు భాస్కర సూరి- రమ్య దంపతుల కుమారుడు బుయ్యవరపు దేవి శ్రీ చరణ్ నవోదయ పరీక్షలో అత్యంత ప్రతిభ కనబరిచి ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన నవోదయ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో ఈ ఘనత సాధించారు. ఇదే మండలంలో రాధికా కాన్సెప్ట్ స్కూల్, సెయింట్ మేరీ పాఠశాలల్లో ఐదవ తరగతి చదువుతున్న ఈ విద్యార్థులు పట్టుదలతో చదివి వేలాదిమంది పోటీపడిన ఈ ప్రవేశ పరీక్షలో సీటు సాధించడం ఎంతో గర్వంగా ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందంలో మునిగితేలారు. నవోదయ సీటు సాధించిన ఇరువురి విద్యార్థులను గ్రామస్తులు, ప్రైవేటు పాఠశాలల అధ్యాపక సిబ్బంది, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.

## గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



**విజేత:సంగెం :** సంగెం మండలం కొత్తగూడెం గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించిన గ్రామ సర్పంచ్ గాలి చేరాలు యాదవ్. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టి సంక్షేమ పథకాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని. అన్నారు. డాక్టర్ వల్లే రాజు మాట్లాడుతూ క్రమం తప్పకుండా ప్రతి ఆరు మాసాలకు ఒకసారి గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు తమ పశువులకు వేసుకొని పశువులు వ్యాధి బారిన పడకుండా చూసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో వెటర్నరీ లైఫ్ స్టాక్ ఆఫీసర్ వేణుగోపాల్ సిబ్బంది శ్రీనివాస్ గోపాల మిత్రులు కమలాకర్ బాబు.గ్రామ ఉపసర్పంచ్ రాజు గ్రామ రైతులు ఏనబోతుల అశోక్,సత్తు అశోక్ తదితరులు పాల్గొన్నారు

## ముల్కనూర్ మోడల్ స్కూల్ లో ఉగాది వేడుకలు

### విద్యార్థులు సంస్కృతిని గౌరవిస్తూనే,ఆధునిక విద్యలో రాణించాలి






**విజేత : చిగురుమామిడి :** చిగురుమామిడి మండలంలోని ముల్కనూర్ మోడల్ స్కూల్లో ఉగాది వేడుకలు అత్యంత వైభవంగా, సంప్రదాయబద్ధంగా నిర్వహించారు . పాఠశాల ప్రిన్సిపాల్ హర్జిత్ కౌర్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉగాది పండుగ షడ్రుచుల సమ్మేళనం - జీవిత పాఠం. వేడుకల్లో భాగంగా సంప్రదాయబద్ధంగా ఉగాది పచ్చడిని తయారు చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులకు ఉగాది పచ్చడిలోని ఆరు రుచుల ప్రాముఖ్యతను వివరించారు.తీపి, పులుపు,చేదు,ఉప్పు, వగరు, కారం వంటి షడ్రుచులు జీవితంలోని సుఖదుఃఖాలను, కష్టసుఖాలను సమానంగా స్వీకరించాలనే గొప్ప సందేశాన్ని ఇస్తాయని వారు పేర్కొన్నారు.?నూతన సంవత్సర ఆకాంక్షలు, విద్యార్థుల పురోగతి, లక్ష్యాలను తెలుపుతూ పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.విద్యార్థులు పాఠశాల ప్రాంగణాన్ని మామిడి తోరణాలతో, రంగురంగుల ముగ్గులతో సుందరంగా అలంకరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ హర్జిత్ కౌర్ మాట్లాడుతూ, విద్యార్థులు మన సంస్కృతిని గౌరవిస్తూనే, ఆధునిక విద్యలో రాణించాలని,నూతన సంవత్సరం సరికొత్త ఉత్సాహాన్ని ఇవ్వాలని ఆకాంక్షించారు. విద్యార్థులందరికీ ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ ప్రభుత్వం పథకాల అమలులో విఫలం




**విజేత, గణపురం :** గణపురం మండల కేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శికండె రవి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిరుద్యోగ యువత జీవితాలు మార్చినట్టు రాజీవ్ యువశక్తి అప్లికేషన్స్ జిల్లాలో వేలకొద్దీ తీసుకున్న ఇంతవరకు అతి, గతి లేదని అధికారులు అధికార పార్టీ ఏజెంట్లుగా మారి యువకులను ,ప్రజలను అయోమయానికి గురిచేసి మోసం చేస్తున్నారని ఈ పద్ధతి మానుకొని సాధ్యమయ్యే పథకాలనే పెట్టాలనిఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్న నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు అన్ని గ్రామాల్లో అందించడం లేదని రుణమాఫీ రైతులందరికీ జరగలేదని రైతుబంధు సకాలంలో రాలేదని. వికలాంగులకు, వృద్ధులకు పింఛన్ పెంచలేదని ఒక హాస్టల్ కు ముగ్గు పోసి కట్టింది లేదని. యూరియా బస్తాలు సకాలంలో రైతుకు దొరకడం లేదని ఇది ప్రజా ప్రభుత్వం కాదు దళారి ప్రభుత్వం అని యువకులను మరోసారి మోసం చేయడానికి టైం పాస్ నోటిఫికేషన్ ఇస్తున్నారని రాజీవ్ యువశక్తి అమలు చేసిన తర్వాతే ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పొరేషన్ అప్లికేషన్స్ తీసుకోవాలి.లేని పక్షంలో వచ్చే ఎలక్షన్లలో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల చేతిలో బంగపాటు తప్పదని ధర్మ సమాజ్ పార్టీ నుండి డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

## సంసాద్ ఖేల్ మహోత్సవాన్ని విజయవంతం చేయండి

### బీజేపీ రాష్ట్ర నాయకులు బి కొండయ్య



**విజేత కృష :** గ్రామీణ స్థాయి యువకులకు మానసిక ఉల్లాసన్ని మరియు క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసే లక్షంతో దేశం మొత్తం పైన అన్ని మండల కేంద్రాల్లో క్రికెట్, వాలీబాల్, ఖోఖో మరియు ఖబడ్డీ నిర్వహించడానికి మన దేశ ప్రధాని నరేంద్రమోడీ సంసాద్ ఖేల్ ప్రోగ్రాం ను తీసుకోవడం జరిగిందని కొండయ్య తెలిపారు క్రిష్ణ మండల అధ్యక్షులు నల్లే నర్సప్ప అధ్యక్షతన పత్రికా సమావేశన్ని నిర్వహించిన వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు ఈ నెల 9 నుండి ప్రారంభం అయినా ఈ కార్యక్రమం 24 వరకు క్రీడా కారులు క్విఆర్ కోడ్ ద్వారా పేర్లు నమోదు చేసుకోవాలని ఏప్రిల్ 9 నుండి 24 వరకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతిలు ఇవ్వడం జరుగుతుంది అన్నారు. క్రీడా నైపుణ్యం ప్రదర్శించిన వారిని తాలూకా జిల్లా స్థాయికి పంపడం జరుగుతుంది తెలిపారు

## పిఎం శ్రీ పాఠశాలలో నేషనల్ గ్రీన్ కార్ప్స్ కార్యక్రమం





**విజేత, గణపురం :** గణపురం మండల కేంద్రంలోని పీఎం శ్రీ మోడల్ పాఠశాలలో నేషనల్ గ్రీన్ కార్ప్స్ లో భాగంగా సలాడ్, మిల్లెట్ల వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొని మిల్లెట్లతో తయారయ్యే ఆహార పదార్థాలు విద్యార్థుల చేత చేయించి ప్రదర్శించడం జరిగింది. ముఖ్యంగా సామలు ,కొర్రలు, సజ్జలు, రాగులు, ఆలేలు వంటి పదార్థాలతో లభించే పోషకాలు ఫైబర్, విటమిన్లు,ఖనిజాల గురించి వివరించడం జరిగిందని, అలాగే తాజా పండ్లతో ఫ్రూట్ సలాడ్ తయారీ కూడా విద్యార్థులకు వివరించి పంచి పెట్టడం జరిగిందని ఆయు రా ప్రమాణ రేటు తగ్గిపోతున్న నేటి కాలంలో విద్యార్థులకు ఆరోగ్యకరమైన ఆహార ఎంపికలపై అవగాహన పొంది మిల్లెట్ల ప్రాముఖ్యత గురించి తెలుసుకున్నారని సులభమైన పోషకాహార వంటలపై ఆసక్తి పెరిగి పర్యావరణ అనుకూల అలవాట్లు అభివృద్ధి చెందడానికి ఈ కార్యక్రమం తోడ్పడుతుందని పి ఎం శ్రీ మోడల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈ తిరుపతి తెలిపారు. అదేవిధంగా ఉగాది పండగ పర్వదినాన్ని పురస్కరించుకొని పీఎం శ్రీ మోడల్ పాఠశాలలో ఉగాది వేడుకలను విద్యార్థులతో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు జరుపుకున్నారు.

## జిల్లా కోర్టుకు బాంబు బెదిరింపు




**విజేత హన్మకొండ బ్యూరో ఛీఫ్ :** జిల్లా కోర్టుకు ఈ-మెయిల్ బాంబు బెదిరింపు.. రంగంలోకి దిగిన బాంబ్ డిస్పోజల్ టీం హనుమకొండ కోర్టులో పోలీసుల తనిఖీలు.. బాంబు బెదిరింపుతో న్యాయవాదులు, కక్షిదారుల కలకలం.బిసుబేదారి ఇన్‌స్పెక్టర్ రంజిత్ ఆధ్వర్యంలో కోర్టు ప్రాంగణం జల్లెడ.. అడుగడుగునా తనిఖీలు చేస్తున్న బాంబ్ స్క్వాడ్.భద్రత కట్టుదిట్టం చేసిన పోలీసులు.. ప్రజలు ఆందోళన చెందవద్దని ప్రకటన బాంబు బెదిరింపుతో వరంగల్ కోర్టులో హై అలర్ట్.. అనుమానాస్పద వస్తువులపై పోలీసుల నిఘా పెంచారు

## ఎన్పీడీసీఎల్-సీఎండీకి మాజీ ఎమ్మెల్యేల వినతి



**విజేత హన్మకొండ జిల్లా బ్యూరో :** స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న హన్మకొండ-హంటర్ రోడ్ లోని ది వీవర్స్ వెల్ఫేర్ ట్రస్ట్ బోర్డ్ భవనానికి విద్యుత్ శాఖ అధికారులు అకారణంగా విధించిన అపరాధ రుసుమును రద్దు చేయాలని ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (ఎన్పీడీసీఎల్) చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి, ఐఏఎస్ కు వర్ధన్నపేట మాజీ శాసన సభ్యులు, వరంగల్ మాజీ మేయర్ తక్కెళ్ల పల్లి రాజేశ్వర్ రావు, వర్ధన్నపేట మాజీ శాసన సభ్యులు,ది వీవర్స్ వెల్ఫేర్ ట్రస్టు బోర్డు చైర్మన్ వన్నాల శ్రీరాములు, మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్,ది వీవర్స్ వెల్ఫేర్ ట్రస్ట్ బోర్డ్ ముఖ్య సలహాదారులు, సీనియర్ జర్నలిస్ట్ వేముల సదానందం నేతలు అందజేసిన విజ్ఞాపన పత్రంలో కోరారు. గత పది సంవత్సరాలుగా చేనేత కార్మికుల విద్యార్థుల ఉన్నత విద్యకు పేదరికం అడ్డు కాకూడదని ది వీవర్స్ వెల్ఫేర్ ట్రస్ట్ బోర్డ్ ఆధ్వర్యంలో బీసీ నేత విద్యార్థులకు ఉచిత భోజనం, వసతి గృహం నిర్వహిస్తున్నది.అయితే ఈ భవనానికి సంబంధించిన విద్యుత్ బిల్లులు ఎప్పటికప్పుడు క్రమం తప్పకుండా చెల్లిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. పూర్తిగా దాతల ఆర్థిక సహాయంతో కొనసాగుతున్న బీసీ నేత హాస్టల్ కు చెందిన విద్యుత్ మీటర్ పై విద్యుత్ అధికారులు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా అకారణంగా రూ.73,745/- అపరాధ రుసుము విధించారు. బీసీ నేత హాస్టల్ నిర్వహణలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న మా సంస్థకు'మూలిగేనక్కపై తాటిపండు పడిన' చందంగా తయారైంది. కావున అకారణంగా విధించిన అపరాధ రుసుమును రద్దు చేయాలని ముగ్గురు మాజీ ఎమ్మెల్యేలు తక్కెళ్ళ పెల్లి రాజేశ్వర్ రావు, వన్నాల శ్రీరాములు,కొండేటి శ్రీధర్,ట్రస్ట్ బోర్డు ముఖ్య సలహాదారులు వేముల సదానందం నేతలు కోరారు. కాగా వారు చేసిన విజ్ఞాపన పట్ల ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి సానుకూలంగా స్పందించారు.

## ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ నామ



**విజేత ఖమ్మం ప్రతినిధి :-** తెలుగు ప్రజల ముఖ్యమైన పండుగ ఉగాది సందర్భంగా బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ పరాభవ నామ సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, సంతోషం కలగాలని ఆకాంక్షించారు. ఉగాది పండుగ తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. కొత్త సంవత్సరాన్ని సరికొత్త ఆశయాలు, లక్ష్యాలతో ప్రారంభించి విజయాలను సాధించాలని తెలిపారు. రాష్ట్రం మరియు దేశం అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగాలని, రైతులు, కార్మికులు, విద్యార్థులు, వ్యాపారులు అన్ని వర్గాల ప్రజలు సుఖశాంతులతో జీవించాలని కోరుకున్నారు. ఉగాది పండుగ తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్న ఆయన, ఉగాది పచ్చడిలోని షడ్రుచులు మనిషి జీవితంలోని సుఖదుఃఖలు, విజయాపజయాలను సూచిస్తాయని వివరించారు. ప్రతి పరిస్థితిని సమానంగా స్వీకరించే ధైర్యం, సహనం మనలో పెంపొందాలని తెలియజేశారు. ఈ నూతన సంవత్సరంలో ప్రతి కుటుంబంలో ఆనందం, సౌభాగ్యం నెలకొనాలని, సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వం పెంపొందాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ సానుకూల దృక్పథంతో ముందుకు సాగి, సమాజ అభివృద్ధి దిశగా కృషి చేయాలని నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు.

## పోలవరం నియోజకవర్గం మరియు రాష్ట్ర ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

### ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి




**విజేత జీలుగుమిల్లి :** పోలవరం నియోజకవర్గ ప్రజలకు ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలిపిన ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉగాది పండుగ ప్రతి ఇంట ఆనందం నింపాలని ఆకాంక్షించారు. నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో కుటుంబాలతో కలిసి పండుగను జరుపుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రజలందరికీ శాంతి, సంపదలు కలగాలని ఆకాంక్షించారు. ఉగాది కొత్త సంవత్సరానికి శుభారంభమని ఆమె పేర్కొన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త ఆశలు, విజయాలు రావాలని కోరారు. సమాజంలో ఐక్యత, సౌహార్దత పెరగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. యువత మంచి లక్ష్యాలతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అందరికీ మరోసారి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయండి

### అధికారులతో సమీక్షలో ప్రభుత్వ సలహాదారు, కలెక్టర్

**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ పథకం కింద మంజూరు చేసిన ఇళ్ళను లబ్ధిదారులు వేగవంతంగా పూర్తి చేసుకునేలా అధికారులు ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ లక్ష్య సాధనకు కృషి చేయాలని, నిర్లక్ష్యానికి తావు కల్పిస్తే ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బుధవారం ఇందిరమ్మ ఇళ్ల పురోగతి, తాగునీటి సరఫరా, గోదావరి పుష్కర ఏర్పాట్ల పనులు, యంగ్ ఇండియా మోడల్ స్కూళ్ళ నిర్మాణాలు, ఎరువుల పంపిణీ, పంటలకు సాగు నీటి లభ్యత తదితర అంశాలపై సంబంధిత అధికారులతో ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి సమీక్ష జరిపారు. ఒక్కో నియోజకవర్గం వారీగా మంజూరైన ఇందిరమ్మ ఇళ్లు ఎన్ని, వాటిలో ఎన్ని గ్రౌండింగ్ అయ్యాయి, ఎన్ని ఇండ్లు ఏ దశలో నిర్మాణంలో ఉన్నాయి, ఇప్పటివరకు గ్రౌండింగ్ జరగని ఇళ్లకు సంబంధించి లబ్ధిదారులచే పనులు ప్రారంభించేలా చేపట్టిన చర్యలు ఏమిటి తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇళ్ల నిర్మాణాలలో ఆశించిన పురోగతి కనిపించడం లేదని కలెక్టర్ ఒకింత అసహనం వ్యక్తం చేశారు. క్రమం తప్పకుండా సమీక్ష నిర్వహిస్తూ, నిర్దేశిత లక్ష్యాల సాధన కోసం స్పష్టమైన దిశానిర్దేశం చేస్తున్నప్పటికీ, ఎందుకు పురోగతి కనిపించడం లేదని ప్రశ్నించారు. క్షేత్రస్థాయిలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని, వాటిని ప్రభుత్వానికి నివేదించి పరిష్కరించేలా కృషి చేస్తామని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఇళ్ళ నిర్మాణాలలో వేగం పెరగాలని, ప్రభుత్వం మలి





విడత మంజూరీలు ఇచ్చేందుకు సన్నద్ధం అయినందున మొదటి విడత ఇళ్ళ నిర్మాణాలు త్వరగా పూర్తి చేయించాలని అన్నారు. ఎలాంటి సాంకేతిక ఇబ్బందులు ఉన్నా, వెంటనే సంబంధిత అధికారులను సంప్రదించి వాటిని పరిష్కరించుకుంటూ ముందుకు వెళ్లాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఎక్కడ కూడా తాగునీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులను ఆదేశించారు. కొత్తగా బోర్లు వేయడం కంటే, ఉన్న వాటినే ఫ్లషింగ్ చేయించడం, అవసరమైన మరమ్మతులు జరిపించాలని హితవు పలికారు. పైప్ లైన్ నిర్మాణాలను పూర్తి చేయించాలని, ప్రతి నివాస ప్రాంతానికి మిషన్ భగీరథ శుద్ధి జలాలు అందుబాటులో ఉండేలా పర్యవేక్షణ జరపాలని సూచించారు. ఇదిలా ఉండగా రైతుల అవసరాలకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నాయని, సాగు నీటి సమస్య సైతం తలెత్తకుండా చూడాలన్నారు. ఎత్తిపోతల పథకాల ద్వారా నిర్దేశిత ఆయకట్టు వరకు పంటలకు సాగు జలాలు చేరేలా అవసరమైన చోట కాల్వలకు మరమ్మతులు జరిపించాలని అన్నారు. పంటల మార్పిడి విధానం పాటించేలా రైతులలో అవగాహన పెంపొందించాలని, ఆరుతడి పంటల సాగు చేపట్టేలా ప్రోత్సహించాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. భారీ వర్షాల కారణంగా పలు ప్రాంతాలలో పంట పొలాలలో ఏర్పడిన ఇసుక మేటలను తొలగించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వచ్చే ఏడాది జరుగనున్న గోదావరి పుష్కరాల కోసం చేపట్టాల్సిన పనులను నాణ్యతతో పక్కాగా చేయించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్ళ నిర్మాణాలకు అవసరమైన స్థలాల కేటాయింపు ప్రక్రియను వెంటనే పూర్తి చేసి పనులు ప్రారంభం అయ్యేలా చూడాలన్నారు. సమీక్షా సమావేశంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, బోధన్, ఆర్మూర్ సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియ, ఇరిగేషన్ చీఫ్ ఇంజినీర్ మధుసూదన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, డీ.ఆర్.డీ.ఓ సాయగౌడ్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాలలో జరిగే సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి..

### మెట్ పల్లి గ్రామ సర్పంచ్ మంద సుధాకర్..

**విజేత:మొగుళ్ళపల్లి :** ప్రభుత్వం అంగన్వాడీల ద్వారా అందిస్తున్న సేవలతోనే ఆరోగ్యవంతమైన తెలంగాణ దిశగా రాష్ట్రం అడుగులు వేస్తోందని మెట్టుపల్లి గ్రామ సర్పంచ్ మంద సుధాకర్ అన్నారు. బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలంలోని మెట్టుపల్లి గ్రామంలో గల 1, 2, 3 అంగన్వాడీ సెంటర్లలో, అలాగే ఇస్సిపేట గ్రామంలోని 1 మరియు 3 అంగన్వాడీ కేంద్రాలలో అంగన్వాడీ సూపర్వైజర్స్ మాధవి, రజితల ఆధ్వర్యంలో ఆరోగ్యలక్ష్మి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలోని అంగన్వాడీ సెంటర్లలో జరిగిన సమావేశంలో సర్పంచ్ లు మంద సుధాకర్, యాళ్ళ ముకుందా రెడ్డిలు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడారు. అంగన్వాడీ కేంద్రాలలో జరిగే సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆహార



పదార్థాల పంపిణీ, అనుబంధ పోషకాహారం, పిల్లల పెరుగుదల, పర్యవేక్షణ, ఆరోగ్య సేవలు, గర్భిణీ స్త్రీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఇమ్యూనైజేషన్, పూర్వ విద్యార్థుల ప్రాథమిక విద్య విషయాల గురించి అంగన్వాడీ టీచర్లను వారు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మెట్టుపల్లి గ్రామంలో సర్పంచ్ మంద సుధాకర్, ఉపసర్పంచ్ తుమ్మలక్ష్మీ, వివో సభ్యులు అంగన్వాడీ కేంద్రంలో పిల్లలతో కలిసి భోజనం చేశారు. ఇస్సిపేట అంగన్వాడీ కేంద్రాలలో ముగ్గురు పిల్లలకి అన్నప్రాసన, ఒక పాపకి అక్షరాభ్యాసం సర్పంచ్ యాళ్ళ ముకుందా రెడ్డి చేతుల చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కేంద్రాల టీచర్లు, ఆయాలు, వివో సభ్యులు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, ఏడు నెలల నుండి మూడు సంవత్సరాల పిల్లల తల్లులు, కిశోర బాలికలు, తదితరులు పాల్గొన్నారు.

## జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేసిన ఎస్ ఐ ముప్పు సురేష్..



**విజేత:మొగుళ్ళపల్లి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం మొట్లపల్లి జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో పదోవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేసిన మొగుళ్ళపల్లి నూతన ఎస్ ఐ ముప్పు సురేష్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఎలాంటి ఒత్తిళ్లకు గురికాకుండా మంచి ఉత్తీర్ణత సాధించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మొట్లపల్లి గ్రామ సర్పంచ్ నరహరి వెంకట్ రెడ్డి, ఉప సర్పంచ్ ఆళ్ల ముత్యం రెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శి సుజాత, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## నవోదయ ప్రవేశ పరీక్షల్లో మెరిసిన శిశుమందిర్ విద్యార్థులు



**విజేత, పెద్ద శంకరంపేట్:** మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట్ లోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలకు చెందిన విద్యార్థులు నవోదయ ఎంట్రెన్స్ పోటీ పరీక్షల్లో ప్రతిభ చాటారు. ఐదో తరగతి చదువుతున్న గుజ్జరి నిక్షిత్ 11వ ర్యాంక్ సాధించగా, ఎర్ర శ్రద్ధ 43వ ర్యాంక్ సాధించి పాఠశాలకు గౌరవం తీసుకొచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఆచార్యులు వల్లకాటి లక్ష్మీనారాయణ, ఆచార్యులు జైహింద్ రెడ్డి, శ్రీనివాస్ మరియు ప్రబంధకారిణి సభ్యులు విద్యార్థులను అభినందించి, వారి భవిష్యత్తు మరింత ఉన్నతంగా ఉండాలని ఆకాంక్షించారు. పాఠశాల విద్యార్థులు సాధించిన ఈ విజయంపై తల్లిదండ్రులు, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## మొగుళ్ళపల్లి నూతన ఎస్ ఐ గా బాధ్యతలు స్వీకరించిన ఎస్ ఐ ముప్పు సురేష్..

### ఎస్ ఐ నీ మర్యాదపూర్వకంగా కలిసిన మొగుళ్ళ పల్లి మండల సర్పంచులు..




**విజేత:మొగుళ్ళపల్లి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలోగత రెండు సంవత్సరాల క్రితం బాధ్యతలు స్వీకరించిన ఎస్సై బోరగల అశోక్ బదిలీపై భూపాలపల్లి నియోజకవర్గంలోని గణపురం మండలం ఎస్సైగా బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో నూతన ఎస్ ఐ గా బాధ్యతలు స్వీకరించిన ముప్పు సురేష్. ఈ సందర్భంగా, మొగుళ్ళపల్లి మండల సర్పంచులు మర్యాద పూర్వకంగా కలిసి ఎస్సై కి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా శాలువాతో సన్మానించారు ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలంలోని శాంతిభద్రతలను కాపాడేందుకు సర్పంచుల సహకారాలు అందించాలని నేరాలను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుంటానని ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వారు అన్నారు. సర్పంచులు మాట్లాడుతూ శాంతి భద్రత విషయంలో నేరాలను అరికట్టేందుకు మా సహకారాలు మీకు అందిస్తామని సర్పంచులు అన్నట్లు వారు తెలిపారు.

## మాస్ కాపింగ్ కు పాల్పడకుండా చర్యలు తీసుకోవాలి

### ఎస్.ఎస్.సి పరీక్ష కేంద్రాలలో తనిఖీలు నిర్వహించిన సీపీ






**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** పరీక్ష కేంద్రాల్లో ఎలాంటి మాస్ కాపింగ్ కు అవకాశం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని నగర పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య అన్నారు. బుధవారం ఎస్.ఎస్.సి పబ్లిక్ ఎగ్జామ్ లో భాగంగా రెండవ పేపర్ అయినా హిందీ,తెలుగు నిర్వహించారు. నగరంలో గల ఎస్ ఎఫ్ ఎస్ హైస్కూల్, రవి స్కూల్ పరీక్ష కేంద్రాలలో సీపీ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల చుట్టూ ముట్టు ఎలాంటి జిరాక్స్ సెంటర్లను తెరిచి ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సీపీ వెంట ఎస్.ఐ జి.నారాయణ, హెడ్ మాస్టర్ ఆనంద్, సిట్టింగ్ స్క్వాడ్ ఇన్ చార్జ్ మహమ్మద్ అలీ, మల్లికార్జున్ సిఎస్, నవీన్ డిపార్ట్ మెంటల్ అధికారి తదితరులు పాల్గొన్నారు.

## “చంపినోడే సంతాప సభలు పెట్టినట్లు “ఉంది

### వెలుగుమట్ల ఘటనపై ఖమ్మం ఎమ్మెల్సీ తాత మధు ఫైర్



**విజేత ఖమ్మం ప్రతినిధి :** వెలుగుమట్ల భూదాన భూముల వ్యవహారంలో ప్రభుత్వం వ్యవహరించిన తీరు బాగాలేదని శాసనమండలంలో ఖమ్మం ఎమ్మెల్సీ దాదా మధుసూదన్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో గాజాను తలపించే అంత విధ్వంసం జరిగింది పేదలకు ఇళ్లను కట్టిస్తానన్న ప్రభుత్వమే.పేదల ఇళ్లను నిర్దాక్షణంగా కూల్చింది ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ చేసిన ఆందోళనతో ప్రభుత్వం దిగివచ్చి కూల్చిన చోటే పట్టాలు ఇస్తానని చెప్పారు ఇది ఎలా ఉంది అంటే చంపినవాడే సంతాప సభ పెట్టినట్లు ఉంది 1895 మంది బాధితులు ఉంటే 311 మందికి మాత్రమే ప్రభుత్వం పట్టాలు ఇచ్చింది బాధితులు అందరికీ పక్కా ఇళ్లు ఇవ్వాలని నేను డిమాండ్ చేస్తున్నాను - బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్.

## మొగుళ్ళపల్లి నూతన ఎస్ఐ గా బాధ్యతలు స్వీకరించిన ముప్పు సురేష్..

### శాలువాతో ఘనంగా సత్కరించిన మొగుళ్ళపల్లి సర్పంచ్ చాట్ల విజయ-రవీందర్ దంపతులు, పాలకవర్గం



**విజేత:మొగుళ్ళపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా ఇటీవల బాధ్యతలను స్వీకరించిన ముప్పు సురేష్ కు ఘన సన్మానం జరిగింది. బుధవారం మొగుళ్లపల్లి గ్రామ సర్పంచ్ చాట్ల విజయ-రవీందర్ దంపతులు మరియు గ్రామ పంచాయతీ పాలకవర్గం స్థానిక పోలీస్ స్టేషన్ లోని ఎస్ఐ చాంబర్ లో తనను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చాట్ల విజయ-రవీందర్ దంపతులు మాట్లాడారు. గ్రామాలలో ఎలాంటి గొడవలు, అల్లర్లు, జరగకుండా..మండలంలో క్రైమ్ రేట్ పెరగకుండా పోలీస్ శాఖ కఠినంగా వ్యవహరించినప్పటికీ, గ్రామాలు అభివృద్ధి చెందేందుకు వారు 24 గంటల పాటు కష్టపడి ప్రజల కోసం పనిచేస్తారని కొనియాడారు. పోలీసులు చేసే సేవలతోనే గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రజలు ప్రశాంతమైన జీవితాన్ని గడుపుతారన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడారు. మండలంలోని సర్పంచ్ లు, ప్రజా ప్రతినిధులు, మండల అధికారులు, యువకులు, విద్యార్థుల అండదండలతో నిషేధిత డ్రగ్స్, మత్తు పదార్థాలు, గుడుంబాపై ఉక్కుపాదం మోపుతానన్నారు.

## ఉజ్వల భవిష్యత్తుకు ఈ “పరాభవ నామ” సంవత్సర ఉగాది పండుగా తోడ్పడాలని ఆకాంక్షించిన- విశ్వ కర్మ సంఘం ఇస్సిపేట గ్రామ కార్యదర్శి తంగళ్ళపల్లి హరీష్ చారి



**విజేత:మొగుళ్లపల్లి :** తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ మరియు మొగుళ్ళపల్లి మండల ప్రజలకు విశ్వ కర్మ సంఘం కార్యదర్శి తంగళ్ళపల్లి హరీష్ చారి “శ్రీ పరాభవ నామ సంవత్సర” ఉగాది పర్వదిన శుభాకాంక్షలు ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా హరీష్ చారి మాట్లాడుతూ పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖశాంతులు నింపాలని, కష్టాలు తొలగి ఆనందమయ జీవితానికి నాంది కావాలని ఆకాంక్షించారు. షడ్రుచుల సమ్మేళనంతో ప్రారంభమయ్యే ఉగాది తెలుగు సంప్రదాయానికి ప్రతీకగా నిలుస్తుందని, కొత్త ఆశలు, లక్ష్యాలు, ఆలోచనలకు ఇది నాంది పలుకుతుందన్నారు. ఈ నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరి జీవితంలో ఉజ్వల భవిష్యత్తు నెలకొని, రాష్ట్ర సమగ్రాభివృద్ధికి దోహదపడాలని కోరుకున్నారు. పాడి పంటలతో రైతులు, ప్రజల జీవితాల్లో సంతోషం పెరగాలని అభిలషించారు. ఇక ఈ సంవత్సరంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, రైతులు అభివృద్ధి చెందాలని కోరుకున్నారు. అలాగే ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం చర్యలు చేపట్టి, ఈ సంవత్సరం నిరుద్యోగులకు ఉద్యోగాల సంవత్సరం కావాలని ఆకాంక్షించారు. ఈ “శ్రీ పరాభవ నామ సంవత్సరం”లో ఇంటింటా ఆయురారోగ్యాలు, సిరిసంపదలు, ఆనందాలు నిండాలని హరీష్ చారి ఆకాంక్షించారు.

## పాఠశాలల్లో ఉగాది సంబరాలు



**విజేత,,పినపాక :** ఉగాది పండుగ సందర్భంగా పినపాక మండల వ్యాప్తంగా పలు పాఠశాలల్లో సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో హాజరై ఉగాది పచ్చడి ప్రాముఖ్యతను తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు ఉగాది విశిష్టత, కొత్త సంవత్సర ఆరంభం గురించి వివరించారు. పాఠశాల ప్రాంగణంలో రంగవల్లులు వేయడంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు పాటలు, నృత్యాలతో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసి మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.

## జిల్లా ప్రజలందరికీ ఉగాది పండుగ శుభాకాంక్షలు

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** జిల్లా ప్రజలందరికీ ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ బుధవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఒక ప్రకటన విడుదల చేశారు. తెలుగు సంవత్సరాది అయిన ఉగాది పండుగ ప్రతి కుటుంబానికి ఆనందం, ఆరోగ్యం, ఐశ్వర్యం తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఉగాది పండుగ కొత్త ఆశలు, కొత్త లక్ష్యాలకు శ్రీకారం చుట్టే శుభదినమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ సంతోషంగా, సురక్షితంగా పండుగను జరుపుకోవాలని సూచించారు. సమాజంలో సౌభ్రాతృత్వం, ఐక్యత మరింత బలపడాలని, జిల్లా అభివృద్ధికి ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకొని పండుగ వేడుకలను నిర్వహించాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని ప్రజలకు సూచించారు. శుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ, పరిశుభ్రమైన వాతావరణంలో ఉగాది వేడుకలు జరుపుకోవాలని తెలిపారు. ఈ ఉగాది ప్రతి ఒక్కరికి శాంతి, సమృద్ధి, సుఖసంతోషాలను తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు.

## క్రికెట్ క్రీడాకారులకు జెర్సీ లు అందజేత




**విజేత, గణపురం :** గణపురం మండల కేంద్రంలో మైనార్టీ మండల నాయకులు ఎస్కే జానీ ఆధ్వర్యంలో క్రికెట్ ఆటగాళ్లకు టీషర్ట బహుకరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఓరుగంటికృష్ణ,బహదూర్.దేవేందర్.సమీర్. ఎండి పాషా. అనీల్ . ఆదిల్. శక్లిన్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ బస్ లు నేరుగా ఆర్టీసీ లకేఇచ్చేలావిధానంమార్చాలంటూ సంతకాల సేకరణ







ఆర్టీసీలో యూనియన్ లపై ఆంక్షలు ఎత్తివేయాలి.

2021,2025 వేతన సవరణలను వెంటనే చేయాలి.

2017 వేతన అలవెన్స్ లను వెంటనే చెల్లించాలి.

ఎస్ డబ్ల్యు ఎఫ్ నేతలు అల్లంశెట్టి,తోకల డిమాండ్.

**విజేత ఖమ్మం ప్రతినిధి :-** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఖమ్మం ఆర్టీసీ డిపో వద్ద స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్-ఎస్ డబ్ల్యు ఎఫ్ (సిఐటియు అనుబంధం) ఆధ్వర్యంలో భారీ సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది. బుధవారం ఉదయం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఖమ్మం డిపో కార్యదర్శి గుగ్గిళ్ల రోశయ్య ఆధ్వర్యంలో జరిగిన సంతకాల సేకరణ కార్యక్రమంలో ఎస్ డబ్ల్యు ఎఫ్ రాష్ట్ర నాయకులు అల్లంశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడి ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తోందని మండిపడ్డారు. దశాబ్దాల పోరాట ఫలితంగా సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి,వాటిని కేవలం 4 లేబర్ కోడ్‌లుగా మార్చడం వల్ల కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వాలు కేవలం కార్పోరేట్ శక్తులకు, యాజమాన్యాలకు మేలు చేస్తూ కష్టించి పనిచేసే సామాన్య కార్మికుల పొట్టలు కొడుతున్నాయన్నారు.తెలంగాణ ఆర్టీసీలో యూనియన్ల పై ఉన్న ఆంక్షలు ఎత్తివేయాలని,2021 మరియు 2025 వేతన సవరణలు వెంటనే అమలు చేయాలని,2017 వేతన సవరణ అలవెన్సు లను వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రభుత్వ విధానాల వల్ల ఆర్టీసీ వంటి ప్రభుత్వ రంగ సంస్థల మనుగడే ప్రశ్నార్థకంగా మారుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఖమ్మం రీజియన్ ప్రచార కార్యదర్శి తోకల బాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విద్యుత్ బస్సుల విధానం వల్ల ఆర్టీసీ కార్మికులు ఉనికినే కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు.విద్యుత్ బస్సులన్నీ నేరుగా ఆర్టీసీ యాజమాన్యానికే ఇవ్వాలని అందుకోసం ప్రభుత్వాలు ఆర్టీసీలకు డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ నిలదొక్కుకుంటుంది అనుకుంటే,కొత్త గా వచ్చిన విద్యుత్ బస్సుల విధానం వల్ల సంస్థ నిర్వీర్యం అయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.గత ప్రభుత్వం హయాంలో ఇబ్బందులు పడ్డామని, ప్రస్తుత ప్రభుత్వంలోనూ రిటైర్మెంట్ బెనిఫిట్స్ కూడా సకాలంలో అందకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. అలాగే,కుటుంబ నియంత్రణ ఇంక్రిమెంట్లను రద్దు చేస్తూ సర్క్యులర్ విడుదల చేయడం పట్ల ఆయన తీవ్రంగా నిరసించారు. వెంటనే ఆర్టీసీ ఉద్యోగులందరికీ కుటుంబం నియంత్రణ ప్రోత్సాహక ఇంక్రిమెంట్ ను పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్త పిలుపు మేరకు జరిగిన సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ ఖమ్మం డిపో వద్ద ఆర్టీసీ ఉద్యోగులు,కార్మికులు సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బుగ్గవీటి లింగమూర్తి, బొక్క నాగిరెడ్డి,రాజనాల నాగ మల్లేశ్వరరావు,మల్లెబోయిన పెద్ది శ్రీను,సిహెచ్ వీరయ్య, జె.మన్మథరావు,ఆర్.వీ బాబు,బి.భాస్కర్,విశ్రాంత ఉద్యోగులు ఏ.ఎస్.రావు,జేవీలు, కే.ఎన్.చారి మరియు అవుట్ సోర్సింగ్ డ్రైవర్లు,కార్మిక ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ పరిశ్రమ సాధనే లక్ష్యంగా... పట్టుదలతో ప్రభుత్వ సలహాదారు కృషి





అనువైన స్థలం కోసం కలెక్టర్ తో కలిసి క్షేత్రస్థాయి పరిశీలన

ఫ్యాక్టరీ ఏర్పాటైతే పారిశ్రామికంగా మరింత పురోగతి

**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** వ్యవసాయమే ప్రధాన ఆధారంగా ఉన్న నిజామాబాద్ జిల్లాను సాగు రంగంలో మరింతగా అభివృద్ధి చేసి ఈ ప్రాంత రైతాంగానికి లాభాల సిరి అందించాలనే తాపత్రయంతో ప్రభుత్వ సలహాదారు , మాజీ మంత్రి, బోధన్ శాసన సభ్యులు పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి తనదైన శైలిలో కృషి సాగిస్తున్నారు. ఇందులో భాగంగా అధిక లాభాలను అందిస్తూ??అనేక ప్రయోజనాలు సమకూర్చే ఆయిల్ పామ్ పంట సాగు దిశగా రైతులను ప్రోత్సహించేలా జిల్లా యంత్రాంగం తోడ్పాటుతో ప్రత్యేక చొరవ చూపుతున్నారు. ఫలితంగా జిల్లాలో సుమారు 7 వేల ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్ పామ్ పంట సాగు జరుగుతోంది. ఈ నేపథ్యంలోనే నిజామాబాద్ జిల్లాలో ఆయిల్ పామ్ పరిశ్రమను ఏర్పాటు చేయించాలని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి పట్టుదలతో ఉన్నారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి??ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియా ఇతర ఉన్నతాధికారులతో కలిసి బుధవారం ఆయిల్ పామ్ ఇండస్ట్రీ నెలకొల్పేందుకు అనువైన స్థలాలను క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. సమగ్ర వివరాలతో నివేదిక సమర్పించాలని అధికారులకు సూచించారు. స్థల నిర్ధారణ జరిగిన వెంటనే ఆయిల్ పామ్ ఫాక్టరీ కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతామని అన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ??జిల్లాలో ఆయిల్ పామ్ పరిశ్రమ కోసం ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడడం జరిగిందని??దానిని జిల్లాకు మంజూరు చేసేందుకు సంసిద్ధత తెలిపారని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని సాధ్యమైనంత త్వరగా అనువైన స్థలాన్ని ఖరారు చేయాల్సి ఉందన్నారు. జిల్లాలో ఆయిల్ పామ్ పరిశ్రమ ఏర్పాటైతే పెద్ద సంఖ్యలో ఆదర్శ రైతులు ఈ పంట సాగును చేపట్టేందుకు ఆస్కారం ఉంటుందని అన్నారు. దీనివల్ల రైతులకు గణనీయమైన లాభాలు సమకూరడమే కాకుండా ఆయిల్ పామ్ ఇండస్ట్రీ ఏర్పాటుతో ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. వంట నూనె తయారీతో పాటు ఇతర అనేక ఉత్పత్తుల్లో వినియోగించే ఆయిల్ పామ్ పంటకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉందని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి గుర్తు చేశారు. దేశ వ్యాప్తంగా స్థానిక ప్రజల అవసరాలకు అనుగుణంగా 75?లక్షల ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్ పామ్ సాగు జరగాల్సి ఉండగా, ప్రస్తుతం కేవలం పది శాతం విస్తీర్ణంలోపే ఈ పంట సాగు చేస్తున్నారని అన్నారు. ఎకరం విస్తీర్ణంలో సుమారు పది టన్నుల వరకు దిగుబడి వస్తుందని, అంతర పంట వేసుకొని అదనపు లాభాలను సైతం పొందవచ్చని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి సూచించారు. ప్రస్తుతం మార్కెట్లో ఈ పంటకు ఉన్న డిమాండ్ ను బట్టి చూస్తే ఎకరానికి కనీసం రెండు లక్షల రూపాయలకు పైగా ఆదాయం ఆర్జించే అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఆయిల్ పామ్ సాగుకు ముందుకు వచ్చే రైతులకు ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా తోడ్పాటును అందిస్తామని అన్నారు. స్థల పరిశీలన జరిపిన వారిలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాస్, రమణ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి ములకలపల్లి ఎంపీడీఓ



**విజేత, ములకలపల్లి :** ములకలపల్లిమండల పరిధిలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంపీడీఓ ఆదేశించారు. బుధవారం మండల కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ. మండలంలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని హౌసింగ్ అధికారులకు, పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో మంచినీటి ఎద్దడి కలగకుండా చూడాలని, ప్రజలకు సక్రమంగా నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. ఉపాధి హామీ పథకం పనులను వేగవంతం చేయాలని, కూలీలకు నిరంతరం ఉపాధి కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. రాబోయే శ్రీరామ నవమి పండుగను పురస్కరించుకుని, గ్రామాల్లో ప్రధాన రహదారులకు ఇరువైపులా ఉన్న చెత్తను తొలగించి, పూర్తిస్థాయిలో శానిటేషన్ కార్యక్రమాలు నిర్వహించాలని స్ప ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారులు ఎంపీవో ఏపీఓ హౌసింగ్ ఏఈ పంచాయతీ కార్యదర్శులు మరియు ఉపాధి హామీ పథక సిబ్బంది పాల్గొన్నారు

# ఎమ్మార్పీఎస్ టీఎస్ ఖమ్మం జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం

ఎల్ వి ఆర్ "దళిత రత్న" అవార్డు గ్రహీత ఖమ్మం జిల్లా ఇన్చార్జి.



**విజేత ఖమ్మం ప్రతినిధి :-** ఎమ్మెల్యే మందుల సామిల్ ఇంటి మీద దౌర్జన్యం చేసి రాళ్లు, టమోటాలు విసిరిన వారిపై కఠిన చర్య తీసుకోవాలని ఖమ్మం లోని అంబేద్కర్ భవనంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మార్పీఎస్ టీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు లంక వెంకటేశ్వర్లు ఎల్ వి ఆర్ దళిత రత్న అవార్డు గ్రహీత ఖమ్మం జిల్లా ఇన్చార్జి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎల్ వి ఆర్ మాట్లాడుతూ దళిత ఎమ్మెల్యే పై అతి ఘోరంగా ఇంటిపై దౌర్జన్యం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి. ఏ దళిత ఎమ్మెల్యే పైన దౌర్జన్యం చేసిన వారిని ఎమ్మార్పీఎస్ టీఎస్ తరపున వదిలి పెట్టేది లేదు కొంతమంది వ్యక్తులు ఎమ్మెల్యే ఇంటిపై కోడిగుడ్లు రాళ్లతో దాడి చేసి ఉన్న ఆడవాళ్లను భయభ్రాంతులకు గురిచేసిన ఏ ఉన్నతస్థాయి నాయకులైన వదిలి పెట్టేది లేదు ఇంటి పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని మాట్లాడటం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ టీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు లంక వెంకటేశ్వర్లు ఎల్.వి.ఆర్ దళిత రత్న అవార్డు గ్రహీత ఖమ్మం జిల్లా ఇన్చార్జి.జిల్లా అధ్యక్షుడు హెచ్ వెంకటేశ్వర్లు మాదిగ,జిల్లా నాయకులు కొత్తపల్లి నరసింహ మాదిగ సీనియర్ నాయకులు భద్రయ్య మాదిగ మహిళా మండలి జిల్లా అధ్యక్షురాలు మేళ్లచెరువు నాగమణి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# గృహకల్ప లో దారుణ హత్య..

భార్య, మామను సుత్తితో కొట్టి చంపిన ప్రవీణ్ పరారీ..

**విజేత హన్మకొండ బ్యూరో ఛీఫ్ :** కాజీపేట కడిపికొండలో రాజీవ్ గృహకల్పాలో దారుణ హత్య సంఘటన చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, బుధవారం తెల్లవారు జామున నిందితుడు ప్రవీణ్ తన భార్యను, మామను మొదట సుత్తితో తలపై కొట్టి హత్య చేశాడు.ఆ తర్వాత మృతులపై డీజిల్ పోసి అంటించి, బయటికి ఏమీ జరగలేదన్నట్లు వ్యవహరించాడు. స్థానికులు గట్టిగా నిలదీయడంతో తానే వారిని చంపానని ఒప్పుకొని అక్కడి నుంచి పరారైనట్లు తెలిసింది.సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ప్రాంగణాన్ని పరిశీలించి, మృతులను ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. పోలీసులు పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తున్నారు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# అగ్నిమాపక అవగాహన సదస్సు

రవీందర్ రెడ్డి స్టేషన్ ఫైర్ ఆఫీసర్



**విజేత, చేవెళ్ల :** చేవెళ్ల పట్టణ కేంద్రంలోని ప్రముఖ సిల్వర్ డేల్ ఇంటర్నేషనల్ పాఠశాలలో స్థానిక ఫైర్ స్టేషన్ బృందం , అగ్నిమాపక అవగాహన సదస్సు నిర్వహించారు. స్టేషన్ ఫైర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఫైర్ ఫైట్స్ గోపాల్ మరియు ప్రశాంత్, హెడ్ కానిస్టేబుల్ దస్తగిరి విద్యార్థులకు అగ్ని ప్రమాదాల కారణాలు మరియు వాటిని నివారించే పద్ధతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ప్రాక్టికల్ గా చూయించారు. విద్యార్థుల సమక్షంలో మన చుట్టూ ఉన్న పరిసరాలలో గల భవనాలు, పాఠశాల ప్రాంగణాలు, ఆసుపత్రులు, రద్దీ ప్రదేశాలలో అగ్ని ప్రమాదాలు జరగకుండా పాటించవలసిన మెలకువలను వివరించారు. పాఠ్యపుస్తకాలలోని విజ్ఞాన శాస్త్రంను అనుసంధానం చేస్తూ అగ్ని ప్రమాదాలను సులువైన పద్ధతిలో ఎలా నివారించాలి మరియు చికిత్స పద్ధతులు,మొదలైన వాటిని చక్కటి పద్ధతిలో విశ్లేషించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యొక్క రెస్పాండెంట్ మోహన్ చారి, ప్రిన్సిపల్స్ సునీత రెడ్డి, చేవెళ్ల అగ్నిమాపక బృందం పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# వాణినికేతన్ లో ముందస్తు ఉగాది వేడుకలు



**విజేత ఇల్లంతకుంట :** మండల కేంద్రంలోని వాణినికేతన్ హై స్కూల్ లో ముందస్తు ఉగాది వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల ఆవరణలో బుధవారం ఉగాది పచ్చడిని తయారుచేసి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఉగ అంటే నక్షత్ర గమనం, ఆది అంటే మొదలు అన్నారు. వసంత రుతువు ఆరంభం అవుతుండడంతో చెట్లు చిగురిస్తాయని పేర్కొన్నారు. షడ్రుచుల సమ్మిళితమైన ఉగాది పచ్చడి లాగా ప్రతి ఒక్కరి జీవితాలలో కష్టసుఖాలు ఉంటాయని వాటిని సమానంగా స్వీకరించాలన్నారు. గత సంవత్సరపు చేదు జ్ఞాపకాలను మర్చిపోయి కొత్త సంవత్సరంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు శ్రీ పరాభవనామ సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ తూముకుంట శ్రీనిధి, ఉపాధ్యాయులు సుమంగళి, శోభ, రేఖ, మహాలక్ష్మి, లావణ్య, సునంద, మౌనిక, కళ్యాణి, రేణుక, జలజ, శాంత, పద్మ, రేణుక, సునీత, స్వాతి, శ్రీనివాస్, రాజు, సంతోష్, తిరుపతి, రాజు, రమేష్ లతోపాటు విద్యార్థులు పాల్గొన్నారు

# సమస్యలను విడతలవారీగా పరిష్కరిస్తాం

గ్రామ సర్పంచ్ అచ్చన మమత శ్రీశైలం.

గ్రామ పంచాయతీ సిబ్బందికి పారిశుధ్య కిట్ల పంపిణీ.

దిశ, ఇబ్రహీంపట్నం



గ్రామ సమస్యలను విడతలవారీగా పరిష్కరిస్తామని రాయపోల్ సర్పంచ్ అచ్చన మమత శ్రీశైలం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా బుధవారం రాయపోల్ గ్రామ సర్పంచ్ అచ్చన పంచాయతీ సిబ్బందికి పారిశుద్ధ కిట్లు, శానిటైజర్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... గ్రామ సమస్యలను విడతలవారీగా పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోదాల శేఖర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి అలివేలు, వార్డు సభ్యులు రావుల ప్రవీణ్ కుమార్, కంటే హారిక లింగం, దొంకని మహెందర్ గౌడ్, అర్చన మణమ్మ బీరప్ప, పాశం నరసింహ గౌడ్, మొలుగు అనిత సంజీవ, గ్రామపంచాయతీ సిబంది తదితరులు పాల్గొన్నారు.

# పట్టాభి రామస్వామి దేవాలయంలో పంచాంగ శ్రవణం



**విజేత ,గణపురం :** గణపురం మండల కేంద్రంలో ని ప్రసిద్ధిగాంచిన కాకతీయుల కాలం నాటి శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి రామాలయంలోఉగాది శ్రీ పరాభవ నామ సంవత్సర పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం సాయంత్రం మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయంలో పంచాంగ శ్రవణ కార్యక్రమం వేద పండితుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ లు తెలిపారు. వేద పండితులు శ్రీమాన్ గోవర్ధన శ్రీనివాసచార్యులు ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం ఉంటుందని ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని గణపురం గ్రామ ప్రజలకు సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ లు విజ్ఞప్తి చేశారు.

# కల్లూరిగూడెం పామాయిల్ ఫ్యాక్టరీ పనులను పరిశీలించిన మట్టా దయానంద్.





**విజేత, సత్తుపల్లి :** వేంసూరు మండలం కల్లూరుగూడెంలో నిర్మాణంలో ఉన్న పామాయిల్ ఫ్యాక్టరీ పనులను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ రైతులతో కలిసి పరిశీలించారు. సుమారు రూ.100 కోట్ల వ్యయంతో నిర్మితమవుతున్న ఈ ఫ్యాక్టరీ పనులు ఇప్పటికే 60 శాతం పూర్తయ్యాయని ఆయన తెలిపారు. ఆధునిక మలేషియా సాంకేతికతతో ఫ్యాక్టరీ నిర్మాణం జరుగుతోందని వివరించారు. ఈ ఫ్యాక్టరీ స్థాపనతో వేంసూరు మండల రైతులకు పంటల ద్వారా మంచి ఆదాయం లభిస్తుందని, పరిసర ప్రాంతాల్లో భూముల విలువలు గణనీయంగా పెరిగాయని పేర్కొన్నారు. పర్యావరణానికి హాని కలగకుండా అధునాతన సాంకేతికతను వినియోగించాలని కాంట్రాక్టర్లకు సూచించారు. పామాయిల్ ఫ్యాక్టరీ ద్వారా స్థానికులకు ఉద్యోగ అవకాశాలు, రోజువారీ ఉపాధి లభిస్తాయని ఆయన చెప్పారు. అలాగే సీతారామ ప్రాజెక్టు ద్వారా త్వరలో వేంసూరు మండలానికి నీరు అంది, పంట పొలాలు సస్యశ్యామలం అవుతాయని తెలిపారు. ఈ సందర్భంగా రైతుల తరపున తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేంసూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, ఖమ్మం జిల్లా సీనియర్ నాయకులు సోమిరెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ గొర్ల సంజీవరెడ్డి, సీనియర్ నాయకులు వెల్ది జగన్ మోహన్ రావు, గంగాధర్ రావు, కుక్కపల్లి శ్రీను, ఫ్యాక్టరీ అధికారులు, గ్రామ సర్పంచులు, రైతులు, కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సత్తుపల్లి వైకుంఠధామంలో పనుల పరిశీలన -- నాణ్యతపై సూచనలు ఇచ్చిన డాక్టర్ మట్టా దయానంద్.





**విజేత, సత్తుపల్లి :** సత్తుపల్లి పట్టణం: సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని వైకుంఠధామంలో కొనసాగుతున్న మట్టి పనులు, మరమ్మత్తు పనులను రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్ పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల నాణ్యతపై పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ రిహానా బేగం కమల్ పాషా, మున్సిపల్ కమిషనర్ నరసింహ, మున్సిపల్ కౌన్సిలర్లు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెన్నారావు మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు నాగేష్ కు ఆర్థిక సహాయం.

గాయపడ్డ జర్నలిస్ట్ నాగేష్ త్వరగా కోలుకోవాలి.

టీయూడబ్ల్యూజే (హెచ్ 143) జిల్లా కార్యదర్శి చెరుకూరి మహేందర్.





**విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం బిగ్ టివి జర్నలిస్ట్ ముచర్ల నగేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. ఇబ్రహీంపట్నం లిమ్స్ ఆసుపత్రిలో గాయపడ్డ కాలికి సర్జరీ చేశారు. ఇబ్రహీంపట్నం టీయూడబ్ల్యూజే (హెచ్ 143) యూనియన్ నాయకులు బుధవారం ఆసుపత్రిలో నియోజకవర్గ అధ్యక్షులు సురుమోని సత్యనారాయణ ఆధ్వర్యంలో నగేష్ ను పరామర్శించి 65 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. జర్నలిస్ట్ సంఘం విజ్ఞప్తి మేరకు ఇబ్రహీంపట్నం సిఐ మహేందర్ రెడ్డి 25,000/- రూపాయలు, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ 5వ వార్డు కౌన్సిలర్ జెర్కోని మమత రాజు ఆదేశాల మేరకు అతని సన్నిహితులు గాయపడ్డ నగేష్ ను పరామర్శించి 10,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గ జర్నలిస్టులు 30,000/- రూపాయలు, మొత్తం 65.000/- రూపాయలు అందించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి చెరుకూరి మహేందర్ మాట్లాడుతూ... ప్రమాదానికి గురైన తోటి జర్నలిస్టు నాగేష్ కు యూనియన్ తరపున ఆర్థిక సహాయం అందించడం చాలా సంతోషించదగ్గ విషయమని, ఆపదలో ఉన్నవారికి చేయదగిన సహాయం చేసి భరోసా ఇవ్వడం ముఖ్యమని, ఆపద సమయంలో ఒకరికి ఒకరు సహాయ సహకారాలు అందించుకోవాలని గాయపడ్డ నాగేష్ త్వరగా కోలుకోవాలని, నాగేష్ కు సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు సాక్షి చండీశ్వర్, జిల్లా నాయకులు వరికుప్పల అశోక్, చెరుకూరి రాజు, నియోజకవర్గ నాయకులు సూరమోని బాబు, హనుమంతు సుదర్శన్, రాఘవేందర్, విజయ్, కుమార్, రామ్ చందర్, నరేందర్ రెడ్డి, పి.నరేందర్, భూచక్రం గౌడ్, మహేష్ చారి, వీర ప్రవీణ్, చింతకింది వీరేష్, మాదాసు శ్రీరామ్, సోప్పరి కరుణాకర్, నెనవత్ జలంధర్, ప్రవిణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు పరా బావ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు!

బిఆర్ఎస్ పార్టీ జిహెచ్ఎంసి కార్పొరేటర్ అభ్యర్థి జలిగం రాకేష్!!



**విజేత, శివంపేట :** బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు, మిత్రులకు శ్రేయోభిలాషులకు కస్టమర్ మహాశయులకు అసోసియేట్ మిత్రులకు తెలుగు సంవత్సర శ్రీ పరా బావ నామ సంవత్సర ఉగాది శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ సొంత ఇంటికాలను నెరవేర్చుకోవాలని ఆకాంక్షించారు. మీ కుటుంబాలలో ఆర్థిక ఆరోగ్య సంతోషాలను నిలపాలని ఆ దేవుని కోరుకుంటున్నాను అని అన్నారు. 60 ఏళ్ల కాలచక్రంలో పరాభవ 40వ సంవత్సరమని పరాబావ అంటే మనలోని అహంకారాన్ని చెడు ఆలోచనలను ఓడించి విజయానికి పునాది వేసేది అని అన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త ఆశలు విజయాలు రావాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## బజార్ హత్నూర్ మండలంలో యాంటీ డ్రగ్స్ అవగాహన కార్యక్రమం






**విజేత, బజార్ హత్నూర్ ప్రతినిధి :** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండల కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న 99వ ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమం మండలంలోని చందు నాయక్ తండా, బజార్ హత్నూర్, దెగమా, పిప్రి గ్రామాలలో జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, ఎమ్మార్వో, ఎంఈఓ, ఎంపీడీవో, పంచాయతీ సెక్రటరీలు, గ్రామ సర్పంచులు, పోలీస్ సిబ్బంది, అబ్కారి శాఖ అధికారులు పాల్గొన్నారు. యాంటీ డ్రగ్స్ బ్యూరో నుంచి వచ్చిన సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఆధ్వర్యంలో ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని అధికారులు సూచించారు.

## ఎస్ ఎల్ ఎన్ గ్రూప్స్ కుటుంబ సభ్యులకు పరా బావ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు!

ఎస్ఎల్ఎఫ్ ప్రాపర్టీ చైర్మన్ కిరణ్ మై!!



**విజేత, శివంపేట :** ఎస్ ఎల్ ఎన్ గ్రూప్స్ గ్రూప్ కుటుంబ సభ్యులకు, మిత్రులకు శ్రేయోభిలాషులకు కస్టమర్ మహాశయులకు అసోసియేట్ మిత్రులకు శ్రీ ఎస్ ఎల్ ఎన్ గ్రూప్స్ ప్రాపర్టీ చైర్మన్ కిరణ్ మై తెలుగు సంవత్సర శ్రీ పరా బావ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ సొంత ఇంటికాలను నెరవేర్చుకోవాలని ఆకాంక్షించారు. మీ కుటుంబాలలో ఆర్థిక ఆరోగ్య సంతోషాలను నిలపాలని ఆ దేవుని కోరుకుంటున్నాను అని అన్నారు. 60 ఏళ్ల కాలచక్రంలో పరాభవ 40వ సంవత్సరమని పరాబావ అంటే మనలోని అహంకారాన్ని చెడు ఆలోచనలను ఓడించి విజయానికి పునాది వేసేది అని అన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త ఆశలు విజయాలు రావాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# గ్రామీణ వైద్యుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి పరిష్కరించే విధంగా కోదండరామ్ కు వినతి

త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి చర్చించే విధంగా ఏర్పాట్లు చేయాలని

కోదండరాంకు విన్నపం

గ్రామీణ వైద్యులపై జరుగుతున్న దాడులను ఆపాలి

ప్రొఫెసర్ కోదండ రామ్ ను సన్మానించిన సంక్షేమ సంఘం నేతలు.



**విజేత ఖమ్మం ప్రతినిధి :** నిత్యం గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు అందుబాటులో ఉండి రాత్రనక పగలనక ప్రాథమిక వైద్య సేవలు అందిస్తున్న గ్రామీణ వైద్యుల సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహతో మాట్లాడి సమస్య పరిష్కారం కొరకు చొరవ చూపాలని ప్రొఫెసర్ కోదండరామ్ కు గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం నేతలు విన్నవించారు. హైదరాబాదులోని ప్రొఫెసర్ కోదండరాం గృహంలో గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు, అనుభవ వైద్యుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు చొప్పర శంకర్ ముదిరాజ్ తో కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రొఫెసర్ కోదండరాంకు గ్రామీణ వైద్యులకు పూర్తిస్థాయి శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు అందించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వారి సమస్యలను పరిష్కరించాలని ఆర్ఎంపీల సంఘం నేతలు కోరారు. ఆర్ఎంపీ పిఎంపీలపై ఎస్ ఓటీ దాడులను వెంటనే నిలిపివేయాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఆర్ఎంపి పిఎంపిలకు జీవో 1273 ప్రకారం పూర్తిస్థాయి శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు జారీ చేయాలని విన్నవించారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా ఆర్ఎంపి పీఎంపీలపై పెట్టిన 600 కేసులను బేశరతుగా రాష్ట్ర ప్రభుత్వం ఎత్తివేసే విధంగా ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సమావేశంలో అనుభవై ద్యుల సంఘాల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శిపులగంమోహన్,నాయకులు లెక్కల నగేష్,గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతారపు వెంకటాచారి,నారపోగు సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారులు తమ హక్కులు బాధ్యతలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి!

రెవెన్యూ అదనపు కలెక్టర్

అశోక్ కుమార్





**విజేత,జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** వినియోగదారులు తమ హక్కులు, బాధ్యతలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు.ప్రపంచ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా "సురక్షితమైన ఉత్పత్తులు – – నమ్మకమైన వినియోగదారులు" అనే నినాదంతో జిల్లా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఐడిఓసి కార్యాలయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, నాణ్యత లేని వస్తువులు కొనుగోలు చేయకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. కొనుగోలు సమయంలో బిల్లులు తప్పనిసరిగా తీసుకుని భద్రపరచాలని తెలిపారు. వినియోగదారుల హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. సమస్యలు ఎదురైనప్పుడు సంబంధిత వినియోగదారుల ఫోరంను సంప్రదించి న్యాయం పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల శాఖ అధికారి కిరణ్ కుమార్, డిఎం రాములు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా మధుసూదన్, బిసి సంక్షేమ అధికారి ఇందిర, ఎల్డియం తిరుపతి, వ్యవసాయ అధికారి బాబూరావు, ఫుడ్ ఇన్స్ పెక్టర్ వరుణ్ రెడ్డి, డ్రగ్ ఇన్స్పెక్టర్ పావని వినియోగదారుల హక్కులు, బాధ్యతలు, ఫిర్యాదు నమోదు విధానం వంటి అంశాలపై వివరించారు.

# కాంగ్రెస్ గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలి, బీజేపీ డిమాండ్



**విజేత,బజార్ హత్నూర్, ప్రతినిధి :** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలకేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలని కోరుతూ బుధవారం బజార్ హత్నూర్ మండల బీజేపీ నాయకులు తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు పోరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీలు, 420 హామీలతో ప్రజలను ఆకట్టుకుని అధికారంలోకి వచ్చిందని అన్నారు. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలలో ఏ ఒక్కదాన్ని కూడా అమలు చేయకుండా ప్రజలను మభ్యపెడుతోందని విమర్శించారు. మహాలక్ష్మి పథకం, రైతు భరోసా, పెన్షన్, రుణమాఫీ, యువకిరణం, స్కూటీ పథకం, కళ్యాణ లక్ష్మీ కింద తులం బంగారం వంటి అనేక పథకాలను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం హామీల అమలులో పూర్తిగా విఫలమైందని, గ్రామాల అభివృద్ధికి సరైన నిధులు కేటాయించకుండా కేవలం కాంట్రాక్టులు, కమిషన్లపైనే దృష్టి పెట్టిందని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కొత్త శంకర్, కేవల్ సింగ్, నానం రమణ, చట్ల సుక్దేవ్, చట్ల ఉత్తమ్, అల్క గణేష్, రెండ్ల రాజు, సూది వినాయక్, బొడ్డు బోజరెడ్డి, సూది నంది నర్సయ్య, పసంద్ రావు ఈశ్వర్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ నూతన గ్రామ కమిటీ ఏకగ్రీవంగాఎన్నిక

ఆకినపల్లిగ్రామ అధ్యక్షులుగా దూడపాక భద్రయ్య, ప్రధాన కార్యదర్శిగా సప్పిడి రమాకాంత్

అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు మంగళపల్లి శ్రీనివాస్..





**విజేత:మొగుళ్ళపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలో ఆకి నపల్లి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం నూతన గ్రామ కమిటీని ఏకగ్రీవంగా మంగళవారం రోజున ఎన్నుకున్నట్లు మండల అధ్యక్షులు మంగళపల్లి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎస్సీ, ఎస్టి,బీసీ,మైనార్టీ అనగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఆయన వెనుకబడిన కులాల గూర్చి క్లుప్తంగా రాజ్యాంగంలో పొందపరిచి మనకు రాజ్యాంగాన్ని అందించాడని ఈరోజు మనము అనుభవించే ఫలాలు అన్నీ కూడా రాజ్యాంగ ఫలితమేనని అన్నారు ఎస్సీ, ఎస్టి,బీసీ,మైనార్టీ రిజర్వేషన్ అన్ని కూడా 10 సంవత్సరాలలో అందరు కూడా ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా సమాజంలో అందరూ సమానంగా ఉండాలని 10 సంవత్సరాల వరకు రిజర్వేషన్లు వర్తింపజేయాలని రాజ్యాంగంలో పొందుపరిచారు. కానీ ఈ రిజర్వేషన్లు సరిగా అమలు చేయకపోవడం వలన ఇంకా కొనసాగుతున్నాయని , సమాజంలో ఇంకా అంటరానితనం అస్పృశ్యత ఉందని ఇవి పోయినప్పుడు మాత్రమే అందరం సమానంగా ఎలాంటి రిజర్వేషన్స్ లేకుండా ముందుకు వెళ్తామని అన్నారు అనంతర ఆక్కినపల్లి గ్రామ అధ్యక్షులుగా దూడపాక భద్రయ్య, ఉపాధ్యక్షులు: గజ్జి రమేష్ యాదవ్, బోయిని రాజు, ప్రధాన కార్యదర్శిగా సప్పిడి రమాకాంత్,కార్యదర్శులుగా మెట్టు వెంకటస్వామి , గండు సతీష్, ముషం అజయ్ నేత, దూడపాక శ్రీనివాసు, కోశాధికారి దూడపాక సమ్మయ్య, ఆర్గనైజర్ సెక్రెటరీ దూడపాక తిరుపతి, గౌరవ అధ్యక్షులుగా బండి సుదర్శన్ గౌడ్, బైరగోని లవ్వయ్య, రొంటాల సంపత్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవైసీ జిల్లా నాయకులు మంద సాంబయ్య, బండారి రాజు నియోజకవర్గ ఇంచార్జీ అరకొండ రాజయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నిమ్మల భద్రయ్య, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు అంతడుపుల సారంగపాణి గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మాజీ, ఎమ్మెల్యే రోహిత్ రెడ్డిని రాజకీయ ప్రతిష్టను దెబ్బతీసినందు కే డ్రగ్స్ కేసులో కుట్ర...!







మోసపూరిత కాంగ్రెస్ పార్టీ

ఆరు గ్యారెంటీలు పక్కదారి

ప్రజల దృష్టిని మరల్చడానికి "డైవర్షన్ రాజకీయాలు"

మీడియా సమావేశంలో తాండూరు బీఆర్ఎస్ నేతలు

**విజేత, తాండూరు :** వికారాబాద్ జిల్లా తాండూరు బీఆర్ఎస్ పార్టీ మాజీ. ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి పై రాజకీయ అప్రతిష్టను దెబ్బతీసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరితంగా అక్రమ కేసులు బనాయిస్తుందని.స్థానిక బీఆర్ఎస్ పార్టీ నేతలు అన్నారు. బుధవారం తాండూరులో బీఆర్ఎస్ పార్టీ నేతలు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజుగౌడ్, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కోట్రిక విజయలక్ష్మీ, నేతలు పట్లోళ్ల నర్సింలు, నరేందర్ గౌడ్, మండలాల అధ్యక్షులు, నేతలు మాట్లాడారు. తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డిపై ఈనెల 15న జరిగిన డ్రగ్స్ కేసులో కుట్రలు దాగి ఉన్నాయని అన్నారు. సంఘటన 15వ తేదిన జరిగితే 14వ తేదిన ఎఫ్ఐఆర్ నమోదు చేయడంలో అనుమానాలు ఉన్నాయన్నారు. డ్రగ్స్, తుపాకుల కాల్పులపై సెక్షన్‌లను మార్చి కేసులో ఇరికించారని ఆరోపించారు. తాండూరు నియోజకవర్గంలో పైలట్ రోహిత్ రెడ్డిపై ఉన్న ఇమేజ్‌ను డ్యామేజ్ చేసేందుకే కేసుల్లో ఇరికిస్తున్నారని అన్నారు. ఇందుకు బీఆర్ఎస్ పార్టీని కూడా జోడిస్తూ పార్టీని బద్నామ్ చేసేందుకు పన్నాగాలు చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉందని, పోలీసులు వాళ్లే, కిట్లు వాళ్లవే అని కేసు నమోదుపై అనుమానాలను వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాతే గంజాయి కేసులు, అక్రమ కార్యకలాపాలపై కేసులు పెరిగాయని అన్నారు. రోహిత్ రెడ్డిని టార్గెట్ చేస్తూ కాంగ్రెస్ నేతలు వ్యక్తిగత విమర్శలకు పాల్పడుతున్నారని విమర్శించారు. రాజకీయంలో వ్యక్తిగత విమర్శలు తగదని, హుందాగా వ్యవహరించాలని సూచించారు.
మోసపూరిత కాంగ్రెస్ పార్టీ

**ఆరు గ్యారెంటీల పథకాలను అమలును పక్కదారి**

పట్టించేందుకు డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ రోహిత్ రెడ్డిని బయట తిరగనివ్వము అనే మాటలు నిజం కావడం అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. మున్సిపల్‌లో మూడోసారి ప్రజా పాలన నిర్వహిస్తుండగా ఒక్కసారి అయినా నిధులు వచ్చాయా అని చెప్పాలని మున్సిపల్ చైర్ పర్సన్‌ను ప్రశ్నించారు. 9వ క్లాస్, 4వ క్లాస్ చదువుకున్న వాళ్లే ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. 2028లో జరిగే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమని అన్నారు. కేసుల పరిణామాలలో రోహిత్ రెడ్డికి ఇచ్చిన షోకాజ్ నోటీసుకు బదులు ఇస్తామని, పార్టీ ఏ నిర్ణయం తీసుకున్నా కట్టుబడి ఉంటామని అన్నారు. మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డికి అండగా ఉంటామని అన్నారు. రోహిత్ రెడ్డిపై డ్రగ్స్ కేసులో రిటేస్టుకు డిమాండ్ చేశాయడం జరిగిందని అన్నారు. రోహిత్ రెడ్డి కడిగిన ముత్యంలా బయటకు వస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు శోభారాణి, పరిమళ, వరాల శ్రీనివాస్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సలీం, కోట్‌పల్లి మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ ఉప్పరి మహేందర్, మండలాల అధ్యక్షులు నర్సిరెడ్డి, రవీందర్ రెడ్డి, కౌన్సిలర్లు అనిల్, సురేష్ నాయక్, జావిద్, నాయకులు సంతోష్ గౌడ్, రుద్రుపాటిల్, చంటి యాదవ్, వివిధ మండలాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## శివంపేట మండల ప్రజలకు పరా బావనామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు!

తాజా మాజీ జెడ్పీటీసి పబ్బ మహేష్ గుప్తా!!

**విజేత, శివంపేట :** శివంపేట మండలంలోని వివిధ గ్రామాల కుటుంబ సభ్యులకు, మిత్రులకు శ్రేయోభిలాషులకు శివంపేట మండల ఆపద్బాంధవుడు సంఘ సేవకులు తాజా మాజీ జడ్పీటిసి పబ్బ మహేష్ గుప్తా తెలుగు సంవత్సర శ్రీ పరా బావ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ మీ కుటుంబాలలో ఆర్థిక ఆరోగ్య సంతోషాలను నిలపాలని ఆ దేవుని కోరుకుంటున్నాను అని అన్నారు. 60 ఏళ్ల కాలచక్రంలో పరాభవ 40వ సంవత్సరమని పరాబావ అంటే మనలోని అహంకారాన్ని చెడు ఆలోచనలను ఓడించి విజయానికి పునాది వేసేది అని అన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త ఆశలు విజయాలు రావాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి ఆర్థిక సాయం అందించిన బజ్జూరి రాఘవులు..



**విజేత:మొగుళ్ళపల్లి :** జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ల పల్లి మండలం పాత ఇస్సిపేట గ్రామనికి చెందిన గూడిపాక అనిల్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ వైద్యం చేయించుకునే స్తోమత లేక మంచానికె పరిమితమయ్యాడు. ఇదే గ్రామానికి చెందిన బజ్జూరి రాఘవులు మాజీ సర్పంచ్ హనుమకొండలో స్థిరపడ్డాడు. తన అనుచరుల ద్వారా విషయం తెలుసుకొని గుడిపాక అనిల్ ఇంటికి వచ్చి పదివేల రూపాయల ఆర్థిక సాయం అందించి నేనున్నానంటూ భరోసా కల్పించారు ఈ కార్యక్రమంలో రాఘవులు కుమారులు నరేష్, హరీష్, రాజేష్, ఉప సర్పంచ్ నేర్పాటి శ్రీనివాస్ గ్రామ పెద్దలు జన సదయ్య వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం పైన రైతులకు అవగాహన కల్పించిన జిల్లా వ్యవసాయ అధికారి దేవ కుమార్



**విజేత , మాసాయిపేట :** మెదక్ జిల్లా మాసాయిపేట మండల కేంద్రంలో రైతు వేదిక వద్ద రైతు నేస్తం లో భాగంగా రైతులకు ప్రకృతి వ్యవసాయం రైతులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రకృతి వ్యవసాయం పైన వీక్షించ నైనది. ఆరోగ్యకరమైన పంటలు పండించడానికి మరియు ఖర్చులు తగ్గించడానికి ప్రకృతి వ్యవసాయం ఎంతో ఉపయోగపడుతుంది. ఈ నేపథ్యంలో గ్రామంలో రైతులకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. తర్వాత రైతులకు ప్రకృతి వ్యవసాయ కిట్లు రైతులకు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యాలయ టెక్నికల్ అధికారి యాదగిరి , వ్యవసాయ అధికారి వి.కవిత , హక్కింపేట సర్పంచ్ దీప్తి, బొమ్మారం సర్పంచ్ రమేష్ , వ్యవసాయ విస్తరణ అధికారి రజిత మరియు రైతులు పాల్గొన్నారు .

## తాండూరు నియోజకవర్గం ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన ఆర్బిఓఎల్ సీఈఓ సరళ శ్రీనివాస్ రెడ్డి దంపతులు



**విజేత, తాండూరు :** తెలుగు ప్రజల ముఖ్యమైన పండుగ ఉగాది సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్బిఓఎల్ సీఈఓ బయ్యని సరళ శ్రీనివాస్ రెడ్డి దంపతులు తాండూర్ నియోజకవర్గ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ పరాభవ నామ సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, సంతోషం కలగాలని ఆకాంక్షించారు. ఉగాది పండుగ తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. కొత్త సంవత్సరాన్ని సరికొత్త ఆశయాలు, లక్ష్యాలతో ప్రారంభించి విజయాలను సాధించాలని తెలిపారు. రాష్ట్రం మరియు దేశం అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగాలని, రైతులు, కార్మికులు, విద్యార్థులు, వ్యాపారులు అన్ని వర్గాల ప్రజలు సుఖశాంతులతో జీవించాలని కోరుకున్నారు. ఉగాది పండుగ తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్న ఆయన, ఉగాది పచ్చడిలోని షడ్రుచులు మనిషి జీవితంలోని సుఖదుఃఖలు, విజయాపజయాలను సూచిస్తాయని వివరించారు. ప్రతి పరిస్థితిని సమానంగా స్వీకరించే ధైర్యం, సహనం మనలో పెంపొందాలని తెలియజేశారు. ఈ నూతన సంవత్సరంలో ప్రతి కుటుంబంలో ఆనందం, సౌభాగ్యం నెలకొనాలని, సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వం పెంపొందాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ సానుకూల దృక్పథంతో ముందుకు సాగి, సమాజ అభివృద్ధి దిశగా కృషి చేయాలని నామ ఆర్బిఎల్ సీఈఓ బయ్యని సరళ శ్రీనివాస్ రెడ్డి దంపతులు పేర్కొన్నారు.

## రంజాన్ ముస్లిం సోదరులకు పవిత్రమైన పండుగ

### ముదిమాణిక్యంలో రంజాన్ తోఫాల పంపిణీ

### మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి కూతుబుద్దీన్



**విజేత : చిగురుమామిడి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమం,అభివృద్ధి కోసం కట్టుబడి ఉందని హుస్నాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి కూతుబుద్దీన్ అన్నారు రంజాన్ ఉపవాస దీక్షలను పురస్కరించుకొని సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి,మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు చిగురుమామిడి మండలం లోని ముదిమాణిక్యం గ్రామం లోని ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ సందర్భంగా ఆనందాన్ని పంచాలనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రంజాన్ తోఫా లను అర్హులైన 26 ముస్లిం కుటుంబాలకు గ్రామ సర్పంచ్ బోయిని రమేష్ తో కలసి పంపిణీ చేసినట్లు మార్కెట్ కమిటీ డైరెక్టర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎండి కుతుబుద్దిన్ తెలిపారు..రంజాన్ పవిత్ర మాసం సోదరభావం, సహనశీలత, సేవాభావానికి ప్రతీక అని అన్నారు. ముస్లిం సోదరులు ఉపవాస దీక్షలు ఆచరిస్తూ ఆధ్యాత్మికంగా ముందుకు సాగే ఈ పవిత్ర కాలంలో వారికి ప్రభుత్వం అందిస్తున్న రంజాన్ తోఫా ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పచ్చిమట్ల శ్రీనివాస్, పచ్చిమట్ల జగన్, పోతరాజు మునిందర్, వేల్పుల ప్రశాంత్,పూదరి రేణుక,కాంగ్రెస్ నాయుకులు పచ్చిమట్ల లక్ష్మి,అజయ్,ఎండి రసూల్,ముస్లిం సోదర సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

## మాసాయిపేట హైవే సర్వీస్ రోడ్డుపై ప్రమాదకరంగా పెన్సింగ్ గ్రిల్స్



**విజేత ,మాసాయిపేట్ :** మాసాయిపేట మండల కేంద్రంలో ఎన్ హెచ్ 44 సర్వీసు రోడ్డు బస్టాండ్ ప్రక్కన వేసిన గ్రిల్స్ ప్రమాదకరంగా రోడ్డుకు వంగడంతో ఆ దారి గుండా రాకపోకలు సాగిస్తున్న వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఇది గత కొన్ని నెలలుగా అలాగే ఉంటుంది జిఎంఆర్ సంస్థ వారు రోజు దాని గుండా ప్రయాణిస్తూనే చూసి చూడనట్టు వదిలేస్తున్నారు. గతంలో బస్టాండ్ ను శుభ్రం చేసిన ఆ గ్రిల్ మాత్రం అలాగే ఉంచారు రెండు బండ్లు ఎదురుగా వచ్చినప్పుడు ఆ దారి గుండా వెళ్ళే వాహనదారులకు తీవ్ర ఇబ్బంది జరుగుతుంది దీనిని తొలగించి పునరుద్ధరించాలని గ్రామస్తులు వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు.

## తహశీల్దార్ గా పదోన్నతి పొందిన స్వరూప రాణి

### సన్మానించిన రెవెన్యూ ఉద్యోగులు



**విజేత : చిగురుమామిడి :** చిగురుమామిడి మండల డిప్యూటీ తహశీల్దార్ గా విధులు నిర్వహిస్తున్న తాడ స్వరూప రాణికి జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో తహసిల్దార్ గా పదోన్నతి లభించింది.తహసిల్దార్ గా పదోన్నతి లభించిన స్వరూప రాణి ని చిగురుమామిడి తాహాసిల్దార్ ముద్దసాని రమేష్ ఆధ్వర్యంలో శాలువా కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ డిప్యూటీ తహసీల్దార్ సేవలను,ప్రజా సమస్యల పరిష్కారంలో చూపిన చొరవను కొనియాడారు.చిగురుమామిడి మండలంలో 15 నెలల పాటు విధులు నిర్వర్తించి ప్రజలకు తనదైన శైలిలో సేవలు అందించారు.పుష్పగుచ్ఛాలు,శాలువాలతో సత్కరించి,నూతన బాధ్యతల్లో మరిన్ని విజయాలు సాధించాలని శుభాకాంక్షలు తెలుపుతూ వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ లు తారా దేవి,నాగరాజు,జిపిఓలు రమేష్ రెడ్డి,మహమ్మద్ రఫీ, రాములు,కొమురయ్య,శ్రీనివాస్, బాలయ్య,బాలరాజు,శ్రీనివాస్, ఆంజనేయులు,రాజబాబు,

## అనిత,భగవాన్ రెడ్డి,ప్రశాంత్ రెడ్డి, అనిత,శ్వేత,తదితరులు పాల్గొన్నారు

### రంజాన్ తోఫా దుస్తుల పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్ వాంకుడోత్ నిరోషా అమర్ సింగ్



**విజేత ములుగు:** కాసిందేవిపేట గ్రామంలో ప్రభుత్వం అందించే రంజాన్ తోఫా పంపించేసిన గ్రామ సర్పంచ్ వాంకుడోత్ నిరోషా అమర్ సింగ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ముస్లింల కోసం ప్రభుత్వం అందించే రంజాన్ తోఫా బహుమతిని అందించడం చాలా సంతోషంగా ఉందని ముస్లింలు జరుపుకునే అతి పెద్ద పండుగ రంజాన్ అని వారు 30 రోజులు ఉపవాసం ఉండి చివరగా రంజాన్ ని జరుపుకుంటారని ప్రభుత్వం అందించే తోఫా అందరు ఉపయోగించుకోవాలని వారు సూచించార ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎండి చాంద్ పాషా లియాకత్ అలీ పిఎసిఎస్ వైస్ చైర్మన్ రాజు మసీదు కమిటీ అధ్యక్షులు అంకుష్ టిఆర్ఎస్ మైనారిటీ అధ్యక్షుడు రాజా హుస్సేన్ అజారుద్దీన్ అజిత్ మజీద్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హామీలు వెంటనే అమలు చేయాలి -- సత్తుపల్లి టౌన్ బీజేపీ డిమాండ్




**విజేత, సత్తుపల్లి :** ప్రజలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ (బీజేపీ) సత్తుపల్లి టౌన్ శాఖ ఆధ్వర్యంలో తహసిల్దార్‌కు మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చి ప్రజల విశ్వాసాన్ని పొందిందని, అయితే అధికారంలోకి వచ్చిన తరువాత వాటిని అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. బూటకపు హామీలతో ప్రజలను తప్పుదారి పట్టించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ పలు డిమాండ్లు ముందుంచారు. ముఖ్యంగా వృద్ధాప్య, వితంతు పెన్షన్లను రూ. 4,000లకు పెంచడం, రైతు భరోసా నిధులను తక్షణమే విడుదల చేయడం, అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం, ఉచిత విద్యుత్ సరఫరా అమలు చేయడం వంటి అంశాలను ప్రస్తావించారు. అదేవిధంగా గ్యాస్ సబ్సిడీని లబ్ధిదారుల ఖాతాల్లో వెంటనే జమ చేయడం, ఆడపిల్లల పెళ్లికానుకగా తులం బంగారం హామీ అమలు చేయడం, మహిళలకు రూ. 2,500, నిరుద్యోగులకు రూ. 2,000 ఆర్థిక సహాయం అందించడం వంటి హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సత్తుపల్లి టౌన్ అధ్యక్షుడు బానోత్ విజయ్, జిల్లా ఉపాధ్యక్షులు సుదర్శన్ మిశ్ర, టౌన్ ప్రధాన కార్యదర్శి మందా శివ యాదవ్, ఉపాధ్యక్షులు ఆచంట సుబ్రహ్మణ్యం, కార్యదర్శి జోనబోయిన కార్తీక్ యాదవ్, నాయకులు నాగ మౌనిక, విశ్వనాధుల వంశీకృష్ణ చారి, తొర్లపాటి సాయి వర్ధన్, బట్టి శివ సాయి తదితరులు పాల్గొన్నారు.

## అమావాస్య అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్న టీఎన్ శ్రీనివాస్



**విజేత, హైదరాబాద్ బ్యూరో :** అమావాస్య సందర్భంగా పలు ఆలయాల్లో నిర్వహించిన పూజా కార్యక్రమాలు, అన్నదాన సేవల్లో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ టి.ఎన్. శ్రీనివాస్ పాల్గొన్నారు. చిన్న తుక్కట్ట, న్యూ బోయిన్‌పల్లి శ్రీదేవి పోచమ్మ ఆలయం వార్షికోత్సవం (వార్డు-1), రసూల్‌పురా వార్డు-2లో గన్‌బజార్ ఉషా గోడౌన్స్ వద్ద, అలాగే మలాని కాలనీ (వార్డు-6)లో జాజుల కుటుంబానికి చెందిన కట్టమైసమ్మ ఆలయంలో జరిగిన అమావాస్య అన్నదాన కార్యక్రమాల్లో ఆయన హాజరై భక్తులతో కలిసి సేవల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కుమార్ ముదిరాజ్, దేవల్లపల్లి శ్రీనివాస్, రాజేష్, గణేష్, ప్రవీణ్, నర్సింహ, ఫర్దీన్ తదితరులు పాల్గొన్నారు. ఉషా గోడౌన్స్ వద్ద ఆలయ కమిటీ సభ్యులు అశోక్, యాదయ్య, లడ్డూ రాజు, ప్రభాకర్, నర్సింహ రెడ్డి, రవికుమార్, కృష్ణ రెడ్డి పాల్గొనగా, కట్టమైసమ్మ ఆలయంలో మాజీ చైర్మన్ గజ్జెల నాగేష్, మాజీ మార్కెట్ డైరెక్టర్ అరుణ్ యాదవ్, అశోక్ ముదిరాజ్, జనతా కాంగ్రెస్ నాయకులు జాజుల సాయి, జాజుల క్రాంతి, సీతారాం తదితరులు హాజరయ్యారు.

## ఆస్తికోసం అక్కను చంపిన తమ్ముడు

### మృతదేహాన్ని ముక్కలుగా నరికి చెరువులో పడేసిన నిందితులు.



**విజేత, ఇబ్రహీంపట్నం :-** అబ్దుల్లాపూర్ మెట్టు బాటసింగారం గ్రామం నివాసి అయిన పప్పురామ్ కుమావత్ నుండి తన సోదరి అయిన లీలాదేవి, 40 సంవత్సరాలు, 28 ఫిబ్రవరి 2026న అదృశ్యమయ్యారని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. పోలీసులు ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఫిర్యాదుదారుని అనుమానాస్పద కదలికల దృష్ట్యా బుధవారం ముగ్గురు నిందితులను పప్పు రామ్ కుమావత్, రాకేష్ కుమావత్, సునీల్ కుమార్ అదుపులోకి తీసుకోగా వారు 28 ఫిబ్రవరి 2026న తమ ఇంట్లో అదృశ్యమైన లీలాదేవిని హత్య చేసినట్లు ఒప్పుకున్నారు. మృతదేహాన్ని రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, మజీద్‌పూర్ గ్రామంలోని పెద్ద (అక్క) చెరువుకు కియా కారులో తరలించి, అక్కడ ఆమె రెండు కాళ్లను నరికేశారు. మృతదేహాన్ని ఒక సంచిలో పెట్టి తుము ఇంటి ముందు పడేశారు. కాళ్లను ప్లాస్టిక్ కవర్‌లో పెట్టి చెరువులో పడేశారు. నిందితుడు పప్పురామ్ కుమావత్ మృతురాలు బట్టసింగారం గ్రామంలో 120 గజాల ఇంటిని కొనుగోలు చేశారు, ఆ ప్లాట్ నిందితుడి పేరు మీద రిజిస్టర్ చేయబడింది. మృతురాలు తన వాటా కోసం పప్పురామ్ కుమావత్ అడగ్గా, నిందితుడు నిరాకరించి, ఆమెను చంపి మొత్తం ప్లాట్‌ను కాజేయాలని పథకం వేశాడు. తదుపరి వాస్తవాలు ఇంకా నిర్ధారించాల్సి ఉంది. నిందితులను అరెస్టు చేసి, న్యాయస్థానం ముందు హాజరు పరిచారు.

## అమావాస్య సందర్భంగా అన్న ప్రసాదం

### ముద్దం నరసింహ యాదవ్ చేతుల మీదుగా ప్రారంభం



**విజేత, హైదరాబాద్ బ్యూరో:** ఓల్డ్ బోయిన్‌పల్లి 262 ఒ 264 డివిజన్‌ల పరిధిలోని అస్మత్‌పేట్ మెయిన్ రోడ్, లైన్స్ టౌన్ కాలనీ నల్ల పోచమ్మ ఆలయం ఎదురుగా ఎం.ఎన్.వై యువసేన ఆధ్వర్యంలో అమావాస్య సందర్భంగా అన్నప్రసాద కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ హాజరై అన్నదానాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు శ్యాంసుందర్, మక్కల మహేష్, శ్రీనివాస్ రెడ్డి, చంద్రయ్య, రామ్ చరణ్, మణిరత్నం పటేల్, శ్రీనివాస్ గౌడ్, శ్రీకాంత్, మల్లికార్జున్, వెంకట్, అంకిత్, మక్కల గణేష్, శేఖర్, శ్రీనివాసరెడ్డి, మల్లేష్ యాదవ్, బుర్రి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు ప్రజలందరికీ శ్రీ పరాభావ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు

### ఆర్టీఐ ఆక్టివిస్ట్ సొసైటీ ఆర్టిఐ 2005 వ్యవస్థాపక అధ్యక్షులు డా. కొర్ర కిషన్ నాయక్



**విజేత, దేవరకొండ :** తెలుగు రాష్ట్రాల ప్రజలకు, ముఖ్యంగా సమాచార హక్కు చట్టం కార్యకర్తలకు శ్రీ పరాభావ నామ సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా ఆర్టీఐ ఆక్టివిస్ట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు డా. కొర్ర కిషన్ నాయక్ హృదయపూర్వక శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలుగు ప్రజల జీవితాల్లో ఈ కొత్త ఏడాది సరికొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. షడ్రుచుల సమ్మేళనమైన ఉగాది పచ్చడిలాగే, ప్రజలందరి జీవితాలు సుఖదుఃఖాలను సమానంగా స్వీకరిస్తూ, విజయపథంలో సాగాలని కోరారు. ముఖ్యంగా సమాచార హక్కు చట్టం ద్వారా సామాన్యుడికి బలం చేకూర్చేందుకు కృషి చేస్తున్న కార్యకర్తలందరూ ఈ ఏడాది మరింత ఉత్సాహంతో, పారదర్శకమైన సమాజం కోసం పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. లోకమంతా సుభిక్షంగా ఉండాలని, రైతాంగం పాడిపంటలతో విరాజిల్లాలని ఆయన ఆకాంక్షించారు.

# గ్రామాల సమగ్ర అభివృద్ధి మా లక్ష్యం

## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

### క్యాసారం గ్రామంలో 10 లక్షల రూపాయల విలువైన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన..



**పటాన్చెరు విజేత :** నియోజకవర్గం పరిధిలోని గ్రామాల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్చెరు మండలం క్యాసారం గ్రామంలో 10 లక్షల రూపాయల చీ=జు+ూ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు బుధవారం ఉదయం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం అందించే నిధులతో పాటు పరిశ్రమల భాగస్వామ్యంతో శరవేగంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. రాబోయే వేసవికాలం దృష్టిలో ఉంచుకొని మంచినీటి కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంగీత, పంచాయతీరాజ్ డిఈ సురేష్, సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, దశరథ్ రెడ్డి, ప్రభాకర్, గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

# దివ్యాంగులు ఆత్మగౌరవంతో నిలబడాలి...

## దివ్యాంగులకు వారి నివాసంలో భోజనం వడ్డించిన ఎమ్మెల్యే అంజిబాబు...



**విజేతభీమవరం ;** సమాజంలో దివ్యాంగులు ఆత్మగౌరవంతో నిలబడే విధంగా సహాయ సహకారాలు అందించడంలో కూటమి ప్రభుత్వం మానవీయ కోణంలో పని చేస్తుందని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం బ్యాంక్ కాలనీలోని ఎమ్మెల్యే అంజిబాబు నివాసం వద్ద 170 మంది దివ్యాంగులకు ఎమ్మెల్యే అంజిబాబు స్వయంగా భోజనం వడ్డించారు. వారితో కలిసి భోజనం చేశారు. దివ్యాంగులు కుటుంబానికి భారమవుతున్నామని ఆత్మన్యూనతతో ఆందోళన చెందవద్దని, ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయం అందిస్తుందని ఎమ్మెల్యే అంజిబాబు భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో వబిలిశెట్టి రామకృష్ణ, యర్రంశెట్టి శివకృష్ణ, యర్రంశెట్టి లక్ష్మణ్, కఠారి ప్రభాకర్, పాలకోడేటి కార్తీక్, కారుమూరి సత్యనారాయణ మూర్తి, కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

# కోటనరవ నూకాలమ్మ ను దర్శించుకున్న పంచకర్ల



**విజేత పెందుర్తి:** జీవీఎంసీ 88 వ వార్డు కోట నరవ ప్రాంతం ఆరాధ్య దైవంగా పూజింపబడుతున్న శ్రీ శ్రీ శ్రీ నూకాలమ్మ తల్లి అమ్మవారి ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు కొత్త అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీశ్రీశ్రీ నూకాలమ్మ తల్లి అమ్మవారి ఆలయం సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసారు పెందుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు,ఈ సందర్భంగా స్థానిక కూటమి నాయకులు ఎమ్మెల్యే ఘన స్వాగతం పలకగా ఎమ్మెల్యే అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశి తీర్థప్రసాదాలు స్వీకరించారు, నియోజకవర్గం ప్రజలు అమ్మవారి ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు, కార్యక్రమంలో జీవీఎంసీ 88 వ వార్డు సీనియర్ నాయకులు ఇందల రమణ, ఏఎంసీ డైరెక్టర్ గల్లా శ్రీనివాసరావు,మాజీ ఎంపీటీసీ ఇల్లపు శ్రీనివాసరావు,పిన్నింటి పార్వతి, గ్రామ జనసేన పార్టీ నాయకులు శరగడం సింధు, గణేష్,మల్లి బాబు, కర్రి నరేష్ ,డి అప్పారావు, ఎల్లపు అనిల్, స్థానిక నాయకులు దాడి నూకరాజు, పైడిరాజు, చల్లా శ్రీనివాసరావు, చిదగం సూరిబాబు, ముత్త అర్జున్, శివ, బర్రెడ్డి ప్రసాద్ , గోపి, మడక బంగారు రాజు , చిన్నారావు,హరీష్,ఎన్ డి ఏ మహా కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కూటమీ ప్రభుత్వ లక్ష్యం...



**విజేత భీమవరం ;** భీమవరం మండలం అనకోడేరు గ్రామంలో నిర్వహించిన రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ రైతుకు గౌరవం రైతు కుటుంబానికి భద్రత రైతుల సంక్షేమమే లక్ష్యంగా ఎన్డీఏ ప్రభుత్వం కృషి చేస్తుందని భీమవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ టిడిపి రాష్ట్ర పోలీట్ బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లా టిడిపి అధ్యక్షుడు ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు మాట్లాడుతూ రైతులు పండించే పంటలు సమృద్ధిగా పండేందుకు నీటి వనరులు కల్పించే విధంగా భారీ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు, ఏఎంసీ చైర్ పర్సన్ కలిదిండి సుజాత రామచంద్రరాజు మాట్లాడుతూ రైతులకు లాభసాటి వ్యవసాయం లక్ష్యంగా ఎన్డీఏ కూటమీ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమం అనంతరం ఇంటింటికి రైతు రైతన్న మీకోసం కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ కృష్ణ బలిజ కార్పొరేషన్ చైర్ పర్సన్ గంటా త్రిమూర్తులు భీమవరం మండల టిడిపి అధ్యక్ష కార్యదర్శులు కొయ్యలగడ్డ గణపతి కోళ్ల సీతారాం మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ ఎండి షబీనా తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల నాగబాబు ఎన్డీఏ కూటమీ నాయకులు జవ్వాది గణేష్ గోల్తి గణపతి కే.వెంకటేశ్వరరావు పల్లాలరాజు వేణుగోపాలరావు ఏఎంసి డైరెక్టర్ మైగాపుల గంగారం నీటి సంఘాల కమిటీల నాయకులు ఏఎంసి డైరెక్టర్లు కూటమి నాయకులు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతిలో బీఆర్ నాయుడి శృంగార లీలల ఉదంతం పై బి ఆర్ నాయుడు టీటీడీ చైర్మన్ పదవికి రాజీనామా చేయాలి....

## భీమవరం లో వైసిపి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం...



**విజేత భీమవరం ;** మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మో హన్ రెడ్డి ఆదేశాల మేరకు భీమవరం వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ చినిమిల్లి వెంకట రాయుడు ఆధ్వర్యంలో శాంతియుత నిరసన చేపట్టిన తిరుపతి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులపై టీడీపీ గుండాలు దాడి చేయడమే కాకుండా వారిపై రాజ/రూ కేసులు నమోదు చేసిన కారణంగా భీమవరం లో శాంతియుత నిరసన చెపట్టారు.అనంతరం వారు మాట్లాడుతూ తిరుమల దేవస్థానం చైర్మన్ పదవికి బి ఆర్ నాయుడు రాజీనామా చేసి తిరుమల పవిత్రతను కాపాడాలని బి ఆర్ నాయుడుని తక్షణమే రాజీనామ చేయమని అన్నా, వారిపై ఎస్సీ ఎస్టీ కేసు పెట్టడం, వారిని అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అనిఅన్నారు.వెంటనే వారి పైన పెట్టిన ఎస్సీ ఎస్టీ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో విచిత్రమైన పరిస్థితులు ఉన్నాయని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నేరం చేయకపోయినా చేసినట్లు వారిపై కేసులు పెట్టి జైలుకు పంపుతున్నారని మండిపడ్డారు.తెలుగుదేశం పార్టీ వారు పెద్ద నేరాలు చేసిన జైలుకు పంపరు,. స్టేషన్ బెయిల్ ఇచ్చి పంపుతారని ఆగ్రహం వ్యక్తం చేశారు.బి ఆర్ నాయుడు వెంటనే చైర్మన్ పదవికి రాజీనామా చేయాలి చేయని పక్షంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆయన చేత రాజీనామా చేయించాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా భీమవరం లోని సెంటర్లో గల అంబేద్కర్ గ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులుఅర్పించారు.ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ముదునూరు ప్రసాద్ రాజు, నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి ముదునూరి మురళి కృష్ణంరాజు ఎంఎల్సి కావూరు శీను, ఉండి నియోజకవర్గ సమన్వయ కర్త పి.వి.ఎల్ నరసింహారాజుభీమవరం నియోజకవర్గ సమన్వయకర్త చినిమిల్లి వెంకటరాయుడు తాడేపల్లిగూడెం నియోజకవర్గ సమన్వయకర్త వడ్డీ రఘురాం, పార్లమెంట్ సెక్రటరీ లు ఎడ్ల తాతాజీ, పేరిచర్ల విజయ నరసింహా రాజు ఎ ఎస్ రాజు మరియు వివిధ హోదాలో ఉన్న ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా నూకాంభిక అమ్మవారి జాతర



**విజేత గోపాలపట్నం :** తెలుగువారి ముఖ్యపండుగలలొ ఒకటి ఉగాది, ఉగాది కి ముందు రోజు అమావాస్య ఈ అమావాస్య ను కొత్త అమావాస్య అని అంటారు,ఏటా ఇదె రోజు తెలుగు రాష్ట్రాల్లో నూకాంభిక అమ్మవారి ని ఆరాధించడం పండుగ చేసుకోవడం అనాదిగా వస్తున్న ఆచారం,ఈ సందర్భంగా గోపాలపట్నం ప్రధాన రహదారి లోను, అలాగే గోపాలపట్నం దరి అప్పలనరసయ్య కోలనీ లోను, అలాగే కొత్త పాలెంలో ను ఉన్న నూకాంభిక అమ్మవారి ఆలయాలలో జాతరను ఆలయ కమిటీ లు ఘనంగా నిర్వహించాయి,ఆలయప్రాంగణం లో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసారు,భక్తులు అమ్మవారిని వేకువజామునుండి ధర్శించుకుని పసుపు కుంకుమలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు,89 వ వార్డు మాజీ కార్పొరేటర్ దంపతులు అమ్మవారి ని ధర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు,దాతలు అమ్మవారి భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేసారు,ముందురోజు అమ్మవారి ఘట్టాలను ఊరు లో ఊరేగించారు.

# దివ్యాంగులకు ఉచిత బస్సును ప్రారంభించిన.....ఎమ్మెల్యే సత్యప్రభ





**విజేత, ప్రత్తిపాడు ప్రతినిధి :** ఏలేశ్వరం ఆర్టీసీ బస్ డిపోలో దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం దివ్యాంగ శక్తి పథకాన్ని ప్రత్తిపాడు నియోజకవర్గ శాసన సభ్యురాలు వరుపుల సత్యప్రభ జెండా ఊపి బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తుందని,దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి,ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.అలాగే దివ్యాంగులందరూ ఉచిత బస్సు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు బొదిరెడ్డి గోపి,మూది నారాయణస్వామి,ఏలేశ్వరం మండల ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి,బస్స ప్రసాద్,ఆస్పత్రి చైర్మన్ వాగు రాజేష్,రుచి రమేష్,ఎస్జీవిఎస్ సుబ్బరాజు,ఎండగుండి నాగబాబు,పెంటకోట మోహన్,పలివెల వెంకటేష్,గంగిరెడ్ల మణికంఠ,చందువోలు రాజా,సూతి బాబులు,జొన్నాడ వీరబాబు,యాళ్ల జగదీష్,వెలుగుల నాని,బుజ్జి రాజు,ఆర్టీసీ డిఎం,సిబ్బంది,నగర పంచాయతీ ఇంచార్జ్ కమిషనర్,కూటమి నాయకులు,దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

# కాస్మోపాలిటన్ క్లబ్ నందు విజయవంతంగా టెన్నిస్ పోటీలు టెన్నిస్....



**విజేత భీమవరం :** గత రెండు రోజులుగా భీమవరం లోని ప్రముఖ కాస్మోపాలిటిన్ క్లబ్ నందు పురుషుల సింగిల్స్ టెన్నిన్ టోర్నమెంట్ అత్యంత ఆసక్తిగా క్రీడాకారులు పాల్గొని తమ అత్యుత్తమ ప్రతిభను కనబరుస్తున్నారు పలు రాష్ట్రాలనుండి చేరుకున్న క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శిస్తున్నారు. పాంగణం మొత్తం క్రీడాభిమానులతో నిండి ఉంది. క్లబ్ వారు ఏర్పాటు చేసిన సౌకర్యాలు పట్ల క్రీడాకారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# సంఘమిత్ర విద్యాలయ కిడ్స్ ప్రీ స్కూల్లో ఉగాది వేడుకలు





**విజేత నల్లజర్ల ;** నల్లజర్ల మండలం, దూబచర్ల గ్రామంలో ఉన్న స్థానిక శ్రీ సంఘమిత్ర విద్యాలయ & కిడ్స్ ప్రీస్కూల్ ఆధ్వర్యంలో ముందస్తుగా ఉగాది పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం సాంప్రదాయ వాతావరణంలో ఎంతో ఉత్సాహంగా జరిగిందిఈ సందర్భంగా చిన్నారులు సంప్రదాయ దుస్తులు ధరించి ఉగాది ప్రత్యేకతను ప్రతిబింబించారు. విద్యార్థులు స్వయంగా ఉగాది పచ్చడి తయారు చేసి, దాని ప్రాముఖ్యతను గురువుల ద్వారా తెలుసుకున్నారు. ఉగాది పచ్చడిలోని ఆరు రుచులు మన జీవితంలోని సుఖదుఃఖాలను సూచిస్తాయని పిల్లలకు వివరణ ఇచ్చారు.పాఠశాల ప్రాంగణం పూలతో, మామిడి తోరణాలతో అలంకరించబడింది. విద్యార్థులు పాటలు, నృత్యాలతో అందరినీ ఆకట్టుకున్నారు. ఉపాధ్యాయులు మరియు పాఠశాల నిర్వహణ సమితి సభ్యులువిద్యార్థులఅభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ, సంప్రదాయ పండుగలను పిల్లలకు పరిచయం చేయడం ద్వారా సంస్కృతి పరిరక్షణ సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఫౌండర్ చైర్మన్ అంబటి శ్రీనివాసరావు, అకాడమిక్ వైస్ ప్రిన్సిపాల్ అంబటి సంఘమిత్ర ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# 10 విడతలుగా నిర్వహించిన రెవెన్యూ క్లినిక్ ల ద్వారా 148 దరఖాస్తులు పరిష్కారం..

## జిల్లాలో సత్వర పరిష్కార మార్గాన్ని చూపుతున్న రెవిన్యూ క్లినిక్ లు

## భూ సమస్యల పరిష్కార దిశగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ క్లినిక్స్.

## ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి సోమవారం నిర్వహించే రెవెన్యూ క్లినిక్ లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**విజేత భీమవరం :** రాష్ట్ర ప్రభుత్వం భూసమస్యలపై ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ క్లినిక్స్ లు ఉత్తమ ఫలితాలు నిస్తున్నా యని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్లో నిర్వహించే పీజీఆర్ఎస్ తో పాటు సమాంతరంగా భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ క్లినిక్ లను నిర్వహించడం జరుగుచున్నదన్నారు. 29 డిసెంబర్, 2025న రెవెన్యూ క్లినిక్ లు ప్రారంభం నాటి నుండి మార్చి 16, 2026 వరకు 10 విడతలుగా రెవెన్యూ క్లినిక్ లను నిర్వహించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో మొత్తం 461 దరఖాస్తులు అందగా 148 దరఖాస్తులను పరిష్కరించడం జరిగిందని, 50 దరఖాస్తులను తిరస్కరించడం జరిగిందని, ఇంకా 263 దరఖాస్తులను పరిష్కరించాల్సి ఉందని ఆమె పేర్కొన్నారు. డివిజన్ ల వారీగా భీమవరం డివిజన్ ఏడు మండలాలు ఆకివీడు, భీమవరం, పాలకోడేరు, గణపవరం, కాళ్ల, ఉండి, వీరవాసరంలలో 190 దరఖాస్తులు అందగా వీటిలో 62 పరిష్కరించడం జరిగిందని, 20 తిరస్కరించడం జరిగిందని, ఇంకా 108 దరఖాస్తులు పరిష్కరించాల్సి ఉందన్నారు. నరసాపురం డివిజన్ లోని ఎనిమిది మండలాల్లో ఆచంట, పాలకొల్లు, పెనుగొండ, పెనుమంట్ర, పోడూరు, మొగల్తూరు, యలమంచిలి, నరసాపురం లలో 181 దరఖాస్తులు అందగా 65 దరఖాస్తులను పరిష్కరించడం జరిగిందని, 21 దరఖాస్తులను తిరస్కరించడం జరిగిందని, ఇంకా 95 దరఖాస్తులు పరిష్కరించాల్సి ఉందన్నారు. తాడేపల్లిగూడెం డివిజన్ ఐదు మండలాల్లో అత్తిలి, తణుకు, తాడేపల్లిగూడెం, పెంటపాడు, ఇరగవరం లలో 90 దరఖాస్తులు అందగా 21 దరఖాస్తులు పరిష్కరించడం జరిగిందని, 9 దరఖాస్తులను తిరస్కరించడం జరిగిందని ఇంకా 60 దరఖాస్తులను పరిష్కరించాల్సి ఉందన్నారు. పరిష్కారానికి మిగిలిన దరఖాస్తులు వివిధ దశలలో ఉన్నాయని, వాటిని నిర్ణీత గడువు లోపుగా పరిష్కారానికి కృషి చేస్తున్నామని అన్నారు. వచ్చిన ఫిర్యాదులపై ఎటువంటి వివాదాలు తలెత్తకుండా వాటిని పూర్తిగా అవగాహన చేసుకుని శాశ్వత పరిష్కార దిశగా సమస్యను పరిష్కరించడం జరుగుతుందని ఆమె తెలిపారు. రెవిన్యూ క్లినికల్ ద్వారా భూ సమస్యలకు చక్కటి పరిష్కారం లభించిందని, దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

# సకల శుభాలుకు నాంది ఉగాది...

## ఉగాది శుభాకాంక్షలు తెలిపిన

## కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ ఎస్, వెంకటేష్ మహారాజ్



**విజేత, తాండూరు :** సకల శుభాలకు నాంది ఉగాది అని వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం సర్పంచ్ ఎస్, వెంకటేష్ మహారాజ్ అన్నారు.షడ్రుతువులు..షడ్రుచుల సమాహారం ఉగాది అని తెలిపారు. చారిత్రక ప్రకారం బ్రహ్మదేవుడు సృష్టిని ప్రారంభించినదీ, శాలివాహనశకం ప్రారంభమైనదీ, శ్రీ మహావిష్ణువు మత్స్యావతరాన్ని ధరించినదీ, శ్రీరామచంద్రుడికి పట్టాభిషేకం జరిగినదీ, ధర్మరాజు కిరీట ధారణ చేసినదీ ఉగాది రోజుననేనని పురాణాలు చెప్పుచున్నాయన్నారు. తెలుగు సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిభింబించేలా , సంతోషాలతో పండుగ జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. శ్రీ పరభవ నామ సంవత్సరం బషీరాబాద్ కేంద్రంలోని ప్రజలు ప్రజా ప్రతినిధులకు నేతలు శ్రేయోభిలాషులు మరియు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని ఆయన అభిలషించారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. సుఖ సంతోషాలతో, ఆయురా రోగ్యాలతో, సిరి సంపదలతో ప్రజలందరూ జీవించాలని కోరుకుంటూ బషీరాబాద్ మండలం సర్పంచ్ ఎస్, వెంకటేష్ మహారాజ్ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

# కానా ల కాదు కగార్!



పచ్చని బాటలో చేతగాని ఆటలు..
చెత్తబుట్టల కథలు..
'చేదు నిజాల'ను అణగదొక్కుడు..
అడవి తల్లిని కుదువవెట్టుడు..
ఆకలి కడుపులల్ల మేకులు దించుడు..
ఒప్పదిది.. ఒప్పదు..!
సాంకేతిక ఆధారమట
డ్రోన్ల క్లిక్కులట
శాటిలైట్ చిత్రమట
కారడవిల బూట్ల సప్పుడట
దాని పేరు 'కగార్' అట..!
ప్రశ్నలొద్దటజి
జవాబే లేదట..
చర్చలొద్దటజి
తూటాలే పొడిసేటి పొద్దట..
ధర్మం, అధర్మమేదో
'కర్మ'కు తెలుసట..!
ఢిల్లీ దోపిడీ ఒడిసి
ఒర్రెల సూపు వడ్డది
నేలమ్మ గర్భమొకటే ఉన్నది
'కుటిల నీతి' కుతంత్రమిది
'పగటి కలల' పాపమిది..!
శత్రు గుండెల్లో 'సింధూర్' నాదమట
కోరితే 'శతఘ్నుల మౌనమట'
అవినీతికే అధిక గౌరవమట
అన్నలు నేలకొరిగితే అప్పగించరట
ఆత్మఘోషలే ఆఖరి చూపులట
ఒప్పదంటే ఒప్పదిది..!
డబ్బు ఆకలి నచ్చని ఊరిలో..
అణచివేత నడిచే దారిలో..
కులమతాల కలుషిత వీధిలో..
వేగుచుక్కలై పుడతరు
మండే కడుపున మళ్లా
ఉదయిస్తరు.. ప్రశ్నిస్తరు..!
ఎర్ర పూలకు ఎదురుకాల్పులు
'దంతెవాడ'ను పంటి బిగువున దాసుకున్నది
'మానాల'ను మదిల వెట్టుకున్నది
పాణాలను మింగే హక్కెక్కడిదన్నది
కర్రెగుట్టల దేరాల జూసి
కడుపుల పేగు కదులుతున్నది..
కొమ్మ సాటున యెక్కి యెక్కి ఏడ్సినది
కండ్లెర్రవడి అడుగుతున్నది ఈ నేలతల్లి..
కగార్ 'కానా'ల కాదని
అవినీతి గుండెల్ల వెట్టమని

# నా అడుగులటువైపే



ఆకుపచ్చని తనాలను కోరుకుంటే
కాంక్రీట్ శిథిల దృశ్యాలు
దర్శనమిస్తున్నాయిజి
శ్రమైకజీవన సౌందర్యాలను
వీక్షించాలనుకుంటే
కొత్త కొత్త వైరస్ దాడులు వికృతంగా
వికటాట్టహాసం చేస్తున్నాయి
పచ్చని పంట పొలాలు చూడాలనుకుంటే
ఎడారి భూములు వెక్కిరిస్తున్నాయి
ఛిద్రమైన వలస బ్రతుకులు
చిగురించని కొత్త చిగుళ్లు
చదువులమ్మ తల్లి ఒడిలో బడిలో
గురువుల నీడలో చదువుకుందామంటే
పాఠశాల ప్రాంగణాలన్నీ
తాగుబోతుల నిలయాలై
పరిహసిస్తున్నాయిజి
జలధారలతో పుడమి పులకిస్తుందనుకుంటే
కన్నీటి ధారలు వరదలై చెలరేగుతున్నాయి
ప్రస్తుత ధరిత్రి చరిత్ర పఠిస్తుంటే
ప్రతి పూటలోనూ యుద్ధభేరి నినాద నాద
శబ్ద తరంగాలే ధ్వనిస్తున్నాయి
ఇప్పుడు ఉదయాలు కరువై
అంధకారంలో హృదయాలు అలమటిస్తున్నాయి
ఉరుకులు పరుగులతో పడమటి పయనాలు
డాలర్లతో తూకమేసుకుంటున్న జన ప్రవాహాలు
ఏవేవో మస్తిష్కంలో దూరి
విస్ఫోటనం చెందుతూ
నిన్నటి బంధాలను బంధుత్వాన్ని
స్నేహ వారధుల్ని
లోలోపల గాయాలు చేస్తూ
నిలువునా కూల్చేస్తున్నాయి
కదిలే కాలాన్ని ఇదేమని ప్రశ్నిస్తే
ప్రపంచాన్ని యుద్ధమేఘాలు కమ్ముకున్న కాలమని
మానవ బంధాలు మృగ్యమని సెలవిస్తోంది
ఇప్పుడు నాకు నవ్యత్వం కావాలి
నవ్యత్వం అంటే
మానవత్వం పరిమళించే దిశగా
సమాజ గమనం సాగాలి
నా అడుగులటువైపే

# చెరగని కవితా ఝరి



తెలుగు కవిత సృజన ప్రపంచంలోకి ఎన్.అరుణ 'మౌనమూ మాట్లాడుతుంది' అనే కవితా సంపుటితో ప్రవేశించడం నాటి సాహితీ లోకంలో ఒక ఆశ్చర్యం. విద్యార్థి దశలోనే సాహితీ సృజన చేసినా కుటుంబ బాధ్యతలకు అంకితమై నిశబ్దంగా ఉన్న అరుణ ఒక్కసారిగా కవిత్వాన్ని వెల్లువలా సృష్టించి వ చన కవితా చరిత్రలో తనదైన స్థానాన్ని అందుకున్నారు. అగ్నిపర్వతం బద్దలైతే ప్రమాదకరమైన లావా వెలువడుతుంది. అరుణ హృదయం బద్దలై కవిత్వ పరిమళ ప్రవాహం లోకాన్ని ముంచెత్తింది. మౌనం కొత్త వర్ణమాలను సృష్టించుకొని, సరికొత్త వ్యాకరణాన్ని అల్లుకొని మాట్లాడిన మాటలు పాఠకలోకంలో వినూత్న అనుభూతులను, ఆలోచనలను ఆవిష్కరించాయి.

'నన్ను నేనెప్పుడూ వెతుక్కుంటూనే ఉంటాను/ మనస్సు నిండా చిన్న చిన్న శూన్యాలుంటాయి/ ఆ శూన్యాలకు భాష్యమే మౌనం'

అంటూ అరుణ మానవ లోకంలో అలుముకున్న శూన్యానికి తాత్విక కవితా భాష్యాన్ని పునర్లిఖించారు.

లౌకిక వ్యవహారాలను వదిలించుకొని, జీవిత రహస్యాలని అవగతం చేసుకొని, కాలం చేసే మార్మికతలను ఛేదించుకొని పరిణత మనసుతో నిండిన వ్యక్తిత్వంతో జీవన సౌందర్యాన్వేషణలో ఒక్కొక్కరు ఒక్కో తీరానికి చేరుకుంటారు. సృజనాత్మకశీలి అరుణ కూడా కవితాత్మక తీరానికి ఆలస్యంగానైనా చేరుకోవడం సహజమైన పరిణామమే. 'లోకానికి అక్షరాలు అప్పుపడ్డాను/ అందుకే కవిత్వం రాస్తున్నా', 'ఋణశేషం నాకిష్టం లేని పని/ అందుకే నన్ను నేను అక్షరంగా మలచుకుంటున్నా'నంటూ విశిష్టమైన వస్తుశిల్పాలతో బలమైన వచన కవితా స్వరంగా శాశ్వత స్థానాన్ని పొందిన కవయిత్రి అరుణ. దశాబ్ద కాలంలో ఎనిమిది కవితా సంపుటాలు సృజించటం సామాన్యమైన విషయం కాదు. 'మౌనమూ మాట్లాడుతుంది'తో మొదలైన కవితాపథం 'పాటల చెట్టు'గా మారి గుప్పెడు గింజల్ని వెదజల్లుతూ 'అమ్మ ఒక మనిషి' అని నిరూపిస్తూ 'హృదయమే వదనం'గా ఆవిష్కృతమై 'సూది నా జీవన సూత్రం' అంటూ తన కవిత్వంలోని అంతస్సూత్రాలను ప్రకటిస్తూ 'కొన్ని తీగలు కొన్ని రాగాలు'గా తన కవితా స్వరాన్ని పాఠక హృదయాల్లో ప్రతిధ్వనించేలా పలకరించారు. బంగారం అనే ఒక లోహంపై ఈ మనుషుల మోహాన్ని ఎంత ఘాటుగా విమర్శించారో చూడండి.'ఇది స్త్రీ హృదయ సౌందర్యాన్ని/ కప్పేసే కాలమేఘం భావనలను గాయపరిచే/ కన్నీటి లోహం/ ఇది మగవాడి ప్రేమ కాదు/రసికత ఇచ్చే కానుక /ఆడదాని బానిసత్వానికి ప్రతీక' అంటూ నలుగురిలోకి వెళ్లినప్పుడు వ్యక్తి సంస్కారాన్ని, జ్ఞానాన్ని కొలమానాలుగా కాకుండా కేవలం లోహాభరణాలతో విలువ కట్టే సమాజంలో బంగారం ధర విపరీతంగా పెరిగితేనన్నా అది జీవితాల్లోంచి అదృశ్యమై మనిషి విలువ తెలుస్తుందని కవయిత్రి ఆకాంక్షించారు. ఆమె ఆకాంక్ష బలపడుతున్న సందర్భంలో అరుణ అదృశ్యమైపోవడం తీరని విషాదం. కవిత్వం-వ్యక్తిత్వం రెండూ తూర్పు పడమరల్లా వేర్వేరుగా ఉన్న కాలంలో అరుణ వ్యక్తిత్వం కవిత్వంలో ఉషోదయమంత వాస్తవికంగా దార్శనికతతో వ్యక్తమవడం విశేషం. అరుణ అమ్మ 'ఒక మనిషి' వారి కవితా దృక్పథానికి ప్రతీక. అమ్మను లేదా స్త్రీని అక్షరాల్లో ఆకాశమంత ఎత్తుకు వర్ణిస్తూ ఆమె ఒక మహాకావ్యమని ప్రశంసించే లోకానికి తీవ్రమైన హెచ్చరిక చేస్తారు. 'అమ్మ గురించి/ కవిత్వం రాయకండి మిత్రులారా!' అని వారిస్తూ 'గోరుముద్దలు గుర్తున్నాయి గాని/ ఇవ్వాళ ఆమెకో ముద్దపడేస్తున్నారా?' అని సూటిగా ప్రశ్నిస్తారు. అందుకే 'అమ్మను/ దేవతను చేయకండి మిత్రులారా/ మనిషిగా గుర్తిస్తే చాలు' అంటారు. అరుణ వాక్యం వారి లాగానే నిరాడంబరంగా వెలిగిపోయింది. వస్తువేదైనా దాన్ని కవిత్వంతో నింపారు. మూలాలను మరిచిపోకుండా తనను తాను అక్షరాల్లోకి అనువదించుకొని సాంత్వన పొందారు. అందువల్లే వారి కవితాక్షరాలు తామరాకు మీద నీటిబొట్టులా తాత్వికంగా పలకరించాయి. అంతలోనే అవి మన మనసులోకి జారిపడి ముత్యాల్లా మారిపోయి మిల మిలలాడుతూ జీవిత అర్థాలను విప్పి చెప్పాయి. అందుకే, అరుణ విశ్రాంత వర్గ కవి కాదు. 'వచ్చేటప్పుడు ఏం వెంట తెచ్చానో తెలియదు/ పోయేటప్పుడు ఏం తీసుకెళ్తానో కూడా తెలియదు/ ఈ అనుభవాలు, జ్ఞాపకాలే కదా జీవితం' అంటూ అరుణ సాహితీ అభిమానుల్లో ఒక చెరగని కవితా జ్ఞాపకంగా నిత్యం వెలుగులీనుతుంటారు.ం

# కాళ్లు లేదా పాదాలు విపరీతమైన నొప్పిగా ఉన్నాయా..?

## అయితే ఈ చిట్కాలను పాటించండి..!



శారీరక శ్రమ లేదా వ్యాయామం అధికంగా చేసినప్పుడు, వాకింగ్, రన్నింగ్ ఎక్కువ సేపు చేసినా, లేదా పలు ఇతర కారణాల వల్ల కూడా మనకకు అప్పుడప్పుడు కాళ్ల నొప్పులు వస్తుంటాయి. సాధారణంగా ఒక రోజు విశ్రాంతి తీసుకుంటే ఈ నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. అయితే కొందరికి కాళ్ల నొప్పులు అంత త్వరగా తగ్గవు. పైగా పోషకాహార లోపం, అసౌకర్యవంతమైన పాదరక్షలను ధరించడం, ఆర్థరైటిస్, అధికంగా బరువు ఉండడం వంటి సమస్యలు ఉన్నవారికి కాళ్ల నొప్పులు వస్తే ఇంకా ఎక్కువ ఇబ్బంది కలుగుతుంది. అయితే ఈ నొప్పులు తగ్గేందుకు ఇంగ్లిష్ మెడిసిన్‌ను వాడాల్సిన పనిలేదు. మన ఇంట్లో ఉండే పలు పదార్థాలతోనే సహజసిద్ధంగా ఈ సమస్య నుంచి బయట పడవచ్చు. అందుకు గాను పలు చిట్కాలను పాటించాల్సి ఉంటుంది.

**ఎప్సం సాల్ట్, నీలగిరి తైలం..**

ఒక బకెట్‌లో సగం వరకు గోరు వెచ్చని నీళ్లను తీసుకుని అందులో కాస్త ఎప్సం సాల్ట్‌ను వేసి కలిపి ఆ బకెట్‌లో కాళ్లను ముంచి ఉంచాలి. ఇలా 15 నిమిషాల పాటు ఉంచితే నొప్పుల నుంచి త్వరగా ఉపశమనం లభిస్తుంది. అలాగే వేడి నీటిలో టవల్‌ను ముంచి దాంతో కాపడం పెడుతున్నా కూడా నొప్పులు తగ్గిపోతాయి. కాళ్లు లేదా పాదాల నొప్పులను తగ్గించేందుకు నీలగిరి తైలం బాగా పనిచేస్తుంది. ఇందులో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి నొప్పులు, వాపుల నుంచి ఉపశమనం లభించేలా చేస్తాయి. ఒక బకెట్ లో వేడి నీటిని పోసి అందులో కొద్దిగా నీలగిరి తైలం వేయాలి. అనంతరం అందులో కాళ్ళను ఉంచాలి. మోకాళ్ళ వరకు కాళ్ళను బకెట్ లో ముంచి ఉంచాలి. 15 నిమిషాల పాటు కాళ్ళను అలా ఉంచితే కాళ్ళ నొప్పులు తగ్గుతయి. తర్వాత కాళ్ళను బయటికి తీసి సాధారణ నీటితో కడుక్కోవాలి. దీంతో కాళ్ళ నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది.

**పుదీనా టీ, మెంతుల నీళ్లు..**

నీలగిరి తైలంకు బదులుగా యాపిల్ సైడర్ వెనిగర్‌ను కూడా ఉయోగించవచ్చు. దీంతో కూడా కాళ్ల నొప్పులను తగ్గించుకోవచ్చు. ఇక నొప్పి ఉన్న ప్రదేశంపై మంచు ముక్కలు ఉండే ఐస్ ప్యాక్‌తోనూ కాపడం పెట్టినట్లు పెట్టాలి. కొద్ది నిమిషాల పాటు మర్దనా చేసినట్లు ఐస్ ప్యాక్‌ను రాయాలి. దీంతో రక్త సరఫరా మెరుగు పడుతుంది. వాపులు తగ్గుతాయి. కాళ్ల నొప్పి నుంచి ఉపశమనం పొందవచ్చు. పుదీనా ఆకులతో టీ తయారు చేసుకుని తాగడం వల్ల కూడా కాళ్ల నొప్పులను తగ్గించుకోవచ్చు. ఈ ఆకుల్లో ఉండే యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు నొప్పులు, వాపులను తగ్గిస్తాయి. అలాగే రెండు గ్లాసుల నీటిని తీసుకుని అందులో ఒక టేబుల్ స్పూన్ మెంతులను రాత్రిపూట నానబెట్టాలి. మరుసటి రోజు ఉదయాన్నే పరగడుపునే ఆ నీటిని తాగాలి. మెంతుల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు నొప్పులను తగ్గిస్తాయి.

**విటమిన్ డి ఆహారాలు..**

విటమిన్ డి లోపం ఉన్నవారిలోనూ కాళ్లు లేదా కండరాలు నొప్పులకు గురవుతుంటాయి. కనుక విటమిన్ డి ఉండే ఆహారాలను తింటున్నా కూడా ఈ సమస్య తగ్గుతుంది. విటమిన్ డి మనకు ఎక్కువగా చేపలు, మాంసం, కోడిగుడ్డు పచ్చ సొన, తృణ ధాన్యాలు, పుట్ట గొడుగులు, సోయా మిల్క్, ఓట్ మీల్ వంటి ఆహారాలలో లభిస్తుంది. అలాగే నిత్యం ఉదయాన్నే కొంత సేపు సూర్యరశ్మిలో నిలబడాలి. దీంతో కూడా మనకు విటమిన్ డి లభిస్తుంది. ఇలా పలు చిట్కాలను పాటిస్తూ ఆయా ఆహారాలను తింటుంటే కాళ్లు, పాదాల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే ఇతర ఆరోగ్య ప్రయోజనాలు కూడా కలుగుతాయి.

# ట్రంప్ ప్రసంగాన్ని అడ్డుకున్న హమాస్ మద్దతుదారులు.. వీడియో



ఇజ్రాయిల్ పార్లమెంట్ కెనెసెట్‌లో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్(ప్రసంగిస్తున్న సమయంలో కొందరు సభ్యులు అడ్డుకున్నారు. ట్రంప్ ప్రసంగం ప్రారంభించిన అయిదు నిమిషాల్లోనే హమాస్‌కు మద్దతు పలుకుతూ ఇద్దరు సభ్యులు నినాదాలు చేశారు. దీంతో అక్కడ ఉన్న సిబ్బంది ఆ ఇద్దరు కెనెసెట్ సభ్యులను బయటకు లాక్కెళ్లారు. ఆ సమయంలో కాసేపు ట్రంప్ తన ప్రసంగాన్ని ఆపారు. చాలా సమర్థవంతంగా భద్రతా సిబ్బంది వ్యవహరించినట్లు ఆ ఘటన తర్వాత ట్రంప్ అన్నారు. మిడిల్ ఈస్ట్‌లో ఇది చరిత్రాత్మకమైన కొత్త ఆరంభం అన్నారు. ఇజ్రాయిల్ ప్రధాని బెంజిమన్ నెతన్యహూకు ఆయన థ్యాంక్స్ తెలిపారు. నెతన్యహూ ధైర్యం అసామాన్యమైందన్నారు. చర్చలకు సహకరించిన అరబ్ దేశాలకు కూడా ట్రంప్ థ్యాంక్స్ చెప్పారు. ఇదొక అద్భుత విజయం అన్నారు. ఇక ఇజ్రాయిల్‌లో స్వర్ణయుగం మొదలైందని, యావత్ ప్రాంతానికే ఇది స్వర్ణ యుగమన్నారు. ఇజ్రాయిల్ ప్రతిపక్ష పార్లమెంట్ సభ్యుడు ట్రంప్ ప్రసంగాన్ని అడ్డుకున్నారు. పాలస్తీనాను గుర్తించండి అంటూ ఆయన ఓ ప్లకార్డు పట్టుకున్నారు. సభను ఆర్డర్‌లో పెట్టాలని ఆ సమయంలో స్పీకర్ ఆమిర్ ఓహనా గట్టిగా అరిచారు. నిరసన వ్యక్తం చేస్తున్న ప్రతిపక్ష ఎంకే సభ్యుడిపై స్పీకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు రెండేళ్ల పాటు హమాస్ చెరలో ఉన్న 20 మంది బంధీలు ఇవాళ ఇజ్రాయిల్ చేరుకున్నారు. ఆయుధాల వల్లే శాంతి వెలిసినట్లు ట్రంప్ చెప్పారు. ఆయుధాలు కావాలంటూ ఇజ్రాయిల్ తనను పలుమార్లు కోరిందని, దీంతో ఇజ్రాయిల్ శక్తివంతంగా తయారైందన్నారు. దీని వల్ల శాంతి ఏర్పడినట్లు ట్రంప్ చెప్పారు. శాంతి ఒప్పందం కోసం పనిచేసినవారిలో ప్రత్యేక ప్రతినిధి స్టీవ్ విట్‌కాఫ్, అడ్వైజర్ జేర్డ్ కుష్నర్, విదేశాంగ మంత్రి మార్కో రూబియో, సెక్రటరీ పీట్ హెగ్‌సేత్ కీలక పాత్ర పోషించినట్లు చెప్పారు. కెనెసెట్‌లో ప్రసంగించడం గొప్ప గౌరవంగా భావిస్తున్నట్లు ట్రంప్ తెలిపారు. అబ్రహం, ఇసాక్, జాకబ్ దేవతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఇవాళ ఆకాశం నిర్మలంగా మారిందని, తుపాకులు మూగబోయాయని, సైరన్లు మోగుతున్నాయని, పవిత్ర భూమిలో శాంతి సూర్యుడు ఉదయించాడని ట్రంప్ అన్నారు. ఇక ఎప్పటికీ ఈ ప్రాంతం శాంతియుతంగా ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఇది యుద్ధానికి ముగింపు మాత్రమే కాదు%ా% టెర్రర్, మరణాలకు కూడా ఇది ముగింపు యుగమన్నారు. విశ్వాసం, దేవుడిపై నమ్మకం పెరిగే యుగం ఇది అన్నారు. మిడిల్ ఈస్ట్‌లో కొత్త చరిత్ర లిఖితమైందన్నారు.

## మీ ఖాతాలను మూసేస్తున్నాం.. కస్టమర్లను హెచ్చరించిన ఆ బ్యాంకు.. ఎందుకో తెలుసా?




మీ ఖాతాలో డబ్బు జమ చేయండి లేదా ఉపసంహరించుకోండి. మీరు మీ బ్యాలెన్స్ తనిఖీ చేయడం, చెక్‌బుక్ లేదా కార్డ్ కోసం దరఖాస్తు చేయడం, మీ లావాదేవీ పరిమితిని మార్చడం వంటి ఆర్థికేతర లావాదేవీలను కూడా నిర్వహించవచ్చు. మీరు.. చాలా కాలంగా నిష్క్రియంగా ఉన్న ఖాతాదారులు, అంటే పనిచేయని ఖాతాలు ఉన్నవారు వెంటనే తమ కేవైసీని పూర్తి చేయాలని, లేకపోతే వారి ఖాతాలు నెలలోపు మూసివేస్తామని పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ) హెచ్చరించింది. అటువంటి ఖాతాదారులు తమ ఖాతాలను తిరిగి యాక్టివ్ చేసుకోవడానికి ఏప్రిల్ 15, 2026 లోగా కేవైసీని పూర్తి చేయాలని బ్యాంక్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'శ'లో పేర్కొంది. అలా చేయడంలో విఫలమైతే ఏప్రిల్ 16, 2026 నుండి ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వారి ఖాతాలు మూసివేస్తామని తెలిపింది.

**ఇన్‌యాక్టివ్ బ్యాంకు ఖాతా అంటే ఏమిటి?**

ఆర్‌బిఐ ప్రకారం, రెండు సంవత్సరాల కంటే ఎక్కువ కాలం పాటు ఎటువంటి కస్టమర్ లావాదేవీలు జరగని పొదుపు లేదా కరెంట్ ఖాతాను నిష్క్రియాత్మకమైనదిగా పరిగణిస్తారు. నిష్క్రియాత్మకమైన ఖాతాను సక్రియం చేయడానికి, కస్టమర్లు తమ కేవైసిని ఇంటి నుండి, ఏదైనా బ్రాంచ్‌లో లేదా బ్యాంకు ఈ సదుపాయాన్ని అందిస్తే వి-సిఐపి (వీడియో కెవైసి) ద్వారా అప్‌డేట్ చేసుకోవచ్చు. కెవైసి పూర్తయిన తర్వాత మాత్రమే బ్యాంకు ఖాతా యాక్టివ్ అవుతుంది.

**ఖాతాను ఎలా యాక్టివేట్ చేయాలి?**

మీ ఖాతాలో డబ్బు జమ చేయండి లేదా ఉపసంహరించుకోండి. మీరు మీ బ్యాలెన్స్ తనిఖీ చేయడం, చెక్‌బుక్ లేదా కార్డ్ కోసం దరఖాస్తు చేయడం, మీ లావాదేవీ పరిమితిని మార్చడం వంటి ఆర్థికేతర లావాదేవీలను కూడా నిర్వహించవచ్చు. మీరు మీ ఖ్జని వ్యక్తిగతంగా లేదా ఇంటర్నెట్/మొబైల్ బ్యాంకింగ్ ద్వారా పూర్తి చేయవచ్చు.

**ఈ బ్యాంకుల జరిమానాల నుండి మంచి ఆదాయం:**

లోక్‌సభలో ఆర్థిక మంత్రిత్వ శాఖ సమర్పించిన తాజా సమాచారం ప్రకారం.. 2022-23, 2023-24, 2024-25 ఆర్థిక సంవత్సరాలలో పొదుపు, కరెంట్ ఖాతాలలో కనీస బ్యాలెన్స్‌ను నిర్వహించనందుకు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పిఎన్‌బి) కస్టమర్ల నుండి అత్యధిక జరిమానాను వసూలు చేశాయి. 2026 మార్చి 9న లోక్‌సభలో అడిగిన ఒక అన్‌స్టార్డ్ ప్రశ్నకు సమాధానంగా ఈ సమాచారం అందించారు కేంద్ర మంత్రి. ఈ సమాచారం కనీస నిల్వను నిర్వహించనందుకు బ్యాంకులు విధించే ఛార్జీలకు సంబంధించినది. ఈ సమాచారం ప్రకారం, 2022-23 మరియు 2024-25 ఆర్థిక సంవత్సరాల మధ్య ప్రభుత్వ రంగ బ్యాంకులు (పిఎస్‌బిలు) కస్టమర్ల నుండి మొత్తం రూ. 8,092.83 కోట్ల జరిమానాను వసూలు చేశాయి.

## కొత్త రూల్స్ గురూ..! UPI ద్వారా నగదు విత్‌డ్రా చేస్తున్నారా? ఇక బాదుడే.. బాదుడు




వినియోగదారులు తమ డెబిట్ కార్డు పరిమితులను సరిచూసుకుని, దానికి అనుగుణంగా నగదును విత్‌డ్రా చేసుకోవాలి. అంతేకాకుండా పెద్ద లావాదేవీల కోసం యూపీఐ, నెట్ బ్యాంకింగ్ వంటి డిజిటల్ పద్ధతులను ఉపయోగించడం ఉత్తమం. ఈ నిబంధనల ద్వారా బ్యాంకులు అన్ని లావాదేవీలలో.. మీరు ాూవీ నుండి డబ్బు విత్‌డ్రా చేసినా లేదా UPIద్వారా కార్డ్‌లెస్ క్యాష్ విత్‌డ్రాయల్ సదుపాయాన్ని ఉపయోగించినా, ఈ వార్త మీకు అత్యంత ముఖ్యమైనది. ఏప్రిల్ 1వ తేదీ నుండి అనేక బ్యాంకులు తమ ాూవీ-సంబంధిత నిబంధనలను సవరించాలని నిర్ణయించాయి. ఈ మార్పులు మీ లావాదేవీలు, ఛార్జీలు, ఉచిత నగదు విత్‌డ్రాయల్ పరిమితులపై నేరుగా ప్రభావం చూపుతాయి. HDFC బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్ వంటి ప్రధాన బ్యాంకులు ఏటీఎం వినియోగానికి సంబంధించి కొత్త నిబంధనలను అమలు చేస్తున్నాయి. యూపీఐ ఉపయోగించి చేసే కార్డ్‌లెస్ నగదు ఉపసంహరణలు ఇకపై ఉచిత లావాదేవీల పరిమితిలో భాగంగా ఉంటాయి. అంటే ఇంతకుముందు ఒక ప్రత్యేక సదుపాయంగా పరిగణించినా ఇప్పుడు మీ మొత్తం ఉచిత లావాదేవీలలో భాగంగా ఉంటుంది. అందువల్ల, ఈ కొత్త నిబంధనలను అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం.

**ఇది ఎలా ప్రభావితం చేస్తుంది?**

ప్రస్తుతం చాలా బ్యాంకులు తమ కస్టమర్లకు యూపీఐ ద్వారా నగదు విత్‌డ్రా చేసుకునే సౌకర్యాన్ని అందిస్తున్నాయి. ఇది డెబిట్ కార్డులతో చేసే ాూవీ విత్‌డ్రాయల్స్‌కు భిన్నంగా ఉంటుంది. అంటే, 3 లేదా 5 ఉిత లావాదేవీల పరిమితి కేవలం డెబిట్ కార్డులకు మాత్రమే వర్తిస్తుంది. అయితే, చాలా బ్యాంకుల విషయంలో ఇది ఇకపై వర్తించదు. యూపీఐ ఉపయోగించి ాూవీల నుండి నగదు విత్‌డ్రా చేసే కస్టమర్లను కూడా ఉచిత లావాదేవీల పరిమితిలోనే లెక్కిస్తారు. అందుకే ఏప్రిల్ నుండి జాగ్రత్తగా ఉండండి. లేకపోతే ఉచిత లావాదేవీల పరిమితిని చేరుకున్న తర్వాత మీకు రూ.23 ఛార్జీ విధిస్తారు.

**ఇకపై యూపీఐ ద్వారా నగదు ఉపసంహరించుకోవడం ఖరీదైనదిగా..**

UPI ద్వారా చేసే ాూవీ విత్‌డ్రాయల్స్‌ను ఇకపై ఉచిత లావాదేవీ పరిమితిలో చేర్చనున్నట్లు ఎఱఖీజ బ్యాంక్ ప్రకటించింది. గతంలో దీనిని విడిగా పరిగణించేవారు. కానీ ఇకపై అలా ఉండదు. నిర్దేశించిన ఉచిత పరిమితి కంటే ఎక్కువ నగదు విత్‌డ్రా చేస్తే, ప్రతి అదనపు లావాదేవీకి రూ.23తో పాటు జీఎస్టీ కూడా విధించనున్నారు.


**ఉచిత లావాదేవీ పరిమితి ఎంత?**

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ప్రతి నెలా తన ఏటీఎంల నుండి ఐదు ఉచిత నగదు ఉపసంహరణలను అందిస్తుంది. ఇతర బ్యాంకుల ఏటీఎంలు మెట్రో నగరాల్లో మూడు, మెట్రోయేతర ప్రాంతాల్లో ఐదు ఉచిత లావాదేవీలను అందిస్తాయి. ఆ తర్వాత ప్రతి ఉపసంహరణకు మీరు ఛార్జీ చెల్లించాల్సి ఉంటుంది. పంజాబ్ నేషనల్ బ్యాంక్ కూడా తన కొన్ని డెబిట్ కార్డుల కోసం రోజువారీ నగదు ఉపసంహరణ పరిమితిని సవరించింది. బ్యాంక్ ఇంకా కొత్త పరిమితికి సంబంధించిన పూర్తి వివరాలను అందించనప్పటికీ, కొన్ని కార్డులపై ఈ పరిమితిని తగ్గించవచ్చని భావిస్తున్నారు.

**వినియోగదారులు ఏమి చేయాలి?**

వినియోగదారులు తమ డెబిట్ కార్డు పరిమితులను సరిచూసుకుని, దానికి అనుగుణంగా నగదును విత్‌డ్రా చేసుకోవాలి. అంతేకాకుండా పెద్ద లావాదేవీల కోసం యూపీఐ, నెట్ బ్యాంకింగ్ వంటి డిజిటల్ పద్ధతులను ఉపయోగించడం ఉత్తమం. ఈ నిబంధనల ద్వారా బ్యాంకులు అన్ని లావాదేవీలలో ఏకరూపతను నిర్ధారించడం, పారదర్శకమైన ఛార్జింగ్ వ్యవస్థను నిర్వహించడం లక్ష్యంగా పెట్టుకున్నాయి.

## ఉద్యోగులకు అదిరిపోయే శుభవార్త.. డబ్బు విత్‌డ్రాపై ఈపీఎఫ్‌వో 3.0 కీలక అప్‌డేట్..!




EPFO 3.0 అనేది ప్రక్రియలను సులభతరం చేయడానికి, కాగితపు పనిని తగ్గించడానికి ఉద్దేశించిన ఒక ప్రధాన డిజిటల్ సంస్కరణ. చాలా సేవలు ఇప్పుడు ఒకే ప్లాట్‌ఫారమ్‌పై అందుబాటులో ఉన్నాయి. అన్నింటికన్నా ముఖ్యంగా గతంలో క్లెయిమ్‌లను ప్రాసెస్ చేయడానికి 20 రోజుల వరకు పట్టేది కానీ ఇప్పుడు.. లోక్‌సభలో ప్రభుత్వం జ్రూఖీూ ??3.0 గురించి ముఖ్యమైన సమాచారాన్ని పంచుకుంది. ఈ కొత్త వ్యవస్థ కింద క్లెయిమ్ సెటిల్‌మెంట్ వేగవంతం చేసినట్లు పెన్షన్ చెల్లింపు వ్యవస్థలు మెరుగుపర్చారు. ప్రక్రియలు గణనీయంగా సరళీకృతం చేశారు. తక్కువ సమయంలో వ్యక్తులకు మరింత సౌకర్యాన్ని అందించడానికి జ్రూఖీూ ??3.0 సేవలను డిజిటలైజ్ చేస్తోందని కార్మిక, ఉపాధి శాఖ సహాయ మంత్రి శోభా కరంద్లాజే పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రకారం, కేంద్రీకృత పింఛను చెల్లింపుల వ్యవస్థ (జ్రూూ) ఇప్పుడు పూర్తిగా అమలు చేశారు. జనవరి 1, 2025 నుండి అన్ని జ్రూఖీూ కార్యాలయాలు ఈ వ్యవస్థపై పనిచేస్తున్నాయి. దీని ఫలితంగా ప్రతి నెలా 7 మిలియన్లకు పైగా పింఛనుదారులకు సకాలంలో, దోషరహితంగా పింఛను చెల్లింపులు జరుగుతున్నాయి.

క్లెయిమ్‌లు ఆటో మోడ్‌లో పరిష్కారం:

క్లెయిమ్ పరిష్కారంలో కూడా గణనీయమైన మెరుగుదల కనిపించింది. 2026 ఫిబ్రవరి 25 నాటికి రూ.5 లక్షల వరకు ఉన్న 35.2 మిలియన్లకు పైగా క్లెయిమ్‌లు ఆటోమేటిక్ మోడ్‌లో పరిష్కారం అయినట్లు తెలిపారు.

## ఇప్పుడు ఈ కొత్త నంబర్లపై కూడా గ్యాస్ సిలిండర్లను బుక్ చేసుకోవచ్చు!




మీరు ఇండేన్ గ్యాస్ సిలిండర్‌ను బుక్ చేసుకుంటున్నారా? ఇప్పటికే పలు మొబైల్ నంబర్ల ద్వారా బుకింగ్ చేసుకునే వెసులుబాటు ఉంది. కానీ ఇప్పుడు ఈ కొత్త నంబర్ల ద్వారా కూడా గ్యాస్ సిలిండర్‌లను బుక్ చేసుకోవచ్చు. ఆ నంబర్లు ఏంటో తెలుసుకుందాం.. ఇరాన్ యుద్ధం, మధ్యప్రాచ్య ఉద్రిక్తతల నేపథ్యంలో గత కొన్ని రోజులుగా భారతదేశంలో ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ల విషయంలో గణనీయమైన గందరగోళం నెలకొంది. అయితే, పరిస్థితి క్రమంగా అదుపులోకి వస్తోంది. ప్రభుత్వం గ్యాస్ కంపెనీలు సిలిండర్ల బుకింగ్, డెలివరీ ప్రక్రియలో నిరంతరం నిమగ్నమై ఉన్నాయి. అయితే డీలర్‌షిప్‌లు, స్థానిక దుకాణదారులు బ్లాక్ మార్కెటింగ్ చేస్తున్నారనే ఫిర్యాదులు కూడా చాలా చోట్ల నుండి అందుతున్నాయి. ఈ నేపథ్యంలో భారతదేశపు అతిపెద్ద ఎల్పీజీ కంపెనీ అయిన ఇండేన్ సిలిండర్ బుకింగ్ కోసం కొత్త నంబర్లను విడుదల చేసింది. ఈ కొత్త నంబర్ల ద్వారా కూడా వినియోగదారులు సిలిండర్లను బుక్ చేసుకోవచ్చని ఆ కంపెనీ చెబుతోంది.

**కేవైసీ ఎల్‌పీజీ వినియోగదారులందరికీ కాదు.. కీలక ఉత్తర్వులు జారీ చేసిన కేంద్రం**

ఈ కొత్త నంబర్లపై ఇండేన్ సిలిండర్లను కూడా బుక్ చేసుకోవచ్చు: మొదటిది మిస్డ్ కాల్ నంబర్ -- 8927225667 కాగా, రెండవది IVRS నంబర్ -- 8391990070. అయితే, ఇప్పటికే ఉన్న నంబర్లు కూడా పనిచేస్తూనే ఉంటాయి.ఇప్పటికే ఉన్న IOCL (ఇండేన్) గ్యాస్ సిలిండర్లను బుక్ చేసుకోవడానికి కొత్త ఆల్-ఇండియా నంబర్లు: 8454955555 (మిస్డ్ కాల్), వాట్సాప్ నంబర్ -- 7588888824. మీరు 1800-2333-555 నంబర్‌కు కూడా కాల్ చేయవచ్చు. ఈ సేవలు 24ఐ7 అందుబాటులో ఉంటాయి. దీనికి అదనపు ఛార్జీ లేదు. అనేక చోట్ల ప్రజలు ఆందోళన చెంది సిలిండర్ల కోసం ఫోన్లు చేస్తూ, వ్యవస్థపై అనవసర భారాన్ని మోపుతున్నారని పెట్రోలియం మంత్రిత్వ శాఖ చెబుతోంది. దీనిని పరిష్కరించడానికి, ఒక కొత్త నంబర్‌ను జోడించారు. పెట్రోలియం మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి సుజాత శర్మ మాట్లాడుతూ, ముడి చమురు సరఫరాలు పుష్కలంగా ఉన్నాయని, డీజిల్, పెట్రోల్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. దేశంలోని డిమాండ్‌ను తీర్చడానికి తాము తగినంత ఉత్పత్తి చేస్తున్నాము. వాణిజ్య ఎల్పిజి వినియోగదారులను పిఎన్‌జికి మార్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. పిఎన్‌జి కనెక్షన్లు అందించగల వారికి వెంటనే కనెక్షన్లు అందిస్తున్నామన్నారు. భయాందోళనలతో ఎల్పీజీ బుకింగ్‌లు విపరీతంగా పెరిగిపోయాయని, అవసరమైనప్పుడు మాత్రమే బుకింగ్‌లు చేసుకోవాలని సుజాత శర్మ పేర్కొన్నారు. ఎల్పీజీ బ్లాక్ మార్కెటింగ్‌ను అరికట్టడానికి క్రమం తప్పకుండా దాడులు నిర్వహిస్తున్నారు. మార్చి 13న ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు 1,300కు పైగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించాయి. బ్లాక్ మార్కెటింగ్‌ను అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక పాత్ర పోషిస్తుంది.

## డబ్బే.. డబ్బు.. నెలకు కేవలం రూ.1000 డిపాజిట్ చేస్తే చాలు.. చేతికి రూ.5.54. లక్షలు!











నెలకు కేవలం 1000 రూపాయలే డిపాజిట్ చేస్తే చాలు తక్కువ సమయంలోనే లక్షలాది రూపాయలను పొందవచ్చు. ఏకంగా రూ.5.54 లక్షల వరకు చేతికి వస్తుంది. ఇది ప్రభుత్వ స్కీమ్. ఇందులో ఎలాంటి రిస్క్ ఉండదు. పైగా ప్రభుత్వం మీ డబ్బులకు పూర్తిగా భరోసా ఇస్తుంది..

బాలికల భవిష్యత్తును సురక్షితం చేసేందుకు ప్రారంభించిన సుకన్య సమృద్ధి యోజన (SSY ). దేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన చిన్న పొదుపు పథకాలలో ఒకటిగా నిలిచింది. దీని అతిపెద్ద ప్రత్యేకత కేవలం అధిక వడ్డీ రేటు మాత్రమే కాదు, దీని ప్రత్యేకమైన పెట్టుబడి నిబంధనలు కూడా. ప్రభుత్వం నిర్వహిస్తున్న చిన్న పొదుపు పథకాలలో సుకన్య సమృద్ధి యోజన ఒకటి. మహిళల కోసం ఉన్న కొన్ని పథకాలలో ఇది కూడా ఒకటి. చిన్న పొదుపు పథకాలలో అత్యధిక వడ్డీని అందించే పథకాలలో ఇది కూడా ఒకటి. సుకన్య సమృద్ధి యోజనలో చేసిన పెట్టుబడి మెచ్యూరిటీకి చేరుకోవడానికి కనీసం 15 సంవత్సరాలు పడుతుంది. అందుకే ఇది దీర్ఘకాలిక పెట్టుబడి కోసం రూపొందించిన పథకం.

**1 / 5**

సుకన్య సమృద్ధి యోజనలో ఎలా పెట్టుబడి పెట్టాలి?: సుకన్య సమృద్ధి యోజన పథకాన్ని ఏదైనా పోస్టాఫీసు లేదా బ్యాంకు నుండి పొందవచ్చు. మీకు 10 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న ఆడపిల్ల ఉంటే మీరు ఆమె పేరు మీద ఖాతా తెరవవచ్చు. సంవత్సరానికి కనీస పెట్టుబడి రూ. 250 మాత్రమే. గరిష్ట పెట్టుబడి సంవత్సరానికి రూ. 1.5 లక్షలకు పరిమితం. పెట్టుబడి కాలం 15 సంవత్సరాలు. అమ్మాయికి 21 సంవత్సరాలు నిండినప్పుడు ఈ పథకం మెచ్యూరిటీ అవుతుంది. ఉదాహరణకు అమ్మాయికి 1 సంవత్సరం వయస్సు వచ్చినప్పుడు మీరు ఈ ఖాతాను తెరిచి 15 సంవత్సరాలు చెల్లించాలి. ఆ తర్వాత చెల్లించాల్సిన అవసరం లేదు.

**2 / 5**

అమ్మాయికి 21 సంవత్సరాలు వచ్చే వరకు ఖాతాలోని డబ్బుపై వడ్డీ చెల్లించడం కొనసాగుతుంది. 21 సంవత్సరాల వయస్సు తర్వాత, డబ్బును పూర్తిగా ఖాతా నుండి ఉపసంహరించుకోవచ్చు. అమ్మాయికి 18 ఏళ్లు నిండినప్పుడు ఆమె ప్రతి పక్షం రోజులకు ఒకసారి డబ్బును ఉపసంహరించుకోవడానికి అనుమతిస్తారు. ఆమె చదువు లేదా వివాహ ఖర్చుల కోసం 50% డబ్బును ఉపసంహరించుకోవచ్చు.

**3 / 5**

నెలకు రూ.1,000 ఇన్వెస్ట్ చేస్తే ఎంత రాబడి వస్తుంది?: మీరు మీ సుకన్య సమృద్ధి యోజన ఖాతాలో నెలకు రూ.1,000 చొప్పున డిపాజిట్ చేశారంటే సంవత్సరానికి రూ.12,000 అవుతుంది. అదే 15 సంవత్సరాలలో మీరు చెల్లించే మొత్తం రూ.1.8 లక్షలు అవుతుంది. ప్రస్తుత 8.2% వడ్డీ రేటు కొనసాగుతుందని ఊహిస్తే 21 సంవత్సరాల తర్వాత రూ.3.74 లక్షల వడ్డీతో సహా మొత్తం రాబడి రూ.5,54,206 అవుతుంది.

**4 / 5**

ఏడాదికి రూ.1.5 లక్షలు జమ చేస్తే..: ఈ పథకంలో ఒక కుటుంబం ప్రతి సంవత్సరం రూ.1.5 లక్షలు జమ చేస్తుందని అనుకుందాం.. వడ్డీ రేటు దాదాపు 8.2%. 15 సంవత్సరాలలో మీరు పెట్టిన పెట్టుబడి మొత్తం రూ.22.5 లక్షలు అవుతుంది. ఇక మొత్తం వడ్డీ, అసలు కలుపుకొని మీకు వచ్చేది రూ.45 లక్షల కంటే ఎక్కువ. పెట్టుబడి 15 సంవత్సరాలు మాత్రమే. కానీ ఆ తరువాత కూడా 6 సంవత్సరాల పాటు జోడించిన వడ్డీ కారణంగా మీ ఫండ్ మొత్తం చాలా ఎక్కువగా ఉంటుంది.

## ఈ రింగ్ మీ వేలికి ధరిస్తే.. గుండె నుంచి నిద్ర వరకు.. మీ ఆరోగ్యం మీ వెంటే..!




ఫిన్నిష్ ఆరోగ్య సాంకేతిక సంస్థ ఓరా మరో సంచలన ప్రయోగం చేసింది. మంగళవారం (మార్చి 17) భారతదేశంలో తన మొదటి స్మార్ట్ రింగ్ 'ఓరా రింగ్ 4'ను విడుదల చేసింది. దీనిని వేలికి ధరించడం ద్వారా పూర్తి ఆరోగ్య సమాచారాన్ని పొందవచ్చు. దాదాపు రెండు సంవత్సరాల క్రితం ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ వేరబుల్, ఇప్పుడు భారతీయ ఆరోగ్య, ఫిట్‌నెస్ వేరబుల్ మార్కెట్‌లోకి ప్రవేశిస్తోంది. ఫిన్నిష్ ఆరోగ్య సాంకేతిక సంస్థ ఓరా మరో సంచలన ప్రయోగం చేసింది. మంగళవారం (మార్చి 17) భారతదేశంలో తన మొదటి స్మార్ట్ రింగ్ 'ఓరా రింగ్ 4'ను విడుదల చేసింది. దీనిని వేలికి ధరించడం ద్వారా పూర్తి ఆరోగ్య సమాచారాన్ని పొందవచ్చు. దాదాపు రెండు సంవత్సరాల క్రితం ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ వేరబుల్, ఇప్పుడు భారతీయ ఆరోగ్య, ఫిట్‌నెస్ వేరబుల్ మార్కెట్‌లోకి ప్రవేశిస్తోంది. దాని గ్లోబల్ మోడల్ మాదిరిగానే, ఈ స్మార్ట్ రింగ్ ఆరోగ్య ట్రాకింగ్, నిద్ర విశ్లేషణ, రికవరీ సమాచారంపై దృష్టి పెడుతుంది. ఇది ఓరా యాప్‌తో పనిచేస్తుంది. బ్లూటూత్ లో ఎనర్జీ (ాజు) కనెక్టివిటీకి మద్దతు ఇస్తుంది. స్మార్ట్ సెన్సింగ్ టెక్నాలజీతో పనిచేసే ఈ రింగ్, అత్యంత ఖచ్చితమైన, వ్యక్తిగతీకరించిన డేటాను అందిస్తుందని కంపెనీ పేర్కొంది. ఔరా రింగ్ 4 బ్లాక్, సిల్వర్ వేరియంట్ల ధర రూ. 28,900 నుండి ప్రారంభమవుతుంది. బ్రష్డ్ సిల్వర్, రోజ్ గోల్డ్, స్టెల్త్ వంటి ప్రీమియం రంగుల ఎంపికల ధర రూ. 39,900 వరకు ఉంటుంది. ఈ స్మార్ట్ రింగ్ 12 విభిన్న సైజులలో లభిస్తుంది. దీని ద్వారా వినియోగదారులు తమ సైజును, ఫిట్‌ను తమకు నచ్చినట్లుగా మార్చుకోవచ్చు. ఇది మార్చి 18వ తేదీ నుండి ఆన్‌లైన్‌లో దేశవ్యాప్తంగా సుమారు 100 క్రోమా స్టోర్లలో కొనుగోలుకు అందుబాటులో ఉంటుంది. ఈ కంపెనీ రూ. 599 నెలవారీ సబ్‌స్క్రిప్షన్‌ను కూడా అందిస్తోంది. ఇది వినియోగదారులకు మరింత లోతైన ఆరోగ్య సమాచారాన్ని అందిస్తుంది. ఔరా రింగ్ 4 అత్యంత ముఖ్యమైన లక్షణం దాని స్మార్ట్ సెన్సింగ్ టెక్నాలజీ. ఇది అధునాతన అల్గారిథమ్‌లు, పరిశోధన-స్థాయి సెన్సార్లను ఉపయోగించి అత్యంత కచ్చితమైన డేటాను అందిస్తుంది. దీని కచ్చితత్వాన్ని టోక్యో విశ్వవిద్యాలయం, సింగపూర్ జాతీయ విశ్వవిద్యాలయం వంటి సంస్థలు ధృవీకరించాయని కంపెనీ పేర్కొంది. ఈ టెక్నాలజీ శరీరంలోని వివిధ సంకేతాలను చదివి వ్యక్తిగత ఆరోగ్య నివేదికలను రూపొందిస్తుంది. ఇది వినియోగదారులు తమ ఆరోగ్యాన్ని మరింత బాగా అర్థం చేసుకోవడానికి, సకాలంలో మెరుగుదలలు చేసుకోవడానికి సహాయపడుతుంది. ఈ స్మార్ట్ రింగ్‌లో 18-పాత్ మల్టీ-వేవ్‌లెంగ్త్ ్రా+ సిస్టమ్ ఉంది. ఇది బయోమెట్రిక్ డేటాను నిరంతరం ట్రాక్ చేస్తుంది. ఇది విశ్రాంతి హృదయ స్పందన రేటు, హృదయ స్పందన రేటు వైవిధ్యం (ఎ=ఎ), నిద్ర దశ, శరీర ఉష్ణోగ్రత, ఆక్సిజన్ స్థాయిలు వంటి వివిధ పారామితులను కొలుస్తుంది. రాత్రి సమయంలో, ఇది ఎరుపు, ఇన్‌ఫ్రారెడ్ ాజుణలను ఉపయోగించి రక్త ఆక్సిజన్, శ్వాసకోశ రేటును కూడా ట్రాక్ చేస్తుంది. మీ రోజువారీ కార్యకలాపాలు, శరీర మార్పులను పర్యవేక్షించడానికి ఇందులో యాక్సిలరోమీటర్, ఉష్ణోగ్రత సెన్సార్ కూడా ఉన్నాయని కంపెనీ పేర్కొంది. ఔరా రింగ్ 4 తేలికైన, దృఢమైన టైటానియం మెటీరియల్‌తో తయారు చేయడం జరిగింది. దీనివల్ల ఇది ధరించడానికి సౌకర్యవంతంగా, మన్నికగా ఉంటుంది. ఇది 100 మీటర్ల వరకు నీటి నిరోధకతను కలిగి ఉంది. దీనివల్ల రోజువారీ ఉపయోగం కోసం దీనిని ధరించడం సులభం. ఈ రింగ్ కేవలం 3.3 నుండి 5.2 గ్రాముల బరువు ఉంటుంది. దీనివల్ల వేలికి ధరించడం సులభం. ఒక్కసారి ఛార్జ్ చేస్తే బ్యాటరీ 8 రోజుల వరకు పనిచేస్తుందని కంపెనీ పేర్కొంది. ఇది పూర్తిగా ఛార్జ్ అవ్వడానికి 20 నుండి 80 నిమిషాలు పడుతుంది. ఇది వినియోగదారునికి పూర్తి ఆరోగ్య నివేదికను అందించడానికి ఔరా యాప్‌కు కనెక్ట్ అవుతుందని కంపెనీ వెల్లడించింది.



# విడుదలకు ముందే దురంధర్ కలెక్షన్లు






## ప్రీరిలీజ్ కోసం 130 కోట్లు రాబట్టినట్లు ప్రచారం

బాక్సాఫీస్ వద్ద మరోసారి కలెక్షన్ల వర్షం సృష్టించేందుకు 'ధురంధర్ 2' సిద్ధమవుతోంది. రణవీర్ సింగ్ ప్రధాన పాత్రలో, దర్శకుడు ఆదిత్యధర్ తెరకెక్కించిన మోస్ట్ అవేటెడ్ యాక్షన్ థ్రిల్లర్ అడ్వాన్స్ బుకింగ్స్‌లో రికార్డులు కొల్లగొడుతోంది. 19న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానున్న ఈ చిత్రం, కేవలం అడ్వాన్స్ సేల్స్ ద్వారానే వంద కోట్ల క్లబ్‌లో చేరి అందరినీ ఆశ్చర్యపరిచింది. పెయిడ్ ప్రివ్యూల్లోనే కోట్లు వసూలుచేస్తోంది. ఈ కలెక్షన్లు చూస్తుంటే బాక్సాఫీస్ వద్ద 'ధురంధర్ 2' ప్రభంజనం ఏ స్థాయిలో ఉండనుందో తెలుస్తోంది. భారీ అంచనాల మధ్య ఉగాదికి ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది. ఒకరోజు ముందుగానే పెయిడ్ ప్రివ్యూలు ఉండనున్నాయి. దీంతో దీని టికెట్స్ హాట్‌కేకుల్లా అమ్ముడైనట్లు తెలుస్తోంది. ప్రివ్యూల ద్వారా రూ.40.54 కోట్లు, మొదటిరోజు అడ్వాన్స్ బుకింగ్స్‌లో రూ.29 కోట్లు వచ్చాయని సినీ వర్గాలు వెల్లడించాయి. వీటితో పాటు ఓవర్సీస్‌లో సుమారు రూ.60 కోట్లకు పైగా కలెక్షన్లు వచ్చాయని సమాచారం. దీంతో మొత్తంగా ఈ సినిమా విడుదలకు రెండు రోజుల ముందే రూ.130 కోట్లు తన ఖాతాలో వేసుకున్నట్లు తెలుస్తోంది. దేశవ్యాప్తంగా 15,000 థియేటర్‌లలో ఈ సినిమాను ప్రదర్శించ నున్నారు.

# చిరంజీవితో తప్పకుండా ఓ సినిమా చేస్తా

## ఉస్తాద్ ప్రమోషన్‌లో హరీష్ శంకర్



ఈ ఉగాదికి 'ఉస్తాద్ భగత్ సింగ్'తో పవన్ కల్యాణ్ అభిమానుల్లో జోష్ నింపనున్నారు దర్శకుడు హరీశ్ శంకర్. పవన్ హీరోగా ఆయన తెరకెక్కించిన ఈ సినిమా 19న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో వరుస ఇంటర్వ్యూలతో బిజీగా ఉన్నారు హరీశ్. తాజాగా ఆయన చిరంజీవి గురించి మట్లాడారు. ఈ ట్రైలర్ చూసి చిరంజీవి నాతో 20 నిమిషాలు మాట్లాడారు. డైలాగులు బాగున్నాయన్నారు. పవన్ చాలా అందంగా ఉన్నారని ఆనందంగా చెప్పారు. ఆ ఫోన్ పెట్టేశాక నాకు ఓ విషయం అర్థమైంది. చిరంజీవికి పవన్ కల్యాణ్ తమ్ముడు మాత్రమే కాదు.. కొడుకు కూడా అనిపించింది. ప్రతి షాట్ గురించి చెబుతూ ఆయన మురిసిపోయారు. నేను చిరంజీవిని చాలాసార్లు కలిశాను. ఆయనతో కొన్ని యాడ్ ఫిల్మ్‌లు తీశాను. ఆయనతో నా సినిమా ప్రాసెస్‌లో ఉంది. కచ్చితంగా మెగాస్టార్‌తో ఒక 'రౌడీ అల్లుడు', 'దొంగ మొగుడు', 'గ్యాంగ్ లీడర్' లాంటి సినిమా చేసి తీరతాను' అని హరీశ్ చెప్పారు. పవన్‌కల్యాణ్ గొప్ప వ్యక్తి. 16 ఏళ్ల కుర్రాడిగా ఉన్నప్పటినుంచే సమాజం గురించి ఆలోచించేవారు.




# వివాదంలో సర్కే చునర్ తేరీ సాంగ్

కన్నడ నటుడు ధ్రువ సర్జా కథానాయకుడిగా ప్రేమ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న పాన్-ఇండియా చిత్రం 'ఐఅ: ది డెవిల్' భారీ వివాదంలో చిక్కుకున్న విషయం తెలిసిందే. ఈ సినిమాలోని 'సర్కే చునర్ తేరి సర్కే' అనే స్పెషల్ సాంగ్ అశ్లీలంగా ఉందంటూ సోషల్ మీడియా వేదికగా నెటిజన్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ పాటపై నిషేధం విధించాలని కోరుతూ ముంబైకి చెందిన ప్రముఖ న్యాయవాది వినీత్ జిందాల్ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్‌తో పాటు సమాచార ప్రసార మంత్రిత్వ శాఖకు ఫిర్యాదు చేశాడు. ఈ పాటలోని సాహిత్యం మరియు దృశ్యాలు అత్యంత అశ్లీలంగా, అసభ్యకరంగా ఉన్నాయని, ముఖ్యంగా మైనర్లకు హాని కలిగించే విధంగా ఉన్నాయని జిందాల్ తన ఫిర్యాదులో పేర్కొన్నాడు. యూట్యూబ్ మరియు ఇతర సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో విచ్చలవిడిగా ప్రచారంలో ఉన్న ఈ పాట, పబ్లిక్ డెన్సీని దెబ్బతీసేలా ఉందని ఆరోపించారు. ఈ పాటలో ఉపయోగించిన పదజాలం మరియు నృత్య రీతులు రెచ్చగొట్టేలా ఉన్నాయని, ఇది సమాజంలో అసభ్యతను ప్రోత్సహిస్తుందని జిందాల్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పాటకు సాహిత్యం రాసిన రాకీబ్ ఆలం, దర్శకుడు ప్రేమ్, సంగీత దర్శకుడు అర్జున్ జన్య మరియు గాయని మంగ్లీ వంటి వారిని కూడా ఈ ఫిర్యాదులో ప్రస్తావించాడు. ఇప్పటికే ఈ అంశంపై ఢిల్లీ పోలీస్ సైబర్ సెల్‌లో కూడా విడిగా క్రిమినల్ ఫిర్యాదు నమోదైందని, పిల్లల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అన్ని డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల నుండి ఈ పాటను వెంటనే తొలగించాలని ఆయన అధికారులను డిమాండ్

శరవేగంగా సాగుతున్న షూటింగ్ ప్రస్తుతం వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్న రెబల్ స్టార్ ప్రభాస్ .. బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బాక్సాఫీస్ వద్ద సునామీ సృష్టించేందుకు సిద్ధమవుతున్నాడు. అందులో హను రాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న హిస్టారికల్ వార్ డ్రామా 'ఫౌజీ' పై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమాను ఈ ఏడాది దసరాకు రిలీజ్ చేయడానికి ప్లాన్ చేస్తున్నారు మేకర్స్. అయితే, అనుకున్న సమయానికి షూటింగ్ ఫినిష్ అవడం కష్టమని, ఫలితంగా పోస్ట్‌పోన్ అయ్యే ఛాన్స్ ఉందనే వార్తలు వినిపిస్తున్నాయి. కానీ ఏది ఏమైనా సరే ఈ చిత్రాన్నివిజయదశమి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ గట్టిగా ఫిక్స్ అయ్యారట. దసరా సీజన్ టాలీవుడ్‌లో అతిపెద్ద సినిమాలకు కలిసొచ్చే సమయం కావడంతో, ఆ లోపే పోస్ట్ ప్రొడక్షన్ పనులను కూడా పూర్తి చేయాలనే పట్టుదలతో ఉన్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. దర్శకుడు హను రాఘవపూడి విజన్‌పై పూర్తి నమ్మకంతో ఉన్న మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ, ఆయనకు పూర్తిగా 'ఫ్రీ హ్యాండ్' ఇచ్చినట్లు తెలుస్తోంది. టెక్నికల్ వాల్యూస్ విషయంలో ఎక్కడా రాజీ పడకుండా, అనుకున్న సమయానికి అవుట్‌పుట్ తీసుకురావడమే లక్ష్యంగా టీమ్ పనిచేస్తోంది. అన్నీ అనుకున్నట్టుగా జరిగితే.. ఈ ఏడాది జూలై లేదా ఆగస్టు లోపు షూటింగ్ మొత్తం పూర్తి చేయాలని ప్లాన్ చేస్తున్నారు. ఈ చిత్రంతో ఇమాన్వీ హీరోయిన్‌గా టాలీవుడ్‌కి పరిచయం అవుతోంది. మొత్తంగా.. ఈ సినిమాతో ప్రభాస్ మరోసారి పాన్ ఇండియా లెవల్లో సెన్సేషన్ క్రియేట్ చేయడం ఖాయంగా కనిపిస్తోంది.



printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com